Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 107 Issue No : 107 | శనివారం Saturday | ఫిబ్రవరి 28, 2026 28 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-


Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## గుడిసె లేని రాష్ట్రమే

# తమ ధ్యేయం

## ఇళ్లు లేనివారు దరఖాస్తులు చేసుకోవాలి

- గత ప్రభుత్వంలో హౌసింగ్‌లో అక్రమాలకు పాల్పడ్డవారిని శిక్షిస్తాం
- అగ్రిటెక్, పంచ సూత్రాలతో వ్యవసాయ రంగం బలోపేతం
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దుతాం
- వ్యవసాయం, హౌసింగ్ బడ్జెట్ పద్దుపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ప్రతి పేదవానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పటికే సుమారు 3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేపట్టామని... మొత్తంగా ఈ ఏడాది చివరి నాటికి 10 లక్షల ఇళ్లకు పైగా గృహ ప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇళ్లు లేని పేదలు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నామని చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో హౌసింగ్, వ్యవసాయ శాఖ పద్దులపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా శాఖల్లో ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... “గత పాలకులు గృహ నిర్మాణం రంగంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. ఇసుక విధానాన్ని కూడా అస్తవ్యస్తం చేసి అవినీతికి పాల్పడ్డారు.

- మిగతా 2లో..



## సౌందర్ రాజన్ కన్నుమూతపై వైయస్ జగన్

# సంతాపం

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : తెలంగాణలో ప్రసిద్ధి చెందిన చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ (90) కన్నుమూయడం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ సంతాపం వ్యక్తం చేశారు.దశాబ్దాల పాటు చిలుకూరు బాలాజీ స్వామివారి సేవలో అంకితభావంతో పనిచేసిన సౌందర్ రాజన్ భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టిన గొప్ప ఆధ్యాత్మిక వేత్తగా గుర్తింపు పొందారని వైయస్ జగన్ పేర్కొన్నారు. సంప్రదాయాలను కాపాడుతూ ఆలయ పరిపాలనలోనూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించడంలోనూ ఆయన విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. వారి మరణం ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటని పేర్కొన్న వైయస్ జగన్, సౌందర్ రాజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

## ‘ప్రచండ్’ను అధిరోహించిన

# రాష్ట్రపతి



న్యూఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్టమొదటి లైట్ కంబాట్ హెలికాప్టర్ (ఎల్‌సిహెచ్) ‘ప్రచండ్’ను అధిరోహించారు. రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లాలోని భారత్-పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో ప్రంచడ్‌లో ఆమె కో-పైలెట్‌గా ప్రయాణించారు.

2 పేజీలో..

## ఉత్తరాంధ్రకు మరో భారీ ఔషధ

# తయారీ కంపెనీ

### అనకాపల్లి జిల్లా రాంబిల్లి సెజ్‌లో బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటు

- మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా బ్లూ జెట్ పరిశ్రమకు శంకుస్థాపన
- రూ.2,300 కోట్ల పెట్టుబడి, 1,750 మందికి ఉద్యోగాల కల్పన




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: కూటమి ప్రభుత్వ పాలనలో ఉత్తరాంధ్ర శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. అనేక ఐటీ, ఫార్మా కంపెనీల రాకతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్రకు మరో భారీ ఔషధ

వివరాలు 2లో..



## నేడు సిఎస్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించనున్న సాయి ప్రసాద్

అమరావత ప్రజా భూమి ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ శనివారం ఎపి సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.

2 లో



## నా ఆరోగ్యంపై ఆందోళన వద్దు

- బొత్స సత్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : వైసిపి నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురైయారని వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు.

2 లో

## సభను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి

# మంచిది కాదు

- మండలి చైర్మన్ పదవిపై తమకు అపారమైన గౌరవం ఉందన్న మంత్రి అచ్చెన్నాయుడు
- తిరుమల లడ్డూ అంశంపై కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధం
- ఆరోపణలు కాదు...ఆధారాలతో చర్చకు రండి, ఎన్ని రోజులైనా ప్రభుత్వం రెడీ
- సభా గౌరవం కాపాడాలి...అడ్డంకులు వద్దు
- వైసీపీ సభ్యుల తీరుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఏపీ శాసన మండలిలో ఇటీవలి పరిణామాలపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. శాసన మండలి చైర్మన్ పదవిపై కూటమి సభ్యులకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేస్తూనే, సభ నిర్వహణకు అంతరాయం కలిగించే వైసీపీ సభ్యుల చర్యలను ఖండించారు. కల్తీ నెయ్యి మరియు తిరుమల లడ్డూ అంశాలపై చర్చ విషయంలో మండలిలో గందరగోళం నెలకొనడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు.

2 లో



## ఏయూని వైసీపీ కార్యాలయంగా

# మార్చేశారు!

- విజిలెన్స్ నివేదిక వచ్చాక మాజీ వీసీ ప్రసాదరెడ్డిపై కఠినచర్యలు
- శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం: శాసనసభలో మంత్రి లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర యూనివర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖ సిటీ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆంధ్రా యూనివర్సిటీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై చర్యలు చేపట్టాలని, వర్సిటీలోని వివిధ వసతి గృహాలు, విభాగాల్లో పనిచేస్తున్న రోజువారీ వేతన సిబ్బంది, ఎన్ఎంఆర్, 28రోజుల వేతన ఉద్యోగులను కనీస వేతన శ్రేణి ఉద్యోగులుగా (ఎంటిఎస్) పరిగణించడం, దీర్ఘకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

2 లో..

## ఉత్తరాంధ్ర సుజల స్రవంతి’కి రూ 600 కోట్లు



- జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి నీళ్లు
- ప్రాధాన్య క్రమంలో మిగిలిన ప్రాజెక్టులు పూర్తికి కృషి
- అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి ఈ ఏడాది బడ్జెట్లో రూ 600 కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. అసెంబ్లీలో శుక్రవారం సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ మొత్తంలో 500 కోట్లు పనులకు, మరో 100 కోట్లు భూసేకరణకు కేటాయించినట్లు చెప్పారు.

2 పేజీలో..



## ‘ఆప్కో’కు

# స్కోచ్ అవార్డు

- ఆప్కోలో డిజిటిలైజేషన్ కు ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ అవార్డు
- గతేడాది 7 ఓడీ-ఓపీ అవార్డు రాక
- సత్ఫలితాలిస్తున్న కూటమి ప్రభుత్వ చర్యలు
- అసెంబ్లీలో చేనేత స్టాళ్లకు అనూహ్య స్పందన
- వారం రోజుల్లో రూ.35 లక్షలకు పైగా అమ్మకాలు : మంత్రి సవిత

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతిలి : రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితా లిస్తున్నాయి. తాజా మరో కేంద్ర ప్రభుత్వ అవార్డు ఆప్కో సొంతమైంది. ఆప్కోలో చేపట్టిన డిజిటిలైజేషన్ ను అభినందిస్తూ స్కోచ్ అవార్డునే కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చిందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ వస్తోందన్నారు. నేతన్నలకు వ్యక్తిగతంలో ఆర్థికభరోసా కలిగించేలా సంక్షేమ

వివరాలు 2లో..

# గుడిసె లేని రాష్ట్రమే తమ ధ్యేయం

ఈ అక్రమాల్లో భాగస్వాములైన వారిని చట్టపరంగా శిక్షిస్తాం. రాష్ట్రంలో 2.20 లక్షల కుటుంబాలకు ఇంటి జాగాలు లేవు. వారందరికీ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఉచితంగా కేటాయిస్తాం. అందరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలను ముమ్మరంగా చేపడుతున్నాం. ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలను రాయచోటి నుంచి ప్రారంభించాం. ఈ ఏడాది ఉగాదిలోగా దాదాపు 3 లక్షల ఇళ్లల్లో గృహప్రవేశాలు చేయిస్తాం. జూన్‌కు 2.26 లక్షలు, సెప్టెంబరులో 2.10 లక్షల ఇళ్లకు కూడా గృహప్రవేశాలు జరిగేలా లక్ష్యం నిర్దేశించుకున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ ఇళ్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటాయి. గత పాలకులు చేసిన తప్పును సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. త్వరలోనే దీనిపై కార్యాచరణ చేపడతాం. 2029లోగా పేదలందరికీ ఇళ్లు కట్టించటంతో పాటు ఉచితంగా ఇంటి స్థలాలు కూడా ఇస్తాం" అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

**వ్యవసాయంలో యాంత్రీకరణతో పాటు ఏఐ సేవలు**

"అగ్రిటెక్‌తో పాటు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్దతు అనే ఐదు సూత్రాలతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. జాతీయ స్థూల ఉత్పత్తిలో 10 శాతం మేర వ్యవసాయం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంట్రిబ్యూట్ చేస్తోంది. రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది. రైతులకు ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్‌కు బడ్జెట్ కేటాయింపులు భారీగా చేశాం. రాష్ట్రంలో 22.5 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి. ఈ ఏడాది 69 వేల కొత్త కనెక్షన్లు ఇచ్చాం. 2025–26లో ఉచిత విద్యుత్ కోసం రూ.13,722 కోట్లు కేటాయించాం. ప్రతి రైతుకు 3 విడతల్లో రూ.20,000 ఆర్థిక సాయాన్ని ఇస్తామని ఎన్నికల ముందు చెప్పాం. గత ప్రభుత్వం కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చింది. ఇప్పుడు రాష్ట్ర వాటాగా రూ.14,000, కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలుపుకుని రూ.20 వేలు ఇస్తున్నాం. 47 లక్షల మంది రైతులకు 2 విడతల్లో రూ.6,309 కోట్లు రైతులకు అందించాం. రూ.310 కోట్లు పంట నష్టం సొమ్మును చెల్లించాం. ధాన్యం కొనుగోళ్లల్లోనూ పారదర్శకత పాటిస్తూ 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నాం. రూ.10,816 కోట్ల మేర రైతులకు నేరుగా చెల్లించాం. గత ప్రభుత్వం రైతులకు పెట్టిన బకాయిలు రూ.1,670 కోట్లు మేమే చెల్లించాం. వ్యవసాయ యాంత్రీకరణతో పాటు ఏఐ ఆధారిత సేవలు రైతులకు అందుబాటులోకి తీసుకువస్తాం" అని సీఎం వెల్లడించారు.


**ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీ పెట్టుబడులు**

"ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి రూ.14,230 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 8,168 గ్రామాల్లో 15 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారు. 50 లక్షల ఎకరాలకు విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నాం. రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం 400 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు వస్తున్నాయి. దాన్ని 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధికి రూ.30 వేల కోట్లతో క్లస్టర్ ప్రణాళిక చేపట్టామని, ప్రైవేటు రంగంలో వచ్చే పెట్టుబడులతో కలిపి రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను ఉద్యాన హబ్‌గా తయారు చేస్తాం. ఆక్వా రంగానికి యూనిట్‌కు రూ.1.50 విద్యుత్ అందిస్తూ ఏపీని ఆక్వా కల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఏలూరులో ప్రపంచంలోనే అతిపెద్ద కోకో సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. నీటి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలతో అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు 6.67 మీటర్లు పెరుగుదల కనిపించింది. రాష్ట్రంలో సగటు 7.31 మీటర్లు మేర భూగర్భ జలాలు ఉన్నాయి. భూ గర్భ జలాలు పెరగడంతో రూ.95 కోట్ల విద్యుత్ ఆదా అయ్యింది. 20 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల విస్తరణ కూడా జరిగింది. రూ.1,634 కోట్ల జీఎస్డీపీ వృద్ధి చెందింది. ఈ యజ్ఞంలో సాగునీటి సంఘాలు కూడా భాగస్వాములు కావాలి. రైతులకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తాం. కౌలు రైతులను కూడా ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# ఏయూని వైసీపీ కార్యాలయంగా మార్చేశారు!

దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఏపీలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో వైసీపీ కార్యకర్తలను విచ్చలవిడిగా వివిధ పోస్టుల్లో నియమించుకున్నారు. దానిపై ఇప్పుడు ప్రత్యేకంగా మ్యాన్ పవర్ ఆడిట్ నిర్వహిస్తున్నాం. రాబోయే 30 రోజుల్లో ఆడిట్ పూర్తిచేసి అనర్హులపై కఠిన చర్యలు తీసుకుంటాం. కాంట్రాక్ట్, ఎంటిఎస్ సిబ్బంది రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు. మ్యాన్ పవర్ ఆడిట్ తర్వాత ఫైనాన్స్ తో సంప్రదించి తగు చర్యలు తీసుకుంటాం. మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఆ నివేదిక రాబోయే 45రోజుల్లో వస్తుంది, ఆ రిపోర్టు వచ్చాక కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రావర్సిటీ 2019లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ లో 29వ ర్యాంక్ లో ఉండగా, 2023నాటికి 76వ ర్యాంక్ కు పడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక 41వ ర్యాంకుకు తెచ్చాం. ఇప్పుడు టాప్ -10లోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. యూనివర్సిటీ కేటగిరిలో 2019లో 16వ ర్యాంకులో ఉండగా, 2023నాటికి 43వ ర్యాంకుకు పడిపోయింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2025లో 23వ ర్యాంకుకు తెచ్చాం. వందేళ్ల ఉత్సవాలను ఘనంగా జరపాలని గౌరవ సభ్యులు కోరారు. రేపు విశాఖ పర్యటనలో వీసీని కలిసి కార్యక్రమ నిర్వహణపై సమీక్షిస్తా. సభ్యులు కూడా తమ అభిప్రాయాలను తెలియజేస్తే ఘనంగా శతాబ్ది ఉత్సావాల నిర్వహణకు చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ చెప్పారు.

# 'ఆప్కో'కు స్కోచ్ అవార్డు



పథకాలు అమలుచేయడంతో పాటు వారికి 365 రోజుల పాటు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలు ఒప్పందాలు సైతం చేసుకుంటున్నామన్నారు.

ముఖ్యంగా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచే లక్ష్యంతో ఆప్కోను బలోపేతం చేస్తున్నామన్నారు. ఆప్కోలో డిజిటిలైజేషన్ చేపట్టామన్నారు. ఫోన్ పే ద్వారా వస్త్రాలు కొనుగోలు, విధుల్లో పారదర్శకతకు ముఖాధారిత హాజరు, కొనుగోలు చేసిన వస్త్రాలకు కంప్యూటర్ బిల్లింగ్ వంటి ఎన్నో సాంకేతికతను ప్రవేశపెట్టామన్నారు. ఈ కామర్స్ సంస్థల ద్వారా వినియోగదారుల ఇళ్లకు నేరుగా చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. ఆప్కో చేపట్టిన సంస్కరణలతో చేనేత అమ్మకాలు పెరిగాయన్నారు. ఈ నేపథ్యంలో ఆప్కో చేపట్టిన డిజిటిలైజేషన్ కు కేంద్ర ప్రభుత్వం స్కోచ్ అవార్డు ప్రకటించిందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఈ ఏడాది ఏపీకి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు లభించిందన్నారు. ఈ అవార్డు సాధన వెనుక సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి ఉందని కొనియాడుతూ, స్కోచ్ అవార్డు ప్రకటించిన కేంద్రానికి మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. గతేడాది రాష్ట్రంలో చేనేత, హస్త కళల ఉత్పత్తులకు ఏడు ఓడీ ఓపీ అవార్డులు వచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇదే ఉత్సాహంతో చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచడంతో పాటు ఆప్కో షో రూమ్ ల మరింత బలోపేతానికి కృషి చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

**అసెంబ్లీలో అమ్మకాలు అదుర్స్**

ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లకు విశేష స్పందన లభించిందని మంత్రి సవిత తెలిపారు. ఈ నెల 19వ తేదీన అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి చేతుల మీదుగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రఖ్యాతగాంచిన పొందూరు షర్ట్ లు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు, మానపల్లి పట్టు, సాధారణ చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను ఈ స్టాళ్లలో అమ్మకానికి పెట్టారు వాటితో పాటు లుంగీలు, టవళ్లు, దుప్పట్లు, ఇతర చేనేత వస్త్రాలను సైతం విక్రయానికి పెట్టారు. ఆకర్షణీయమైన రంగుల్లో ఉన్న చేనేత చీరలు, షర్ట్ లు, మోడి జాకెట్ల కొనుగోలుకు మంత్రులు, ప్రభుత్వ విప్ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి అనుచరులు, అధికారులు ఆసక్తి చూపారన్నారు. అసెంబ్లీ, సచివాలయ ఉద్యోగులు సైతం చేనేత దుస్తుల కొనుగోలు చేశారన్నారు. వారం రోజుల పాటు నిర్వహించిన స్టాళ్లలో రూ. 35 లక్షలకు పైగా అమ్మకాలు జరిగాయన్నారు. స్టాళ్లు ఏర్పాటు చేసిన వివిధ జిల్లాలకు చెందిన నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారన్నారు. అసెంబ్లీలో స్టాళ్ల ఏర్పాటుకు అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబుకు, స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ధన్యవాదాలు తెలియజేశారు. చేనేత వస్త్రాలు కొనుగోలు చేసిన నేతన్నలకు అండగా నిలిచిన... మంత్రులకు, విప్ లకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, ఉద్యోగులందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. చేనేత అమ్మకాల పెరుగుదలకు అసెంబ్లీ స్టాళ్ల మాదిరిగా మరికొన్ని చోట్ల ఇటువంటి స్టాళ్లు, ఎగ్జిబిషన్లు విస్తృతంగా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత ప్రకటించారు.

## ఉత్తరాంధ్ర సుజల
# ప్రవంతి'కి రూ 600 కోట్లు




సుజల ప్రవంతి తో పాటు, ఉత్తరాంధ్రలో ప్రాధాన్య క్రమంలో మరో 11 ప్రాజెక్టులు గుర్తించి వాటికి మరో 460 కోట్లు కేటాయించినట్లు రామానాయుడు వివరించారు. 2014-19లో ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని ఆయన చెప్పారు. సుజల ప్రవంతి ద్వారా ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను సస్యశ్యామలం చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యంగా ఆయన స్పష్టం చేశారు. 63.20 టిఎంసిల నీటితో 8లక్షల ఎకరాలకు సాగు నీరు, 30లక్షల మంది ప్రజలకు తాగు నీటితో పాటు, విశాఖ పారిశ్రామిక అవసరాలకు నీరందించేలా సుజల ప్రవంతికి రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకంను ఫేజ్-1లో 2022 కోట్లు, ఫేజ్-2 లో 4210 కోట్ల తో పనులు చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి ప్రాధాన్యతను గుర్తించి కూటమి ప్రభుత్వం పనులను ప్రత్యేక శ్రద్ధతో ముందుకు తీసుకువెళుతోందన్నారు. ఉత్తరాంధ్ర సస్యశ్యామలం అవ్వాలంటే పోలవరం ఎడమ ప్రధాన కాలువ కీలక మైనదిగా ఆయన చెప్పారు. ఇంత కీలకమైన ఎడమ కాలువ పనులకు2014-19 లో తెదేపా ప్రభుత్వం చేసిన పనులు తప్ప, గత 5ఏళ్ళ వైసీపీ పాలనలో ఒక్కరూపాయి ఖర్చు గానీ, తట్ట మట్టి గానీ, అరబస్తా సిమెంట్ పని గానీ చేయలేదని రామానాయుడు విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో 63 కోట్లు మాత్రమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ 1209 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేశామన్నారు. 2026 జూన్ నాటికి సిఎం చంద్రబాబు చేతుల మీదుగా అనకాపల్లి వరకు నీళ్ళు తీసుకెళ్ళేలా పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు చేస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు.

# సంపాదకీయం

## చీప్..లిక్కర్ పాలసీ కేసు !



లిక్కర్ కేసు ఉత్తిదే అని తేలిపోయింది. అభియోగాలు కాదు..ఆధారాలు చూపండి అని కోర్టు వేసిన ప్రశ్నలకు సిబిఐ బిక్కచచ్చిందనే చెప్పాలి. అభియోగాలు సరే..ఆధారాలు ఉన్నాయా అని నిలదీసింది. ఆధారాలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని ప్రశ్నించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసింది. ఈ వ్యవహారంతో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23మంది నిర్దోషులగా కోర్టు తేల్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా..సిబిఐ ఎందుకింత నిర్లక్ష్యంగా, నిస్తేజంగా తయారయ్యిందన్న అనుమానం కలుగుతోంది. సిబిఐ లాంటి సంస్థ లిక్కర్ పాలసీ కేసులో పక్కా ఆధారాలు లేకుండా ఎందుకింత డ్రామా నడిపిందన్నదే అనుమానం. ఇక్కడే ఆధారాలు లేవని కోర్టు తేల్చింది. అయినా హైకోర్టులో సవాల్ చేస్తామని చెబుతోంది. అక్కడా ఇలాగే ఎదురుదెబ్బలు తప్పవంటే...ఆధారాలు రెడీ చేసుకోవాలి. అలాంటి ఆధారాలు ఉన్నాయా అన్నది సిబిఐకే తెలియాలి. నిజానికి ఈ కేసులో ఆధారాలు ఉండివుంటే సిబిఐ బలంగా పోరాడి ఉండేది. కానీ ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం వల్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం దెబ్బతింది. కవిత రాజకీయ జీవితం దెబ్బతింది. అంటే ఇదంతా ఓ పద్ధతి ప్రకారం, ఓ ప్లాన్ ప్రకారం జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఆయేషా మీరా కేసు, వైఎస్ వివేకానంద కేసు, ఇప్పుడు లిక్కర్ పాలసీ కేసు కూడా తుస్సుమంది. ఏ విషయంలోనూ సిబిఐ విజయం సాధించలేదు. అయితే రాజకీయంగా మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. ఈ కేసులతో వారు రాజకీయంగా లబ్ది పొందారనే చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ సిఎంను ఆరు నెలలపాటు జైలులో పెట్టారు. మనీష్ సిసోడియాను రెండేళ్లకు పైగానే జైల్లో పెట్టారు. కవితను కూడా ఓ ఆరు నెలలు జైల్లో పెట్టారు. ఇప్పుడు వారి జీవితాల్లో ఓ మచ్చ పడింది. వారు నిర్దోషుల ని కోర్టు తెలిపింది. అయితే ఈ జైలు జీవితం అనుభవించడానికి కారణమైన సిబిఐ ఏం సమాధానం చెబుతుందన్నదే ప్రశ్న. పలుకుబడి ఉన్నవారే ఇంతటి నరకానికి గురయితే ఇక, సామాన్యుల గతేం కాను. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను లిక్కర్ వ్యవహారంలో ఈడీ అధికారులు అరెస్టు వెనక.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన రాజకీయ యాగం ఉందని ఆనాడు నమ్మని వారికి ఇప్పుడు నిజమని తోస్తున్నది. ఈ ప్రశ్నకు అప్పడే సమాధానం లభించినా ఎవ్వరూ నమ్మలేదు. లిక్కర్ పాలసీ కేసు నిజమే కాబోలని అంతా అనుకున్నారు. ఎందుకంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాషాయ ఏలుబడి లోకి రావాలన్న మోదీ సంకల్పంలో భాగంగానే కేసులని అర్థం అవుతోంది. యూపీఏ హయాంలో అన్నా హజారేతో కలసి అవినీతి వ్యతిరేక ఉద్యమం నడిపిన కేజీవ్రాల్... ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలపై అరెస్టవడం మోదీ మహిమ కాక మరోటి కాదని ఇప్పుడు తేలిపోయింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరక ముందు ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా పనిచేసిన కేజీవ్రాల్‌పై సర్వీస్‌లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు లేవు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. ఆమ్ ఆద్మీ పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనుకున్న తర్వాతే ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. తనకు పోటీగా వస్తున్నాడని మోదీ భావించినందు వల్లనే పక్కాగా ఈ కేసు పథక రచన సాగిందని, తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ ఇచ్చిన తీర్పుతో స్పష్టం అయ్యింది. ఈలోగా కేజ్రీవాల్‌కు జరగాల్సిన డ్యామేజీ జరిగి పోయింది. మద్యం కేసులో స్వీకరించిన ముడుపుల మొత్తాన్ని పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారని ఈడీ ఆరోపించడంతో పాటు, పెట్టిన కేసులతో ఆయన పరువు గంగలో కలిసింది.ఎంతగా అంటే ఆప్ పార్టీ అతః పాతాళానికి తొక్కివేయబడింది. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కుమార్తె కవితను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లిక్కర్ కేసులో అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పడేశారు. ఆరు నెలలు ఆమె జైలులో మగ్గాల్లి వచ్చింది. కవిత అరెస్టు న్యాయమా? అన్యాయమా? అన్న చర్చ జరిగింది. ఈ దుస్థితికి ఆమె స్వయంకృతాపరాధమే కారణం అన్న ప్రచారం జరిగింది. పదేళ్లపాటు తండ్రి కేసీఆర్ ఏకఛత్రాధిపత్యంగా పాలించిన తెలంగాణ రాష్ట్రంలో సంపాదించుకున్నది చాలక లిక్కర్ కేసులో తలదూర్చారని అంతా న ఇందించారు. సంపాదించింది చాలదు అన్నట్టుగా ఆమె ఏకంగా దేశ రాజధాని ఢిల్లీలో లిక్కర్ వ్యాపారంలోకి కూడా చొరబడ్డారని దుమ్మెత్తి పోశారు. ఈడీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే కవితకు న్యాయస్థానాలలో ఉపశమనం లభించకుండా అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. జార్ఖండ్ రాష్ట్రం కోసం పోరాడిన దివంగత శిబూ సోరెన్ జైలుకు కూడా వెళ్లారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కుమారుడు హేమంత్ సోరెన్‌ను కూడా జైల్లో పెట్టారు. ఇదంతా కూడా మోడీ రాజకీయ చతురతలో భాగమా అన్న అనుమానాలు ఉన్నాయి. జైలుకు వెళ్లిన వారు ఔననే అంటున్నారు. రాజకీయంగా బిజెపిని విస్తరించే క్రమంలో తమకు అడ్డుగా ఉన్న పార్టీలను అడుసు లోకి తొక్కే ప్రయత్నంలో భాగంగానే కేసులతో జైల్లో కుక్కారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు ఎలా ఉన్నా కోర్టు తీర్పుతో ఇప్పడది నిజమని స్పష్టం అవుతోంది. అదను చూసి దెబ్బ కొట్టాలని అంటారు. కేజ్రీవాల్, కవితలను అరెస్టు చేయడం, కేసు వీగి పోవడం వంటి పరిణామాలు ఇప్పుడు బీజేపీకి కీడు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. వీరంతా మరోమారు మోడీ లక్ష్యంగా గళం విప్పే అవకాశం ఉంది. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకులు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపోయి అధికారంలో కొనసాగగలుగుతున్నారు. అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల్లో తలదూర్చేవారు కాదు. ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ట్రాలలో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండకూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ రాజకీయ చదరంగంలో ఆరితేరాలి.

## నేడు సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించనున్న సాయి ప్రసాద్

రాష్ట్ర ప్రభుత్వం గత నవంబరు 29వ తేదీన జిఓఆర్టి సంఖ్య 2230 ద్వారా ప్రస్తుత సిఎస్ విజయానంద్ పదవీ కాలాన్ని మూడు మాసాలు అనగా ఈనెల 28వ తేదీ వరకూ పొడిగిస్తూ తదుపరి సిఎస్ గా ప్రస్తుతం జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా మరియు ఇఓ స్పెషల్ సిఎస్ టు సియంగా ఉన్నసాయి ప్రసాద్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఆమేరకు శనివారం ఉ.11.33 గం.లకు ఎపి సచివాలయంలో సాయి ప్రసాద్ నూతన సిఎస్ గా పదవీ బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ ఎపి క్యాడర్ కు చెందిన సాయి ప్రసాద్ ఎంటెక్ పట్టభద్రులు కాగా 1991 సెప్టెంబరు 15న ఐఏఎస్ కు ఎంపికై 1992 జూన్ నుండి 1993 మే వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వరంగల్ అసిస్టెంట్ కలక్టర్ గా పని చేశారు.అనంతరం 1993 సెప్టెంబరు నుండి 1995 ఏప్రిల్ వరకు పాడేరు అసిస్టెంట్ కలక్టర్ గా,1995 ఆగస్టు నుండి 1997 మార్చి వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ గా పని చేశారు.అనంతరం 1997 మే నుండి 1998 ఆగస్టు వరకు కడప జాయింట్ కలక్టర్ గా,2000 జూలై నుండి 2003 జూన్ వరకూ కర్నూల్ కలక్టర్ గా, 2003 జూన్ నుండి 2003 అక్టోబరు వరకు చిత్తూరు జిల్లా కలక్టర్ గా పనిచేశారు.2003 అక్టోబరు నుండి 2004 ఆగస్టు వరకు ఎపి ట్రాన్సుకో జెఎండిగా,2004 ఆగస్టు నుండి 2006 మే వరకు ఇపిడిపిసిఎల్ సిఎండిగా,2006 మే నుండి 2010 ఫిబ్రవరి వరకు ఎపి సిపిడిసిఎల్ సిఎండిగా పని చేశారు.2010 ఫిబ్రవరి నుండి 2011 అక్టోబరు వరకు ఎపి హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా పని చేశారు. అనంతరం 2011 అక్టోబరు నుండి 2014 జూన్ వరకు కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు.తదుపరి 2014 జూన్ నుండి 2016 ఫిబ్రవరి వరకు సియం కార్యదర్శిగా,2016 ఫిబ్రవరి నుండి 2019 మే వరకు సియం ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. తదుపరి 2020 జనవరి నుండి 2022 ఫిబ్రవరి వరకు ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రవేట్ లిమిటెడ్ కు సిఎండి గాను మరియు ఇంధన శాఖ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీగాను పని చేశారు.అనంతరం 2022 ఫిబ్రవరి నుండి 2024 జూన్ వరకు సిసిఎల్ఏగా పనిచేశారు. తదుపరి 2024 జూన్ నుండి 2025 జనవరి జలవరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2025 జనవరి నుండి అదే హోదాలో పనిచేస్తూ సిఎం ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగాను పని చేస్తున్నసాయి ప్రసాద్ శనవారం నూతన సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.

### నా ఆరోగ్యంపై ఆందోళన వద్దు
## బొత్స సత్యనారాయణ

తన ఆరోగ్యంపై ఎవరూ ఆందోళన చెందవద్దని, తాను ఆరోగ్యంగానే ఉన్నానని పేర్కొన్నారు. రొటీన్ చెకప్‌లో భాగంగా మాత్రమే ఆస్పత్రికి వెళ్ళినట్లు బొత్స సత్యనారాయణ వెల్లడించారు.

## ఉత్తరాంధ్రకు మరో భారీ ఔషధ తయారీ కంపెనీ

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని ఇండస్ట్రియల్ పార్క్ లో ప్రముఖ ఫార్మా సంస్థ బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ (దీశ్రీబవ జీవ్ ఎమ్ఖశ్రీప్రఘుతీవ రాఅఎత్వస (దీజీనూ) పరిశ్రమకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రేపు శంకుస్థాపన చేయనున్నారు. రాంబిల్లి సెజ్ లో బ్లూ జెట్ పరిశ్రమ ఫార్మాస్యూటికల్, ఇంటర్మీడియట్, కాంట్రాక్ట్ డెవలప్ మెంట్ తయారీ యూనిట్ ను ఏర్పాటుచేస్తుంది. మహారాష్ట్రలో ప్రధాన కార్యాలయం కలిగి ఉన్న బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్.. శాస్త్ర ఆధారిత ప్రత్యేక ఔషధ, ఆరోగ్య సంరక్షణ పదార్థాల రంగంలో ప్రఖ్యాత సంస్థగా పేరుగడించింది.

**రూ.2,300 కోట్ల పెట్టుబడి, 1,750 మందికి ఉద్యోగాల కల్పన**

జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటుకోసం కూటమి ప్రభుత్వం అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం, జడ్.చింతువ రెవెన్యూ పరిధి సీతపాలెం వద్ద సెజ్ లో రెండో విడతగా సేకరించిన భూముల్లో 102.48 ఎకరాలను కేటాయించింది. ఎకరా రూ.40 లక్షలకు కేటాయించడంతో పాటు అదనపు ప్రోత్సహకాలు మంజూరు చేసింది. రూ.2,300 కోట్ల పెట్టుబడితో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమను దశల వారీగా అభివృద్ధి చేయనున్నారు. 2028-29 ఆర్థిక సంవత్సరానికి సంస్థ తన కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ద్వారా 1,750 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు రానున్నాయి. ఈ పెట్టుబడి స్థానిక పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించి, రాష్ట్రాన్ని అధునాతన ఫార్మాస్యూటికల్ తయారీకి కీలక గమ్యస్థానంగా మార్చడంలో దోహదపడనుంది.

## 'ప్రచండ్'ను అధిరోహించిన రాష్ట్రపతి

ఆలివ్ గ్రీన్ యూనిఫాం, హెల్మెట్ ధరించిన ఆమె బయలుదేరే ముందు కాక్‌పిట్ నుండి అభివాదం చేశారు. ఎల్‌సిహెచ్ జైసల్మేర్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఫ్) స్టేషన్ నుండి బయలుదేరింది. ముందుగా కెప్టెన్ ఎల్‌సిహెచ్ గురించి రాష్ట్రపతికి వివరించారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ ప్రచండ్‌ను హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌సిఎల్) నిర్మించింది.

## సభను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు



చర్చకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. బీఏసీ సమావేశం ఏర్పాటు చేయాలని, ఎన్ని రోజులైనా చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. సభలో మేము లేనివి మాట్లాడలేదు, ఉన్న విషయాలనే ప్రస్తావిస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇవ్వకపోయినా, బీఏసీలో ఒప్పుకున్న అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. తిరుమల లడ్డూ అంశంపై మార్చి 4, 5, 6, 7 తేదీల్లో ఎన్ని రోజులైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి తెలిపారు. చర్చ జరిగితే నిజాలు బయటపడతాయనే భయంతోనే ప్రతిపక్షం సభకు అంతరాయం కలిగిస్తోందని మంత్రి విమర్శించారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తి చర్చకు ముందుకు రాకపోవడం ప్రతిపక్ష సభ్యుల అసమర్థతకు నిదర్శనమని అన్నారు. సభను సజావుగా నడవనీయకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు ఫలించవని, వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు.

# రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా 'నంది నాటకోత్సవాలు' నిర్వహించాలి



క్రియేటివ్ ఎకానమీ ద్వారా ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలి
రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు కసరత్తు
ఎఫ్.డి.సిపై సమీక్షా సమావేశంలో

## మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలో చన లకు అనుగుణంగా రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీని ప్రోత్సహించేలా పర్యాటక, చలన చిత్ర అభివృద్ధి సంస్థ, డిజిటల్ కార్పొరేషన్లు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందు ల దుర్గేష్ ఆదేశించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఎఫ్.డి.సి మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథన్ మరియు అధికారులతో మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రతిష్టను చాటి చెప్పే నంది అవార్డులు, నంది నాటకోత్స వాలు, టీవీ, థియేటర్ అవార్డులు మరియు కందుకూరి పురస్కారాలను త్వరలోనే నిర్వహిం చేందుకు సన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి జ్యూరీ ఏర్పాటు, వేదికలు, తేదీలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి తదుపరి సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో సినిమా షూటింగ్‌లను ప్రోత్సహించేలా నూతన ఫిల్మ్ పాలసీని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయిం



చిందన్నారు. రాష్ట్రంలో షూటింగ్ జరుపుకునే చిత్రాలలో ఆ యా పర్యాటక ప్రాంతాల పేర్లను తెరపై ప్రదర్శిం చేలా చర్యలు తీసుకోవాల న్నారు. సినిమా స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రీ-రికార్డింగ్ స్టూడియోల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. స్థానిక కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు ఒక ప్రత్యేక డేటా బ్యాంక్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటు విషయమై ఇప్పటికే పలు దఫాలు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో చర్చించగా వారు సానుకూలంగా స్పందించా రని మంత్రి దుర్గేష్ అధికారులకు వెల్లడించారు. యానిమేషన్, డిజిటల్ మీడియా, ఓటీటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్చువల్ రియాలిటీ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించుకుని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఇందుకోసం త్వరలోనే రాష్ట్ర స్థాయిలో ఒక భారీ వర్క్‌షాప్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు ఎఫ్డిసి ద్వారా ఫిల్మ్స్ రూపొందించాలని అధికారులను మంత్రి దుర్గేష్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఎఫ్ డిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్, మేనేజర్ చల్లా శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఓడరేవుకు అనుసంధానం గా రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

బందరు ఓడరేవుకు అనుసంధానంగా రైల్వేవంతెనల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో రెవెన్యూ, రైల్వే, రహదారులు భవనాలు తదితర శాఖల అధికారులతో వంతెనల నిర్మాణం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బందరు ఓడరేవుకు అనుసంధానంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి )తో పాటు రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ యు బి) లను నిర్మించాల్సి ఉందన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన అంచనాలతో కూడిన ప్రతిపాదనలను సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు సిద్ధం చేసి వెం టనే అందజేయాలన్నారు. అలాగే భూసేకరణకు వాటి విలువలతో కూడిన అంచనాలను, రెవెన్యూ అధికారులు, విద్యుత్ సరఫరాకు అవసరమయ్యే ప్రతిపాదనలను విద్యుత్ శాఖ అధికారు లు రూ పొందించి అందజేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, మచిలీ పట్నం ఆర్డిఓ పోతు రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ సోమశేఖర్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## జన గణన.. దేశ ప్రగతికి సరికొత్త మైలురాయి



- నిబద్ధతతో డేటా సేకరణ విధులు నిర్వర్తించాలి
- ప్రతి విషయంపైనా స్పష్టత అవసరం
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

జన గణన అనేది దేశ ప్రగతికి సరికొత్త మైలురాయి అని.. నిబద్ధత, పారదర్శకత, జవాబుదారీతనానికి పెద్దపీట వేస్తూ డేటా సేకరణ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.శుక్రవారం విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాలలో సెన్సస్-2027కు సంబంధించి తొలిదశ (హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్)పై జిల్లా సెన్సస్ అధికారులు, ఛార్జ్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. మార్చి 1 వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ సెన్సస్ ప్రాధాన్యత, సమాచార సేకరణ విధివిధానాలు, మొబైల్ యాప్స్‌తో పాటు వివిధ డిజిటల్ వేదికలు, ప్రత్యేకంగా కేటాయించిన విధులపై స్పష్టమైన అవగా హన పెంపొందించుకోవాలన్నారు. అప్పుడే ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా స్వచ్ఛ మైన డేటా సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ (హెచ్ఎల్‌వో), రెండో దశ పాపులేషన్ ఎన్యూమరేషన్ (పీఈ) అని వివరించారు. ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. విధాన అభివృద్ధి, సామాజిక అవసరాలను సరైన విధంగా అర్థం చేసుకునేందుకు జన గణన ముఖ్యమని.. కచ్చితమైన ప్రణాళిక, వనరుల కేటాయింపునకు కీలకమన్నారు. అందువల్ల ఈ బహత్తర కార్యక్రమంలో పాల్గొనే ప్రతిఒక్కరూ అంకితభావంతో సేవలందించాలని జేసీ ఇలక్కియ సూచించారు.కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, సీపీవో వై.శ్రీలత, సెన్సస్ డిపార్ట్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ జి.ప్రసన్న కుమార్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏఎస్‌వోలు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అదనపు కమిషనర్ దేవకుమార్‌కు ఘన వీడ్కోలు

### దేవకుమార్ నిబద్ధత గల అధికారి: ముఖేష్ కుమార్ మీనా

మంగళగిరి ప్రజా భూమి ప్రతినిధి

మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలు అందించిన ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ దేవకుమార్ స్వచ్ఛంద పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం మంగళగిరిలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ డాక్టర్ దేవకుమార్ నిబద్ధత, నిజాయితీ, వృత్తి నైపుణ్యం కలిగిన అధికారిగా కొనియాడారు. శాఖలో రెండవ అత్యున్నత పదవిలో దీర్ఘకాలం బాధ్యతలు నిర్వర్తించడం సులభం కాదని పేర్కొంటూ, ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వహించారని అభినందించారు.ఎక్సైజ్ కమిషనర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ తమ పరిచయం ఎక్కువ కాలం కాకపోయినా, శాఖలో తలెత్తిన అనేక క్లిష్ట సమస్యల పరిష్కారంలో దేవకుమార్ అమూల్యమైన సహకారం అందించారని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ వివిధ అంశాలపై ఆయనకు ఉన్న లోతైన అవగాహన, విశ్లేషణాత్మక దృష్టికోణం శాఖ పరిపాలనకు ఎంతో ఉపయోగపడిందన్నారు.తన ప్రసంగంలో డాక్టర్ దేవకుమార్ మాట్లాడుతూ తన సేవా కాలంలో ఎదురైన సవాళ్ల సమయంలో ఉన్నతాధికారులు అందించిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం తనకు ఎంతో తోడ్పడిందని తెలిపారు. ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, వృత్తిపరమైన విషయాలతో పాటు జీవన విలువలు కూడా ఆయన నుంచి నేర్చుకున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సీనియర్ అధికారులు అనసూయ, అరుణ్ రావు, నాగలక్ష్మి, చంద్రశేఖర్ నాయుడు, నాగేశ్వరరావు, శరణ్ కుమార్‌తో పాటు సంఘ నాయకులు నరసింహులు, కామేశ్వరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.






## అమ్మకందారులు - కొనుగోలుదారుల సమ్మేళన కార్యక్రమం

## వ్యాపార అభివృద్ధికి ఊతం

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

జిల్లాలో త్వరలో నిర్వహించనున్న అమ్మకందారులు– కొనుగోలుదారుల సమ్మేళన కార్యక్రమం వ్యాపార అభివృద్ధికి ఊతం అందిస్తుందని, కార్యక్రమంలో పాల్గొని వ్యాపార మెళకువలు పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్వయం సహాయక సంఘాల వ్యాపారస్థులకు సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జిల్లాలోని స్వయం సహాయక సంఘాల వ్యాపారస్థులకు నిర్వహించిన వ్యాపార మెళకువలు అవగాహన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశ అభివృద్ధిలో విద్య, పరిశ్రమల అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ ఆ దిశగా స్వయం సహాయక సంఘాల వ్యాపారాలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు ఒక వేదిక ఏర్పాటు చేశామని తెలిపారు.

దీనికోసం వచ్చే నెల మార్చి 10వ తేదీన పెనమ లూరు మండలం కానూరులోని విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో అమ్మకందారులు– కొనుగోలుదారుల సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వ్యాపారస్తుల సౌకర్యార్థం ఏర్పా టు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొని మార్కెటింగ్ సౌకర్యం, రుణ సౌకర్యం, ఉత్పత్తుల కొనుగోలులో వినియోగదారుల ప్రాధాన్యతలు, వివిధ రకాల ఉత్పత్తుల తయారీ తదితర అంశాలలో వ్యాపార మెళకువలు పొంది తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. వ్యాపారంలో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు తలెత్తినా గట్టి సంక ల్పంతో ముందుకెళ్తే విజయం సాధించవచ్చని, అలాంటి అవరోధాలను ఎలా అధిగమించాలో, లైసె న్స్ పొందడం, తమ వ్యాపారానికి సంబంధించిన ఉత్పత్తులను నాణ్యతగా, ఆకర్షణీయం గా మలిచి వినియోగదారులను ఆకట్టుకునే వ్యాపార వ్యూహాలు తెలుసుకునేందుకు అవకాశం ఉం టుంద న్నారు. ఈ విషయంలో సలహాలు, సూచనలు అందించడానికి వివిధ ప్రభుత్వ శాఖలకు చెంది న జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్ర మం ప్రయోగాత్మకంగా చేపట్టామని, వ్యాపారస్తులందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, డి ఆర్ డి ఎ పి డి హరిహర నాథ్, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డిఐసి జిఎం ఆర్ వెంకట్రావు, జడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనం ద్ కుమార్, పశుసంవర్ధక, ఉద్యాన, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు చిన్న నరసింహులు, జె జ్యోతి, షేక్ షాహిద్ బాబు, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, మార్కెటింగ్ ఎడి నిత్యానంద్, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, బ్యాంక్ అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాల కుట్రను భగ్నం చేసిన కృష్ణాజిల్లా పోలీసులు



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :

మచిలీపట్నం ఈడేపల్లి ప్రాంతానికి చెందిన పెద్దిరెడ్డి హరినాథ్ (రిటైర్డ్ బెల్ కంపెనీ ఉద్యోగి) తన భార్యతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇటీవల ఆయనకు ఒక గుర్తు తెలియని నంబర్ నుండి వీడియో కాల్ రావడంతో లిఫ్ట్ చేయగా, ఫోన్‌లో పోలీసు యూనిఫామ్ ధరించిన వ్యక్తి తాను పూణే నుండి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటిసి) అధికారి అని పరిచయం చేసుకొని, మీపై సీబీఐ కోర్టులో అరెస్ట్ వారెంట్ జారీ అయిందని, నలుగురు ఉగ్రవాదులను అరెస్ట్ చేయగా వారి వద్ద నుండి మీ ఏటీఎం కార్డు స్వాధీనం చేసుకున్నామని, మీరు వారికి సహకరించారని ఆరోపిస్తూ "మిమ్మల్ని డిజిటల్‌గా అరెస్ట్ చేస్తున్నాము" అంటూ భయభ్రాంతులకు గురి చేశాడు.నకిలీ అధికారులు వృద్ధ దంపతులను ఉదయం నుండి సాయంత్రం వరకు వీడియో కాల్‌లోనే ఉంచి, వారి ప్రతి కదలికపై నిఘా ఉంచుతూ మానసిక ఒత్తిడికి గురిచేశారు.

ఈ సందర్భంగా ఇంట్లో అద్దెకు ఉంటున్న మణి అనే వ్యక్తి వారి అనుమానాస్పద పరిస్థితిని గమనించి ఆరా తీయగా, "నేను డిజిటల్ అరెస్ట్‌లో ఉన్నాను" అని హరినాథ్ చెప్పడంతో ఇది సైబర్ మోసం కావచ్చని అనుమానించి వెంటనే చిలకలపూడి పోలీసులకు సమాచారం అందించాడు.సమాచారం అందుకున్న వెంటనే చిలకలపూడి సీఐ షేక్ అబ్దుల్ నబీ వారి ఇంటికి చేరుకొని వృద్ధ దంపతులకు భరోసా ఇచ్చి ధైర్యం కల్పించారు. అనంతరం సదరు నకిలీ పోలీసులను వీడియో కాల్‌లోకి తీసుకుని వెనుక నుండి ప్రశ్నించగా, కంగుతిన్న సైబర్ మోసగాడు వెంటనే కాల్ కట్ చేసి పరారయ్యాడు.ఈ సందర్భంగా సీఐ షేక్ అబ్దుల్ నబీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు ప్రజల్లో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, "డిజిటల్ అరెస్ట్" అనే పదం చట్టంలో ఎక్కడా లేదని, ఇది పూర్తిగా సైబర్ నేరగాళ్ల పన్నాగమని తెలిపారు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఈ తరహా మోసాలు చేసి కోట్లు కొల్లగొడుతున్నారని, ఎవరైనా పోలీసుల పేరుతో వీడియో కాల్ చేసి బెదిరించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## నా కుమారుడి వివాహానికి తప్పక రావాలి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆవరణకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులు విచ్చేసారు. మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో జరిగే తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ కార్యక్రమానికి సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు విచ్చేసిన భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులను కూడా అసెంబ్లీ ఆవరణలో కలుసుకుని వివాహ ఆహ్వాన పత్రికలు అందజేశారు. శాసన సభలోనే ఉన్న ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ బయటకు వచ్చి ఆహ్వాన పత్రిక అందుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మనోహర్ ని ఆప్యాయంగా పలకరించారు. వివాహానికి తప్పక హాజరు కావాలని కోరారు.

## నేడు సీఎస్ విజయానంద్ పదవీ విరమణ

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. విజయానంద్ నేడు శనివారం పదవీ విరమణ చేయ నున్నారు. ఆయన స్థానంలో నూతన సీఎస్‌గా సాయి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు. అయితే విజ యానంద్ సేవలను మరికొంత కాలం వినియోగించుకోవాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉన్నట్లు సమా చారం. సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్య దర్శిగా ఆయనను నియమించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.పరిపాలనా అనుభవం దృష్ట్యా విజయానంద్‌కు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశముందని తెలుస్తోంది.

## అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రిలే నిరాహార దీక్ష

### ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :



జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్ లో ఆందోళన చేస్తున్న ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు, కూటమి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేశారు. అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు గత 5 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు..అంగనవాడి కార్మికుల డిమాండ్లను ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో పరిష్కరించకపోతే, మార్చి 2న విజయవాడలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయింది అని విమర్శించారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పలు సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో తక్షణమే ఈ అంశంపై చర్చ జరగాలి," అని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే, మార్చి 2న "చలో విజయవాడ" కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వానికి కనువిప్పు కలిగించే విధంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## వర్చువల్ ల్యాబ్ వెబ్సైట్ ఉపయుక్తం

### - జే ఎన్ టి యూ ఆచార్యులు శంకర్

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :

ఐఐటి ఆచార్యులు పొందుపరచిన సాంకేతిక సమాచారం తో నడుస్తున్న వర్చువల్ ల్యాబ్ వెబ్సైట్ ను ఇంజనీరింగ్ విద్యార్థులు అనుసరించాలి అనీ అనంతపురం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం ప్రొఫెసర్ ఆచార్య వి. శంకర్ సూచించారు. శుక్రవారం నాడు కృష్ణా విశ్వవిద్యాలయానికి విజిటింగ్ ప్రొఫెసర్ గా విచ్చేసి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి



సాంకేతికంగా కొన్ని సూచనలు మెళకువలు చెప్పే క్రమంలో ముఖ్యంగా వర్చువల్ ల్యాబ్స్ అనే వెబ్ సైట్ గురించి దానిలో భారతదేశంలోని వివిధ ఐఐటీలలో పనిచేసే ప్రొఫెసర్లు పొందుపరిచిన సాంకేతిక విద్యా వివరాలతో పాటు విద్యార్థులకు ఉపయోగపడే అంశాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే చాలా అంశాలను ఆచార్య వి శంకర్ చర్చించారని వాటిని మీ భవిష్యత్తును మలుచుకునే క్రమంలో సక్రమంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఇంజనీరింగ్ కళాశాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభూమి



## తపనతోనే గొప్ప ఆవిష్కరణలు సాధ్యం



**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

జీవితంలో జిజ్ఞాస ఎంతో ముఖ్యమని, తెలుసుకోవాలనే తపనతోనే గొప్ప ఆవిష్కరణలు సాధ్యమవుతాయని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఆర్. వెంకటరావు అన్నారు. ఆల్బర్ట్ ఐన స్టీన్ ఉదాహరణను ప్రస్తావిస్తూ ప్రశ్నించే స్వభావం పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎక్కువ కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని కోరారు. ప్రొఫెసర్ ఎం. తేజ సాయి మాట్లాడుతూ ఇలాంటి ఉత్సవాలు ప్రతిభను వెలికితీస్తాయని తెలిపారు. అబ్రహం లింకన్ జీవితాన్ని ఉదాహరణగా చెబుతూ పట్టుదలతో ముందుకు సాగాలని అన్నారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల జాతీయ స్థాయి సాంకేతికసాంస్కృతిక ఉత్సవం 'సన్‌రైజ్ 2026' గురువారం ప్రారంభమైంది. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొంటున్నారు. సాంకేతిక విభాగం తరఫున డి. సునీత మొత్తం 58 పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతిక విభాగం తరఫున టి. కైలాశ్ రావు శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. తొలి రోజు సాంకేతిక పోటీలు, రెండో రోజు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది.

## ఏలూరు జనసేనలోకి 48వ డివిజన్ నుంచి 100 మంది మహిళల చేరిక



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

జనసేన పార్టీ బలం రోజురోజుకూ పెరుగుతోంది. స్థానిక 48వ డివిజన్‌లో సుశీల ఆధ్వర్యంలో 100 మంది మహిళలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై మహిళలు చేరడం అభినందనీయమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన జనసేన లక్ష్యమని తెలిపారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మహిళల గౌరవం, యువత ఆశయాలు నెరవేర్చేందుకు జనసేన కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల దాతృత్వం.... మిడ్‌డే మీల్స్‌కు గ్యాస్ సౌకర్యం



**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 199596 విద్యా సంవత్సరపు పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి చేయూతనందించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనాల తయారీ కోసం మేఘా గ్యాస్ కనెక్షన్ నిమిత్తం రూ.20 వేలును, గ్యాస్ పొయ్యిల కొనుగోలుకు రూ.5 వేలును కలిపి మొత్తం రూ.25 వేలును విరాళంగా అందించారు. శుక్రవారం మేఘా గ్యాస్ యాజమాన్యం ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ ద్వారా గృహ వినియోగదారుల రేటుకే గ్యాస్ కనెక్షన్ అందించి ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి హేబేలు ఆనందకుమార్, మేఘా గ్యాస్ ప్రతినిధులు రవికిరణ్, సుధాకర్, పూర్వ విద్యార్థులు ఇలియాస్,వడ్డీ కాసులు,రమేష్, విద్యా కమిటీ చైర్మన్ నరేష్, ఎస్ఎంసీ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యుడు జె. కోటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. హెచ్ఎం పుష్పలత మాట్లాడుతూ కమర్షియల్ కనెక్షన్‌ను గృహ రేటుకే అందించడం అభినందనీయమని తెలిపారు. అలాగే పూర్వ విద్యార్థులు రూ.2 లక్షల విలువైన ఫర్నిచర్‌ను కూడా విరాళంగా అందించనున్నారని చెప్పారు. మండల విద్యాధికారి విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న మేఘా గ్యాస్ యాజమాన్యం, పూర్వ విద్యార్థులను అధికారులు అభినందించారు.

## ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శోభనాద్రి గట్టుపై విశేష పూజలు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శోభనాద్రి గట్టుపై ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి శివాలయంలో శుక్రవారం షోడశోపచార పూజలు ఘనంగా నిర్వహించామని ఆలయ కార్యాలయ నిర్వాహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు. స్వామివారికి ఉదయం మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత ఫలాభిషేకం, స్నపనం, అలంకరణ, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే వరాహ పుష్కరిణి సమీపంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో లలితా సహస్రనామార్చన, కుంకుమార్చనలు నిర్వహించామని పేర్కొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీనివాసమూర్తి చేత తీర్థప్రసాద వినియోగం జరిపినట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చలో విజయవాడ

- మార్చి 4న భారీ ర్యాలీ.
- మంత్రులు సమక్షంలో సభ.
- పెండింగ్ సమస్యలు పరిష్కరించాలన్నదే ప్రధాన లక్ష్యం.
- చలో విజయవాడ పోస్టర్ను ఆవిష్కరించిన ఏలూరు జిల్లా కమిటీ. (ఏపీడబ్ల్యూజేఎఫ్).



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పరిష్కారానికే చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్( ఏపీడబ్ల్యూజేఎఫ్) ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జబీర్, హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ పాత్రికేయులు రాష్ట్ర సంఘ నాయకులు బాలశౌరి మాట్లాడుతూ చలో విజయవాడ కార్యక్రమానికి జర్నలిస్టులకు సంబంధించిన సుమారు 11 డిమాండ్ల సాధన కోసం చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇంటి కల నెరవేరలేదని ప్రభుత్వాలు మారుతున్నా కనీసం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించడం లేదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శు జబీర్, హరీష్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఎన్నికల ముందు ప్రభుత్వాలు హామీ ఇస్తున్న అవి నెరవేర్చే సమయంలో జర్నలిస్టులు వైపు చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల హెల్త్ ఇన్సూరెన్స్ ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని,ప్రమాధ భీమా పథకాన్ని పునరుద్ధరించాలని,ఇతర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు అమలు చేస్తున్న పెన్షన్ విధానం అమలు చేయాలని , మీడియా హక్కుల పరిరక్షణకు ప్రత్యేకంగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,జర్నలిస్టులకు కార్పొరేట్ సంస్థల నుంచి ఉచితంగా విద్య,వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తామంతా కోరుతున్నామన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భారీగా రాయితీలు, ప్రోత్సాహకాలు అందజేస్తున్న తరుణంలో సమాజం కోసం పాటు పడుతున్న జర్నలిస్టులకు వారి కుటుంబాలకు కార్పొరేట్ సంస్థల నుంచి ఉచితంగా విద్య, వైద్యం అందించాలన్నారు. అలాగే సుమారు 11 డిమాండ్లతో ఇప్పటికే తాము దశల వారీగా ముఖ్యమంత్రి,ఇతర ప్రముఖులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి కావస్తున్న తరుణంలో మరోసారి వర్కింగ్ జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వంలో పెద్దల దృష్టికి తీసుకువెళ్లాలని మార్చి 4న చలో విజయవాడ వర్కింగ్ జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించాలని తమ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందని వారు తెలిపారు. ఆరోజు ఉదయం విజయవాడలో శాంతియుత ర్యాలీ నిర్వహిస్తామని అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న జర్నలిస్టుల సభకు అతిధులుగా రాష్ట్ర సమాచార,పౌరసంబందాల శాఖామంత్రి కొలుసు పార్ధసారధి,కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ లను ఆహ్వానించడం జరిగిందన్నారు. మంత్రులు హాజరుకానున్న ఈ సభలో జర్నలిస్టుల సమస్యలు వివరించి వాటి పరిష్కారాన్ని కోరుతామన్నారు.

ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొ నాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్, ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు నారాయణ, సీనియర్ సంఘ నాయకులు మిల్టన్ ప్రతాప్ , సత్యనారాయణ, సతీష్ ,దెందులూరు నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు రిషి, వెంకట్రావు, ఏలూరు నియోజకవర్గ అధ్యక్షులు జయరాం, ప్రతాప్,దొరబాబు, కోటే సోమేశ్వరరావు, మౌనిక,వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

# సకాలంలో ప్రజల అర్జీలను పరిష్కరించండి

### ఇంచార్జ్ ఆర్డిఓ. ఐ. కిషోర్

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.**

వివిధ సమస్యలతో, అవసరమైన సర్టిఫికెట్ల కోసం ప్రజలు చేసుకునే అర్జీలను సకాలంలో పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలందించాలని జంగారెడ్డిగూడెం ఇంచార్జ్ ఆర్డిఓ ఐ.కిషోర్ అన్నారు. బుట్టాయిగూడెం తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఆర్డిఓ కిషోర్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న వివిధ అర్జీలను పరిశీలించి, సకాలంలో వాటిని పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. తహసిల్దార్ పై గ్రామ రెవెన్యూ అధికారులు, తదితర సిబ్బంది చేసిన పలు ఆరోపణలు, ఫిర్యాదులపై విచారణ చేశారు. ఆర్డీవో రాకను తెలుసుకున్న పలువురు తహసిల్దార్ బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని ఆర్డివో వద్ద వెల్లబోసుకున్నారు. అన్యాయంగా తమ ఇల్లు కూల్చారని ఒక బాధితురాలు కంటనీరు పెట్టుకోగా, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం కొన్ని నెలలుగా తిప్పుకుంటూ, డబ్బులు డిమాండ్ చేస్తున్నారని మరో ఇద్దరు బాధితులు తన ఆవేదన వ్యక్తం చేశారు. కుంజ ప్రణీత్ అనే విద్యార్థి గత కొన్ని సంవత్సరాలుగా కుల ధ్రువీకరణ పత్రం కోసం తిరుగుతున్నప్పటికీ, ఇవ్వకపోవడంతో తన చదువుకు ఆటంకం కలుగుతుందని తల్లితో సహా వచ్చి కంట నీరు పెట్టుకున్నాడు. దీనిపై స్పందించి, విద్యార్థి రికార్డును పరిశీలించిన ఆర్డిఓ వెంటనే 24



గంటలలో సర్టిఫికెట్ మంజూరు చేయమని ఆదేశాలు జారీ చేశారు. మరో మహిళ తన ఎఫ్ఎంసీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా , మంజూరు చేయకుండా తిప్పుకుంటున్నారని, ఇది ఇలాగే కొనసాగితే ఈ కార్యాలయం ఎదుటే , దీనికి కారణమైన కార్యాలయంలోని కొందరి సిబ్బంది పేర్లను రాసి, ఆత్మహత్యకు పాల్పడతానని దుఃఖిస్తూ, తన గోడు వెళ్ళబోసుకుంది. ఈ పరిస్థితులన్నిటిని గమనించిన ఆర్డీవో కార్యాలయం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న అర్జీలను, రికార్డులను పరిశీలించడానికి, సమస్యలను తెలుసుకోవడానికి, తహసిల్దార్ పై వీఆర్వోలు, ఇతర సిబ్బంది చేసిన ఆరోపణలపై విచారణ చేయడానికి వచ్చినట్లు తెలిపారు. విచారణ అనంతరం వెలుగు చూసిన అంశాలతో నివేదికను జిల్లా కలెక్టర్ కు అందిస్తామని ఆర్డీవో వివరించారు.

# మార్చి మొదటి వారం నాటికి ఇల్ల పన్నుల వసూళ్లు పూర్తి

### పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం శిరగారపల్లిపల్లి గ్రామంలోను, కట్టు పాలెం గ్రామం లోను మార్చి మొదటి వారం పూర్తయ్యే నాటికి ఇళ్ల పన్నుల వసూళ్లు లక్ష్యం మేరకు నూరు శాతం పూర్తి చేస్తామని ఆ గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి పి రాజశేఖర్ తెలిపారు. ఇప్పటికే శిరగారపల్లి లో 96% ఇల్ల పన్నులు వసూళ్లు, 82 % కులాయి పన్నుల వసూళ్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. అదేవిధంగా తన ఇన్చార్జి గ్రామం అయిన కట్టు పాలెం గ్రామంలో కూడా 76% ఇల్ల పన్నులు 86% కులాయి పన్ను లు వసూళ్లు అయినట్లు పంచాయతీ గ్రామాభివృద్ధి అధికారి రాజశేఖర్ వివరించారు. మార్చి మొదటి వారం కల్లా చేయాల్సిన వసూళ్లు జీరో టేక్స్ చేస్తామని తెలిపారు. అదేవిధంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే లక్ష్యంపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిపారు. చిరగారపల్లెలో 89 శాతం, కట్టు పాలెం లో 86% ఏకృత సర్వే



పూర్తి చేసినట్లు రాజశేఖర్ వివరించారు. మార్చి ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఫిబ్రవరి 28వ తేదీనే పింఛన్లు ఇచ్చే విధంగా ఏర్పాటు చేసినట్లు పిడిఓ రాజశేఖర్ తెలిపారు.

## ఎమ్మెల్సీ వీర్రాజుపై భౌతికదాడికి క్షమాపణ చెప్పాలి.

### కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో బిజెపి సీనియర్ నాయకులు , ఎమ్మెల్సీ సోము వీర్రాజు పై బౌతికదాడికి ప్రయత్నించిన వైసీపీ ఎమ్మెల్సీల దుశ్చర్యకు నిరసనగా బీజేపీ నేత వీరబాబు స్పందించారు . ఈమేరకు శుక్రవారం ఈసందర్భంగా డాక్టర్ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాజులూరులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ బిజెపి లో బిజెపి పార్టీలో సీనియర్ నేత, ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న సోము వీర్రాజుకి తక్షణం వైసిపి ఎమ్మెల్సీలు క్షమాపణ చెప్పాలని ఈసంధర్భంగా ఆయన డిమాండ్ చేసారు కార్యక్రమంలో కాజులూరు మండల బీజేపీ అధ్యక్షులు పుణ్యమంతులు శివాజీ , మండలానికి చెందిన పలువురు బిజెపి శ్రేణులు స్పందించి వీర్రాజుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఏ ఎస్ డి ఎస్ ఆద్వర్యంలో టేకులూరు కొండరెడ్లకు నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం**

మండల పరిధి టేకులూరు గ్రామంలోని గిరిజన కొండరెడ్ల 100 కుటుంబాలకు స్థానిక రేకపల్లి ఏఎస్డిఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ నేరుపాటి రవి మాట్లాడుతూ అనారోగ్య బారిన పడకుండా గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఇంకుడు గుంతలు తవ్వించటం, అదేవిధంగా శ్రమదాన కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా ఏ ఎస్ డి ఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఇదే టేకులూరు



గ్రామంలో 42 మంది స్కూల్ పిల్లలకు పజిల్ గేమ్స్, ఆర్ట్,కు సంబంధించిన వస్తువులు అందించారు. అలాగే గ్రామంలోనీ అంగన్వాడి పిల్లలకు ఆట వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ వాలంటరీ కదల భూమిరెడ్డి, యూత్ వాలంటీర్ సాదాల నాగార్జునరెడ్డి, కదల సుగ్గిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత పటిష్టతతో ప్రజలతో మమేకమైన వైఎస్ఆర్సిపి

- కూటమి హామీల డొల్లతనం జనం గుర్తించారు: డాక్టర్ గూడూరి శ్రీనివాస్
- "వెన్నంటే ఉంటాం..గెలిపించే తీరుతాం":రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

సంస్థాగత పటిష్టతతో వైఎస్ఆర్సిపి ప్రజా సమస్యలపై మమేకమైందని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చిన ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులంతా పని చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల డొల్లతనం ప్రజలు ఇప్పటికే గుర్తించారని, జగనన్నని కాదని తామంతా మోసపోయామని వివిధ వర్గాల ప్రజలు గుర్తించడం వల్లే జగనన్న ఎక్కడకు వెళ్లిన విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వం కల్తీల ప్రభుత్వమని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి. ప్రతిపక్షం పై విషం కక్కుతూ



ప్రజల దృష్టిని మళ్లించడానికే నిరంతరం పనిచేస్తున్నారు తప్ప పాలనపై దృష్టి లేదని ఆరోపించారు. కొవ్వూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు, ప్రచార కమిటీ జిల్లా మాజీ అధ్యక్షులు తోట రామకృష్ణకు వైయస్ఆర్సీపీ అధినేత జగనన్న రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన నేపథ్యంలో రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ శుక్రవారం డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి తన పదవి నేపథ్యంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ సత్కరించారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కు తోట రామకృష్ణ అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి తైలవర్ణ చిత్రాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత పటిష్టతకు కృషి చేస్తూ మళ్లీ జగనన్న సీఎం చేయడమే లక్ష్యంగా మనమంతా పనిచేయాలని, ప్రజా సమస్యల పట్ల ప్రజలకు బాసటగా నిలిచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా అహర్నిశలు పనిచేయాలని సూచించారు.

**"వెన్నంటే ఉంటాం..గెలిపించే తీరుతాం:-రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంగా , అధినేత ఇచ్చిన పిలుపు మేరకు అందరూ సమిష్టిగా పనిచేస్తూ ప్రజాపక్షాన పనిచేస్తుందని రాష్ట్ర కార్యదర్శి ఈ సందర్భంగా తోట రామకృష్ణ అన్నారు. జిల్లాలో అన్ని సీట్లు తిరిగి వైయస్సార్సీపి కైవసం చేసుకునే విధంగా శక్తివంచన లేకుండా పనిచేస్తామని, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ విజయం సాధించే వరకు వెన్నంటే ఉండి గెలిపించి తీరుతామని తోట రామకృష్ణ అన్నారు. కూటమి పాలకుల వైచిత్రిని ప్రజల అర్థం చేసుకున్నారని ప్రజా సమస్యలను పరిష్కరించకుండా డైవర్షన్ పాలిటిక్స్ తో వైఎస్ఆర్సిపి పై కుట్రలు చేస్తూ నెట్టుకొస్తున్న కూటమి నైజాన్ని ప్రజలు గుర్తించారన్నారు. అందుకే జగనన్న ఎక్కడికి వెళ్లినా అశేష జన స్పందన లభిస్తోందని చెప్పారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను, జిల్లాలోని అన్ని అసెంబ్లీలను ఈసారి గెలిపించుకు తీరుతామన్నారు. ఈ సందర్భంగా కొవ్వూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, తాళ్లపూడి మండల కాపు సంఘం అధ్యక్షులు నామా ప్రకాశం, ఆర్టిఏ యాక్ట్ జిల్లా అధ్యక్షులు ఇంటి వీర్రాజు, శివాలయం ట్రస్ట్ మాజీ అధ్యక్షులు ఎండపల్లి వీర వెంకటరావు తదితర కాపు సామాజిక నాయకులు మాట్లాడుతూ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ వైద్య వృత్తిలో ప్రజలకు సేవ చేస్తూ.. ఇటు పార్టీకి, అటు ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తున్నారు.

# శ్రీ భీమేశ్వరస్వామి సన్నిధిలో రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తులు



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కులదీఫ్ మాతూర్ , జస్టిష్ వినీత్ మాతూర్ లు కుటుంబ సభ్యులతో ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారిని, మాణిక్యంబా అమ్మవారిని దర్శనం చేసుకున్నారురు.వీరికి ఆలయ సహాయ కమిషనర్ , కార్య నిర్వహణ అధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని , ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు. వీరి వెంట మాజీ ఇన్కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్ టి ఎస్ ఎన్ మూర్తి , ద్రాక్షారమ ఎస్సై లక్ష్మణ్, రామచంద్రపురం కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీ భీమేశ్వరస్వామి సోదరి గోగులాంబకి పసుపు కుంకుమ అందజేత



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామం శ్రీభీమేశ్వర స్వామి సోదరి జోగులాంబ వేలంపాలం గ్రామంలో వేంచేసియున్న సందర్భంగా గొగులాంబ అమ్మవారి జాతర మహోత్సవ సందర్భంగా స్వామివారి దేవస్థానం తరపున శుక్రవారం ఉదయం 10:00 గంటలకు అమ్మవారికి పసుపు,కుంకుమ,గాజులు పూలు,పట్టు చీరలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం రామచంద్రపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ , ద్రాక్షారామం సొసైటీ అధ్యక్షులు ముప్పనపల్లి గణేష్ , వెలంపాలెం గ్రామ సర్పంచ్ టేకుమూడి సత్యనారాయణ , గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ ప్రదర్శనలతో ఆకట్టుకున్న స్వర్ణ భారతి విద్యార్థులు




ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ధర్మవరం లో జరిగిన టాలెంట్ ఫెస్ట్ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే వేదికగా నిలిచింది. సైన్స్ డే సందర్భంగా ప్రతిభావంతులైన శాస్త్రీయ విద్యార్థులను ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి అతిథిగా జయధ్వని సంపాదకులు పరసరాధాకృష్ణ విచ్చేసి విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి అభినందించారు. కార్యక్రమం లో విద్యార్థులు ఏకపాత్రాభినయం, శాస్త్రీయ నృత్యాలు, గణిత సూత్రాలు–వేగవంతమైన పరిష్కారాలు, అబాకస్ విజువలైజేషన్, స్పీడ్ క్యాలిక్యులేషన్స్, సైన్స్ ఎగ్జిబిట్స్ – ప్రయోగాలు వివరణ , శాస్త్రవేత్తల ఆవిష్కరణ వివరాలు, సామాజిక మరియు రాజకీయ విశ్లేషణ, ఇంగ్లీష్ గ్రామర్ అండ్ స్పెల్ బి, తెలుగు పద్యాల వాచనం, ఆర్ట్ ప్రదర్శనలు, పిరియాడిక్ టేబుల్ వివరణ, కంప్యూటర్ షార్ట్ కట్స్ ప్రదర్శన తదితర అంశాలలో ప్రతిభను కనపరిచారు. స్కూల్ యాజమాన్యం ఏర్పాటుచేసిన ఆర్ట్ గ్యాలరీ మరియు పుస్తక ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం దేశ అభివృద్ధికి బలమని చిన్న వయస్సు నుండి సైన్స్ పై ఆసక్తి పెంచుకుంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ప్రిన్సిపాల్ పద్మ ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాభూమి ప్రతినిధి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలంలో టి.చల్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో న్యూ 11 కేవీ ఆర్డీ ఎస్ ఎస్ పీడర్స్ వర్క్ జరుగుతుందని శనివారం మండలంలోని టి.చల్లపల్లి, గోపవరం, సరిపల్లి, ఎస్.యానం, వాసాలతిప్ప, నక్కరామేశ్వరం, గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెరాంబాబు ప్రకటన ద్వారా తెలిపారు.

## మీ క్షేమం మీ కుటుంబ క్షేమం మీ చేతుల్లోనే ఉంది

ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.



మీ క్షేమం మీ కుటుంబ క్షేమం మీ చేతులల్లోనే ఉందని, అలోచించాలని, రోడ్డు భద్రతా నియమాలను అచరించాలని క్షేమంగా ఉండాలని ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం రోడ్డు ప్రమాదాలను నివారించే తగు చర్యలు పై విఆర్ పురం రాజీవ్ గాంధీ సెంటర్ వద్ద స్తానిక పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మీ క్షేమం - మా బాధ్యత అని, రోడ్డుపై అతివేగంగా వాహనాలను నడపరాదని, రాంగ్ రూట్లో ప్రయాణించరాదని, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, మైనర్లుకు డ్రైవింగ్ ఇవ్వరాదని, హెల్మెట్ లేకుండా టూవీలర్ డ్రైవింగ్ చేయడం క్షేమం కాదని స్థానికులకు అవగాహన కల్పించారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారాన్ని జయప్రదం చేద్దాం

### కూటమి పార్టీ శ్రేణులకు పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

టిడిపి యువనేత ద్రాక్షారామం మార్కెట్ కమిటీ చైర్మన్గా ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా కార్యక్రమానికి కూటమి పార్టీలకు చెందిన ప్రతీ ఒక్కరూ హాజరుకావాలని టిడిపి నేత రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి సత్యం ఆపార్టీల శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం రామచంద్రపురం పట్టణ టీడీపీ కార్యాలయంలో కూటమి పార్టీ నాయకుల సన్నాహక సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రాక్షారామం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆహ్వానించే నిమిత్తం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ లు పాల్గొన్నారు.

**రైతుల అభ్యున్నతికే నూతన కమిటీ**

ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ. నూతన ఏఎంసీ పాలకవర్గం రైతుల సంక్షేమానికి, మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. త్వరలో జరగనున్న ప్రమాణ స్వీకార మహోత్సవానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమిష్టిగా, భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

**అందరి సహకారం కావాలి: రిశ్వంత్ రాయ్**

ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ సమావేశానికి విచ్చేసిన ప్రతి నాయకుడిని ఆప్యాయంగా పలకరించి ఆహ్వానించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ విచ్చేసి తమకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, పలువురు ప్రజాప్రతినిధుల హాజరవుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపు రెడ్డి బలరాం, గున్నం వినోద్ కుమార్, పీలుక లక్ష్మీ,భార్గవి, రాఘవేంద్ర రావు, గొల్లపల్లి కృష్ణ, మహిళా నాయకులు జాస్తి విజ యలక్ష్మి, వివిధ క్లస్టర్ల ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, వార్డు ఇన్చార్జిలు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు శాస్త్ర సాంకేతికతలను అంది పుచ్చుకోవాలి

### వివిఎస్ఎమ్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ మూర్తి



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని వి యస్ యమ్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ యమ్ యస్ యన్ మూర్తి అన్నారు. వి యస్ ఎమ్ కళాశాలలో సైన్సడే సందర్భంగా శుక్రవారం ఆరంభమైన ఫ్యూజన్ 2ని కె 26ను ప్రారంభించారు. రసాయన శాస్త్రం విభాగంలో భాగముగా ఆస్పరిన్ టాబ్లెట్ ను తయారు చేసి దాని యొక్క వినియోగాన్ని ప్రదర్శించారు . బోటనిలో భాగముగా సహజసిద్ధమైన కాస్మెటిక్స్ ను తయారు చేసిన విద్యార్థులను అభినందిస్తూ వర్తమానములో వీటికి ప్రాధాన్యత ఉందని, ఆ దిశగా విద్యార్థులు వినూత్న పరిశోధనలకు ప్రయత్నంచాలని, ఇందుకోసం కళాశాల యాజమాన్యం అన్ని రకాలైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమములో జూలోజి, బోటనీ, కెమిస్ట్రీ, కంప్యూటర్స్, మాథ్స్ విభాగాల నుండి దాదాపుగా 80కు పైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భముగా వివిధ పాఠశాల విద్యార్థులకు క్విజ్ వంటి వివిధ పోటీలను నిర్వహించి ప్రోత్సహక బహుమతులను అందజేస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డా.. అలీ అన్సారీ తెలియజేసారు. ఈ కార్యక్రమములో వివిధ విభాగాధిపతులు కె వి వి యస్ చౌదరి, కె వి వి ప్రకాష్, శ్రీదేవి,ఎ. వెంకట లక్ష్మి, వి. వి.దుర్గ, నాగజ్యోతి, చంద్రావతి, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శనివారం ఆలమూరు జనార్ధనుస్వామివారి ప్రత్యేక దర్శనం



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

నారద మహర్షి చేత ప్రతిష్టమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 28వ తేదీ శని వారం నాడు స్వామివారు గో ఘృత దీపాల మధ్య నయన మనోహరంగా దర్శనం ఇవ్వనున్నట్లు దేవస్థానం పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు తెలిపారు. శని వారం బ్రహ్మీ ముహూర్తంలో తొలి హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు ఆయా పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని పిలుపునిచ్చారు.

## రికార్డు స్థాయిలో కోనసీమ తిరుమల వాడపల్లి హుండీ ఆదాయం రూ.2.17కోట్లు

### రికార్డు స్థాయిలో ఆదాయం రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ కమీషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగిన హుండీల లెక్కింపు కార్యక్రమంలో రికార్డు స్థాయిలో రూ.2.17 కోట్ల ఆదాయం లభించింది. గత 35 రోజుల కాలానికి గాను ఈ మొత్తం లభించింది. ఇందులో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రధాన ఆలయం, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల ద్వారా రూ.1,58,00,536/- నగదు, అన్నప్రసాదం హుండీలద్వారా రూ.59,82,822ల నగదు లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అదేవిధంగా భక్తులు సమర్పించిన కానుకలుగా 42 గ్రాముల 400మిల్లీ గ్రాముల బంగారం, 1 కిలో 280 గ్రాముల వెండి, అలాగే 13 దేశాలకు చెందిన 73 విదేశీ కరెన్సీ నోట్లు హుండీలలో లభించాయని ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమానికి ఆలయ ధర్మకర్తలు సి హెచ్ రాంబాబు, సలాది నాగేశ్వరరావు, పి. భవాని, సి హెచ్. సత్యనారాయణ, ఎస్ సూర్య కుటుంబరావు, ఎమ్ త్రిమూర్తులు హాజరయ్యారు. పర్యవేక్షణాధికారులుగా మందపల్లి శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం అసిస్టెంటు కమీషనరు, కార్యనిర్వహణాధికారి (ఎఫ్ ఏ7 సీ) డి సురేశ్ బాబు, పలివెల గ్రూపు 2 దేవాలయాల ఈవో పి వి వి ఎస్ కామేశ్వరరావు, ఆత్రేయపురం గ్రూపు 3 దేవాలయాల ఈవో బి నరేంద్ర కుమార్ వ్యవహరించారు. హుండీ ఆదాయం లెక్కింపుకు కరూర్ వైశ్య బ్యాంక్, రావులపాలెం, కెనరా బ్యాంక్, రావులపాలెం వారు సహకారం అందించారు. అలాగే అర్చకస్వాములు, వేదపండితులు, గ్రామస్థులు, శ్రీవారి సేవకులు, పత్రికా ప్రతినిధులు, పోలీసులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు మాట్లాడుతూ ఈసారి రికార్డు స్థాయిలో రూ2.17 కోట్ల ఆదాయం లభించిందని హర్షం వ్యక్తం చేశారు. దేవస్థానం పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు మాట్లాడుతూ భక్తుల సహాయ, సహకారాలతో ఆలయంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## బొత్స సత్యనారాయణని పరామర్శించిన డాక్టర్ పినిపే శ్రీకాంత్

ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం



హైదరాబాద్ మాజీ మంత్రి, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అనారోగ్యంతో హైదరాబాద్ లోని సిటీ న్యూరో సెంటర్లో చేరారు. ఈ విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆస్పత్రికి వెళ్లి, బొత్స సత్య నారాయణని పరామర్శించారు. అనంతరం ఆయన కుమారుడు బొత్స సందీప్తో మాట్లా డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉం దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా శ్రీకాంత్ తెలియజేశారు.

# కోనసీమ తిరుమల వాడపల్లిలో శరవేగంగా అభివృద్ధి పనులు

- ఈసారి హుండీ ఆదాయం రూ.2.17కోట్లు
- పారదర్శకంగా ఆలయ అభివృద్ధి, నెలకోసారి ఆదాయం లెక్కలు
- గతంలో కన్నా భక్తులకు మెరుగైన సౌకర్యాలు దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



కోనసీమ తిరుమల వాడపల్లిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ ముదునూరి వెంకట రాజు అన్నారు. వెంకన్న హుండీ ఆదాయం రూ.2.17కోట్లు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ ఆదాయ, వ్యయాల లెక్కలన్నీ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటూ, నెలకోసారి ఆదాయ, వ్యయాల వివరాలు మీడియా సమావేశంలో తెలపాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సైతం ప్రజలకు, భక్తులకు అన్ని విషయాలు వివరించాలని తెలిపారన్నారు. ప్రస్తుతం దేవస్థానం వద్ద రూ.27కోట్ల రూపాయలు నిల్వ ఉన్నాయన్నారు. అందులో రూ.14.45 కోట్లు ఎఫ్డీఏల రూపంలో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనగా 2024 నాటికి బ్యాంకులో ఎఫ్డీఏల రూపంలో రూ.5కోట్లు మాత్రమే ఉన్నాయన్నారు. 23-9-24కి ఆ మొత్తం రూ.6.47కోట్లకు పెరిగిందన్నారు. నేటికి అంటే సుమారు ఏడాదిన్నరలోనే రూ. 27.82కోట్లకు పెరిగిందన్నారు. 2023-24 లో నెలవారీ ఆదాయం సైతం రూ.52,51, 290లుగా ఉండేదని, 2025-26కు వచ్చేసరికి రూ.1,87,33,329లకు పెరిగిందన్నారు. అంటే రమారమి రూ.1.20కోట్ల ఆదాయం పెరిగిందన్నారు. 2026 వ సంవత్సరంలో ఈనెలహుండీఆదాయం రూ. 2,17,83,350 లుగా వచ్చిందన్నారు. గతంలో కన్నా వారం వారీ ఆదాయాలు సైతం రెట్టింపు అయ్యాయన్నారు. 2023లో స్వామివారి కల్యాణానికి రూ.1.44కోట్లు ఖర్చుపెట్టారన్నారు. 2024లో రూ.1.20 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. 2025 లో రూ.75 లక్షలు మాత్రమే ఖర్చుచేశామన్నారు. అభివృద్ధి సైతం అప్పటికీ ఇప్పటికీ పోల్చి చూస్తే ఎంతో మార్పు కనిపిస్తుందన్నారు. కోనేరు పనులు పూర్తవుతున్నాయని, వకుళమాత అన్నదాన భవనకేంద్రం మార్చి నెలాఖరుకు పూర్తిచేసి భక్తులకు అందుబాటులో తెచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. రహదారి విస్తరణ పనులు సైతం త్వరలో మొదలవుతాయన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్ మంజూరు చేసిన రూ.7కోట్లతో ఏటిగట్టు రహదారి అభివృద్ధి సైతం జరుగుతుందన్నారు. మెర్లపాలెం నుంచి లొల్ల వరకూ ఎమ్మెల్యే సహకారంతో రహదారి అభివృద్ధి జరిగిందన్నారు. వాడపల్లి అనగానే ప్రసిద్ధి క్షేత్రం అని రెండు రాష్ట్రాల్లో వెలుగొందుతుందన్నారు ఎమ్మెల్యే బండారు వాడపల్లి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని, డిప్యూటి కమీషనర్ నల్లం సూర్య చక్రధర్రావు సైతం తోడ్పాటు అందిస్తున్నారన్నారు. పారదర్శకంగా అన్ని అంశాలు ప్రజల ముందు భక్తుల ముందు ఉంచాలనే మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న స్వామివారి కల్యాణం అద్భుతంగా నిర్వహిస్తామన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో స్వామివారి వైభవాన్ని ప్రచారం చేస్తున్న మీడియా మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## జనసేన సభ్యుత్వ నమోదుతో రూ. 5 లక్షల ప్రమాద బీమా

### కొత్తపేట నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనవాస్ సూచనలతో ముందడుగు



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

జనసేన ఉద్యమి సభ్యత్వ కార్యక్రమం ఈనెల 26 నుంచి ప్రారంభమైందని ఆ పార్టీ మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య తెలిపారు. ఆలమురు మండలం చొప్పెల్ల గ్రామంలో పార్టీ నియమించిన సాధక్ లు నాయకులతో శుక్రవారం సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్యహించారు. అనంతరం అయన మాట్లాడుతూ కొత్త తరం యువకులను నాయకులుగా తయారు చేయటానికి జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ సభ్యత్వ రుసుమును రూ.400 కు తగ్గించారని, సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పార్టీలో సభ్యులుగా చేర్చుకోవడంతో పాటు వాళ్ళ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ మహత్తర బీమా సౌకర్యం కల్పించడం పవన్ కళ్యాణ్ ముందు చూపుకు నిదర్శనమన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఎంపిక చేసిన సాధక్ లు, నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతారన్నారు. ఆసక్తిగల వారంతా వాలంటీర్లను సంప్రదించి సభ్యత్వ నమోదు చేయించుకోవాలని, ఈ అవకాశాన్ని మండలంలోని జనసేన అభిమానులు, జనసైనికులు, యువకులు, వీర మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూరపురెడ్డి సత్య కోరారు.

# ప్రజాభూమి

**అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6**

శనివారం 28 ఫిబ్రవరి 2025


## ధర్మవరంలో సీనియర్ పాత్రికేయుల ఆత్మీయ సన్మాన సభ

- సీనియర్ పాత్రికేయుల ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్న హరీష్ బాబు
- పాత్రికేయుల కృషి సమాజానికి వెలుగుదీపం - సభలో కొనియాడిన హరీష్

బాబుని|ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో హోమ్‌లో జాప్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయుల ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా సుదీర్ఘకాలంగా పాత్రికేయ రంగంలో సేవలందిస్తున్న సీనియర్ పత్రికా మిత్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... సమాజ హితం కోసం నిరంతరం ప్రజల గొంతుకగా నిలుస్తూ, నిజాయితీతో వార్తలను ప్రజలకు అందించే పాత్రికేయుల సేవలు అపూర్వమని అన్నారు. వార్తా ప్రపంచంలో తమదైన ముద్ర వేసుకుంటూ, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ 20 సంవత్సరాల పాటు పాత్రికేయ వృత్తిలో కొనసాగడం గొప్ప సాధన అని అభినందించారు. పాత్రికేయ వృత్తి సాధారణ ఉద్యోగం కాదని, అది సమాజానికి అద్దం పట్టే బాధ్యతాయుతమైన సేవ అని పేర్కొన్నారు. ఎండలు, వర్షాలు, రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తూ, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న వారి అంకితభావం ప్రశంసనీయం అని అన్నారు. అనేక సందర్భాల్లో ఒత్తిడులు, ప్రమాదాలు, వ్యక్తిగత ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల ప్రయోజనాల కోసం వెనకడుగు వేయకుండా నిజాన్ని వెలుగులోకి తీసుకురావడం పాత్రికేయుల మహత్తర లక్షణమని కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభంగా నిలవడానికి కారణం పాత్రికేయుల నిబద్ధత, కష్టపడి పనిచేసే తత్వమేనని చెప్పారు. సమాజ అభివృద్ధికి, ప్రజల అవగాహన పెంపొందించడానికి, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడానికి పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. సుదీర్ఘకాలంగా తమ వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తూ కొత్త తరానికి మార్గదర్శకులుగా నిలుస్తున్న సీనియర్ పాత్రికేయులు నిజంగా సమాజానికి గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా సన్మానిత పాత్రికేయులకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే తపనతో ప్రజల కోసం సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాప్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సచివాలయాల్లో మెరుగైన సేవలు అందించాలి

### -త్వరలో శాంతినగర్ లో అభివృద్ధి పనులు

### మున్సిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అందజేయడంతో పాటు మెరుగైన సేవలను అందించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ శాంతినగర్ లో ఆయన పర్యటించారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించిన ఆయన వివిధ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా వార్డు పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికీ అందేలా చూడాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్నారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పట్టణంలోని ప్రధాన రహదారుల వెడల్పు, నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలోనే ఈ ప్రాంతంలో కూడా అవసరమైన చోట్ల నూతన రహదారులు, మురుగు కాలువలు, వీధిదీపాల ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో హిందూపురం పట్టణాన్ని రాష్ట్రంలోని అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు వెంకటేష్, మున్సిపల్ ఏఈ రాజేంద్రప్రసాద్, నాయకులు రెహమాన్, బాబురెడ్డి, కురుబ మల్లికార్జున, రాజశేఖర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్టీ శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించిన రఘువీరారెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిఎస్టీ ట్రాన్స్ పోర్ట్ అధినేత శ్రీధర్ కుటుంబాన్ని సిడబ్ల్యుసి సభ్యులు, మాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి శుక్రవారం పరామర్శించారు. శ్రీధర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రఘువీరా శ్రీధర్ నివాసాన్ని చేరుకుని కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘువీరా మాట్లాడుతూ, ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు బీఎస్టీ బస్సులలో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించి ఉన్నతాభివృద్ధికి దోహదపడ్డారని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు కేటి శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ విద్యాసాగర్, అప్పిస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు తదితరులు ఉన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### -గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలి

### యు.టి.యు.సి జాతీయ కార్యదర్శి డిమాండ్




ప్రజాభూమి, హిందూపురం టౌన్

దేశవ్యాప్తంగా కార్మికుల హక్కులను కాలరాస్తూ బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ పూర్తిగా రద్దు చేయాలని యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(యు.టి.యు.సి) జాతీయ కార్యదర్శి ఆర్.ఎస్. డ్రాగర్, ఆర్ ఎస్ పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు డిమాండ్ చేశారు. హిందూపురం పట్టణంలోని మైనార్టీ కమ్యూనిటీ హాలు లో శుక్రవారం ఏ.శ్రీనివాసులు అధ్యక్షతన యుటీయుసి రాష్ట్ర మొదటి మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను కాలరాస్తాయని తీవ్రంగా విమర్శించారు. ఈ కోడ్స్ వల్ల కార్మికుల ఉద్యోగ భద్రత, కనీస వేతనం, యూనియన్ హక్కులు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ పేదలకు జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి యాక్ట్ (గ్రామీణ ఉపాధి హామీ పథకం)ను బలోపేతం చేసి కొనసాగించాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పనిదినాలను పెంచాలని, కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేయాల్సిన పనులను పిపిపి పద్దుతులలో ప్రైవేట్ వ్యక్తులకు కట్టపెట్టడం జరుగుతోందన్నారు. దీనివల్ల కార్మికుల పని గంటలు పెరిగి అనారోగ్యానికి కారణంగా అవుతున్నారని మండిపడ్డారు. కార్మికుల హక్కులను కాలరాస్తే దేశవ్యాప్తంగా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. కార్మికుల ఐక్యతే హక్కుల రక్షణకు మార్గమని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో రాష్ట్ర నాయకులు ఆనంద్, సుబ్బరాయుడు, అయ్యన్న, మంజుల నరేంద్ర, అయ్యస్వామిలతో పాటు వివిధ జిల్లాలకు చెందిన కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఐ.ఏ.ఎస్

### నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలి



ప్రజా భూమి, ధర్మవరం

జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24-7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా.... శుక్రవరం ధర్మవరం పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్‌ఛార్జ్ ఆర్డీవో రామసుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## త్రీటౌన్ కానిస్టేబుల్ నశిరుద్దీన్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

### ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

### జిల్లా ఎస్పీ ఆదేశాలతో అంత్యక్రియలకు రూ . 2 లక్షల ఆర్థిక సాయం అందజేత



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం త్రీటౌన్ కానిస్టేబుల్ నసీరుద్దీన్ మృతదేహానికి ఈరోజు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఇతను 2009 సంవత్సరంలో కానిస్టేబుల్ గా చేరారు. ప్రస్తుతం స్థానిక త్రీటౌన్ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నాడు. ఇతనికి హఠాత్తుగా గుండె నొప్పి వచ్చింది. గమనించి ఆసుపత్రికి తరలించే లోపు చనిపోయాడు. స్థానిక రాజీవ్ కాలనీకి చెందిన నసీరుద్దీన్ మృతదేహానికి ఈరోజు ప్రభుత్వ లాంఛనాలతో స్థానిక హెచ్చెల్సీ కాలనీ సమీపంలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు ముగించారు. మృతుడికి భార్య సల్మా, కొడుకు , కూతురు ఉన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, త్రీటౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ , ఆర్ ఐ లు పవన్ కుమార్, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్, బ్యాచిమేట్స్, మృతుని బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### గురుకుల బాలికల హాస్టళ్లను తనిఖీ చేసిన ఎస్సీ కమిషన్ సభ్యురాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకులాల్లో విలువలతో కూడిన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు ఎన్.టి. రామాంజినమ్మ సూచించారు. శుక్రవారం హిందూపురం పట్టణంలో డాక్టర్ అంబేద్కర్ గురుకుల బాలికల హాస్టల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గురుకుల బాలిక హాస్టల్ సందర్శించి వంటగది, స్టోర్ రూమ్ పరిశీలించారు. వంట గదిలో వండిన అన్నం, సాంబార్, మజ్జిగ, రసం క్షుణ్ణంగా పరిశీలించి రుచి చూశారు. అదే విధంగా బాలికల మధ్యలో కూర్చొని భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజన వసతి కల్పిస్తున్నారా, రుచికరమైన ఆహారం అందిస్తున్నారా తదితర విషయాలపై విద్యార్థినిలతో అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలు, స్నానపు గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యంపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా బాలికలకు మంచి విద్యతోపాటు నాణ్యమైన ఆహారం అందించి వారి ఆరోగ్యానికి, సహకరించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలతో పాటు హాస్టల్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## పరిపాలనా న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

### -పోస్టుల భర్తీ, నూతన భవన నిర్మాణాలకు వినతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ భానుమతిని శుక్రవారం విజయవాడలో హిందూపురం బార్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. హిందూపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్ప ఆధ్వర్యంలో మాజీ ప్రభుత్వ అశ్వర్థ నారాయణ, న్యాయవాదులు ఇందాద్, శివశంకర్, కృష్ణమూర్తి, రవిచంద్రలు కలిసి సమస్యలను విన్నవించారు. ప్రధానంగా హిందూపురం జూనియర్ సివిల్ న్యాయస్థానానికి గత ఏడాదిన్నర కాలంగా న్యాయమూర్తి లేకపోవడంతో అటు కక్షిదారులు ఇటు న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే న్యాయమూర్తిని నియమించాలని విన్నవించినట్లు తెలిపారు. అలాగే హిందూపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి, ప్రత్యేక న్యాయస్థానం, రెండవ తరగతి న్యాయస్థానాలు పశువుల ఆసుపత్రిలో భవన సముదాయంలో నిర్వహించడం జరుగుతోందని, దీనివల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు పేర్కొన్నట్టు చెప్పారు. పాత కోర్టులో ఉన్న పాత పాత భవన సముదాయాలను తొలగించాలని, అదే స్థానంలో నూతన భవన సముదాయ నిర్మాణానికి సహకరించాలని కోరినట్లు



తెలిపారు. ఇందుకు పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ భానుమతి స్పందిస్తూ ఏప్రిల్ లో జరిగే సాధారణ బదలీల్లో హిందూపురంకు జూనియర్ సివిల్ జడ్జిని నియమించడం జరుగుతుందని పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే పాత న్యాయస్థాన సముదాయంలో శిథిలావస్థలో ఉన్న భవన సముదాయాలను వెంటనే తొలగించాలని సంబంధిత రిజిస్టార్ ను పిలిచి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. నెల రోజుల్లో పాత భవన సముదాయాలను పూర్తి గా తొలగించి తదుపరి కొత్త కోర్టు నిర్మాణాలు ప్రారంభిచేలా ఆదేశించినట్లు తెలిపారు. తదనంతరం జస్టిస్ రఘునందన్ రావు ను కలిసి హిందూపురం న్యాయస్థానాలకు నూతన భవనాలు మంజూరు చేయాలని విన్నవించగా న్యాయమూర్తి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు వచ్చిన వెంటనే హిందూపురంలో నూతన భవన నిర్మాణాలు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్ప వివరించారు.

## గుండె జబ్బు ఉపాధ్యాయులకు పది పరీక్ష విధులా !?

### పరీక్ష విధుల కేటాయింపులోని అసంబద్ధాలను సరి చేయండి : ఎస్ టి యు



ప్రజా భూమి ఎన్ పి కుంట

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం కేటాయించిన చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ల గా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వాళ్లను నియమించారని వారిని విధుల నుండి మినహాయించాలని జిల్లా విద్యాశాఖధికారి కిష్టప్పకు ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ రెడ్డి , గోపాల్ నాయక్ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి పరీక్షల విధులు కేటాయింపులో కేంద్రీకృత విధానాన్ని తీసుకొచ్చి జిల్లా స్థాయిలో పరీక్షల విధుల కేటాయింపుకు చరమగీతం పడుతూ రాష్ట్రస్థాయి నుండి పరీక్ష విధుల కేటాయించి ఉత్తర్వులు కేటాయించడం ద్వారా చాలామంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు విధుల కేటాయింపు జరిగిందని తెలిపారు. తాము అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని సంబంధిత సర్టిఫికెట్లను జతపరిచి తమకు మినహాయింపు ఇవ్వాలని కోరినా సమయానికి సర్టిఫికెట్లు ఇవ్వలేదన్న కారణం చూపుతూ వారికి పరీక్ష విధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. కుటుంబ సభ్యులు వివిధ రకాల వ్యాధులతో డాక్టర్ పర్యవేక్షణలో ఉన్న ఉపాధ్యాయులను ప్రత్యేక పరిస్థితుల కింద పరిగణించి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఎనిమిది కిలోమీటర్ల దూరం పైబడి విధులు కేటాయించిన ఉపాధ్యాయులకు టీఏ,డీఏ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఒక పాఠశాలలో ఎక్కువ మంది డ్యూటీ కేటాయించి ఉంటే ఆయా పాఠశాలలలో బోధనకు ఆటంకం కలగకుండా వాటిని పరిశీలించి మార్పు చేయాలని తెలిపారు. సీనియారిటీ ప్రాతిపదికన చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ విధుల కేటాయింపు జరగాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల నుండి వచ్చిన వినతులను పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల అధ్యక్షులు శివయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ కాలువ వల్ల తీవ్ర ఇబ్బందులు

### ఫీల్డ్ స్థాయిలో పరిశీలించిన హరీష్ బాబు

**కాలువ చుట్టూ గ్రావెల్, పైకప్పుల ఏర్పాటు త్వరగా చేయాలని అధికారులను కోరిన హరీష్ బాబు-**

**ప్రజా సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన- త్వరలో పూర్తి కానున్న పనులు**



ప్రజా భూమి, ధర్మవరం


ధర్మవరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో, పట్టణంలోని 28వ వార్డు ఏల్-3 కాలనీలో నూతనంగా నిర్మించిన డ్రైనేజ్ కాలువపై స్థానిక ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలపై వెంటనే స్పందన లభించింది. ఏల్-3 కాలనీలో నిర్మించిన డ్రైనేజ్ కాలువకు పైకప్పులు వేయకపోవడం, అలాగే కాలువ చుట్టూ గ్రావెల్ పరచకపోవడం వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు తమ ఇళ్లకు వెళ్లేందుకు కాలువను దాటడం కష్టంగా మారి తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులుఫిర్యాదు చేశారు. ఈ సమస్యపై వచ్చిన వినతులను మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం అత్యంత ప్రాముఖ్యతతో పరిగణనలోకి తీసుకుంది. ఈ నేపథ్యంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా స్పందించి, శుక్రవారం ధర్మవరం మున్సిపల్ డీ.ఈ వీరేష్‌తో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు. కాలువ నిర్మాణం కారణంగా ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని ప్రత్యక్షంగా గమనించి, సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. ఈ డ్రైనేజ్ కాలువపై భద్రతతో కూడిన పైకప్పులు ఏర్పాటు చేయడం మరియు కాలువ చుట్టూ గ్రావెల్ పరచడం వంటి పనులను అత్యవసర ప్రాధాన్యతతో చేపట్టి రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజల భద్రత మరియు సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని పేర్కొంటూ, ప్రజలు ఎదుర్కొనే చిన్న సమస్యలకైనా వెంటనే స్పందించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, స్థానిక ప్రజల భద్రత, సౌకర్యం కోసం తక్షణ చర్యలు కొనసాగుతాయని హరీష్ బాబు తెలిపారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణోత్సవం



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని నందిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నందీశ్వరాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా చివరి రోజు ప్రతిష్టాచార్యులు కనుమళ్ళ సత్యనారాయణ శర్మ మరియు వారి అర్చక బృందం నేతృత్వంలో శివపార్వతుల కల్యాణోత్సవం తాలమేలాల నడుమ అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా నిర్వహించామని తెలిపారు. అశేష జనాల నడుమ వేద మంత్రోచ్చారణతో కల్యాణోత్సవం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మాంగల్యధారణ, తలంబ్రాలు, హారతి మంత్రోచ్చారణలతో నిర్వహించారు. చివరగా స్వామివారికి నీరాజనం సమర్పించి భక్తులకు ప్రసాదాలు



అందజేశారు. బ్రహ్మంగారిమఠం పీఠాధిపతి శ్రీ గిరిజానంద స్వామి వారు ఆలయంలో నందీశ్వరుని దర్శించుకుని హారతి అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వేంపల్లి మండలం తహసిల్దార్ హరినాథ్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత బ్రహ్మ శ్రీ డా.ఎల్వీ.గంగాధర శాస్త్రి చే గీత గాన, ప్రవచనాలు నిర్వహించారు. అనంతరం భక్తులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారని వారు తెలిపారు.

# ప్రజాభూమి



## 12వ పిఆర్సి ఇంకెప్పుడు ఇంటీరియర్ రిలీఫ్ ఫండ్ 30పర్సెంట్ ఇవ్వాలి



ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య

రాయచోటిపాత తాలూకా కేంద్రాల వద్ద ఈరోజు ధర్నా కార్యక్రమం ఏపీటీఎఫ్ అన్నమయ్య జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జానం మధు మరియు అబ్బవరం హరిబాబు ఉపాధ్యాయ మండల ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీ బృందంనిరాయచోటి తహసిల్దార్ వినతి పత్రం అందజేశారు .ఈ నిసందర్భంగా ఏపీటీఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జానం మధుసూదన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యల అపరిష్కృతంగానే ఉన్నాయి .ప్రభుత్వాలు మారిన మన సమస్యలు తీరడం లేదు, ఐదు సంవత్సరాలకు ఒకసారి వేయవలసిన వేతన వ్యవస్థీకరణ (పిఆర్సి) కరువు బత్యం, ఎపిజిఎల్ఐ ,ప్రావిడెంట్ ఫండ్, ఉద్యోగ విరమణ అనంతరం రావలసిన సౌలభ్యాలు, సంపాదిత సెలవులు, సరెండర్ లీవులు ,ఏవి సకాలంలో చెల్లించడం లేదు .2023 జులై ఒకటో తేదీ నుండి 12వ పిఆర్సి అమల్లోకి రావాల్సి ఉంది, ఇంకా 11వ పిఆర్సి బకాయిలు చెల్లించలేదు, 12వ పిఆర్సి చైర్మన్ నియమించలేదు. నాలుగు డిఏ వాయిదాలు మంజూరు కావాలి, మరోవైపు ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ రాను రాను పతనమవుతున్నది. 117 జీవో రద్దు చేసి ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠశాల పెట్టడం ద్వారా విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నది తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్క విద్యార్థికి 15000 చెల్లించడంవలన ప్రైవేట్ పాఠశాల వైపు మరలుతున్నారు. సమగ్ర శిక్ష ద్వారా ప్రైవేట్ పాఠశాల 25 శాతం పేద విద్యార్థులను చేర్చే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఇవి ప్రభుత్వ పాఠశాల గుడ్డలు పెట్టు లాంటివి. వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్న పాఠశాలలో సబ్జెక్టు టీచర్లకు కొరత ఉన్నప్పటికీ ,నెల ,నెల పదోన్నతులు నిలిపివేయడం వలన ఆ ఖాళీలు భర్తీ కావడం లేదు. సబ్జెక్టు టీచర్ పోస్టులు ఖాళీ అయిన వెంటనే భర్తీ చేయకపోతే నాణ్యతవైన విద్య ఎలా వస్తుంది అని ప్రశ్నించారు అన్నమయ్య జిల్లా ప్రధాన సెక్రటరీ అబ్బవరం హరిబాబు మాట్లాడుతూ టేట్టు నుండి మినహాయింపులపై పార్లమెంట్ ఉభయ సభలో మాట్లాడాలని కోరుతూ, పార్లమెంట్ సభ్యులకు మెమొరండం సమర్పణ ఫిబ్రవరి 23 నుండి 28 తేదీల మధ్య ఇవ్వాలని, రాష్ట్రస్థాయి విద్యారంగ ఆర్థిక సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ పాత తాలూకా కేంద్రాల వద్ద ధర్నా కార్యక్రమాన్ని ఫిబ్రవరి 26 తలపెట్టాము అని తెలియజేశారు. టెట్ నుండి మినహాయింపు కోరుతూ చలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా 2026 మార్చి 10వ తేదీకి ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాష్ట్ర పిలుపుమేరకు అందరూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూడా విరివిగా పాల్గొని ఉపాధ్యాయ సమస్యలు గల్లీ టు ఢిల్లీ వరకు తెలియజేయాలని చెప్పారు. ఉపాధ్యాయ సమస్యలు విద్యారంగపరంగా పిఎస్ హెచ్ఎం పోస్టు ఎస్ జి టి పదోన్నతులు భర్తీ చేయాలి . ఉపాధ్యాయ పోస్టులన ఏకో పదే పాఠశాలలో రెండవ పోస్ట్ మంజూరు చేయాలి. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి పాఠశాలకు హెడ్మాస్టర్ పీడీ పోస్టులు మంజూరు చేయాలి అని తెలియజేశారు. ఆర్థిక సమస్యలపరంగా 12వ పిఆర్సి కమిషన్ నియమించి 30 మధ్యంతర భృతిని 11వ పిఆర్సి బకాయిలను అందిస్తూ, సిపిఎస్ విధానాన్ని రద్దు మొదలగు కార్యక్రమంలో వెంటనే ప్రభుత్వం చేపట్టాలని తెలియజేశారు. నేడు జరుగుతున్న ఎంఈఓ ప్రమోషన్లలో ఎంఈఓ 12 జాబ్ చార్ట్ బాధ్యతలు సమానంగా ఉండాలని ,2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులకు జిహెచ్ఎస్ వర్తింపజేయాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యలను పరిష్కరించాలి మున్సిపల్ పాఠశాల ప్రవేశం మున్సిపల్ ఉపాధ్యాయులు గా నియమించాలి కేజీబీవీలో పనిచేస్తున్న వారికి ఎంటీఎస్ వర్తింప చేయాలి వారి రేగులరైజ్డ్ చేయాలి, పిఎఫ్ లోన్లు ఫైనల్ పేమెంట్ ఏపీజీఎల్ఐ పేమెంట్లు చెల్లింపులు జరుగుతున్న జాప్యాన్ని నివారించి వెంటనే చెల్లించాలి. జీవో ఎంఎస్ 3 పునరుద్ధించాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి పాల్గొన్న గిరిబాబు మహమ్మద్ అలీ మనోహర్ బీలు నాయక్ వెంకటసుబ్బయ్య, శంభు ప్రసాద పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల వినియోగంపై డ్రోన్లతో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి

- జిల్లాలో కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని వినియోగించకుండా చర్యలు చేపట్టాలి....
- ఎన్జీవోల సమన్వయంతో డి-అడిక్షన్ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి....
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య

మ్యాదకద్ర వ్యాధి వినియోగంపై డ్రోన్లతో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, మాదకద్రవ్యాల వినియోగంపై జీరో టోలరెన్స్‌తో కలిపి కఠిన చర్యలు చేపట్టాలని జిల్లాలో కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని వినియోగించకుండా చర్యలు చేపట్టాలని ఎన్జీవోల సమన్వయంతో డిఎడిక్షన్ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం మదనపల్లి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ తో కలిసి పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య, ఎక్సైజ్, తదితర అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.నిఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాదకద్రగాలపై జిల్లాలో చేపడుతున్న వివిధ అవగాహన కార్యక్రమాలను, డ్రోన్లను వినియోగించుకొని చేపట్టిన కార్యక్రమాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. అన్నమయ్య జిల్లాలోని పాఠశాలలు కళాశాలలలో మాదకద్రకాలపై సుమారు 600కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని 3ని రన్ లాంటి కార్యక్రమాలు నిర్వహించామని వీటిని గ్రామాల స్థాయిలో కూడా నిర్వహిస్తున్నామన్నారు. 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదులు చేయవచ్చన్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మదనపల్లిలో వ్యసన విముక్తి కేంద్రం ఏర్పాటు చేయడం అవసరం ఉందని జిల్లా కలెక్టర్కు వివరించగా దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అధికారులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. డ్రోన్లను వినియోగించుకొని మాదకద్రవ్యాలను వాడే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. శిక్షణ పొందిన కుక్కలను వినియోగించుకొని బస్సు స్టేషన్స్ వంటి ప్రాంతాలలో గంజాయిని వాడే వారిని మరియు రవాణా చేసే వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమం ద్వారా పాఠశాలలు మరియు కళాశాలల వద్ద మాదకద్రవ్యాల వినియోగాన్ని రూపుమాపేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. ఇటీవల ఒక పాఠశాల వద్ద కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని అమ్ముతుండగా పోలీసులు గుర్తించారని తమిళనాడు ప్రభుత్వం ఇటీవలే కూల్ లిప్ ను నిషేధించిందని జిల్లా ఎస్పీ కలెక్టర్కు వివరించగా అన్ని పాఠశాలలు మరియు విద్యాసంస్థలలో కూల్ లిప్ నికోటిన్ పదార్థాన్ని నిషేధించే విధంగా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ఈగల్ వ్యవస్థ వజ్రప్రహార అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలన పై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. నినిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఇటీవలే ముఖ్యమంత్రివర్యులతో సమావేశంలో మాదకద్రగాల నిర్మూలన గురించి చర్చించడం జరిగిందని మాదకద్రవ్యాల పై జీరో టోలరెన్స్ ఉండాలని ముఖ్యమంత్రివర్యులు సూచించినట్లుగా పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో డి అడిక్షన్ కేంద్రం ఏర్పాటు అయ్యేం తవరకు జిల్లాలోని ఎన్జీవో లతో మాట్లాడి డి-అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు చేయాలని, మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని కౌన్సిలింగ్ అనంతరం తమ ఇంటికి పంపిన తర్వాత వారిపై దృష్టి పెట్టి మళ్లీ బానిసలు కాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీనికి అనుగుణంగా పోలీస్ రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎస్ హెచ్ ఓ లు ఈగల్ క్లబ్ సభ్యులతో సమన్వయం చేసుకొని మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలన్నారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం పై గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## మాకు న్యాయం జరిగేనా- మా బంగారు సొత్తు దక్కేనా

### బాధితుల బాధల కన్నా- అక్రమ ఆదాయ మార్గాలే మినినిమ్మొన్న ఆరోగ్యశాఖ, నిన్న రెవెన్యూ శాఖ, నేడు పోలీస్ శాఖ అధికారుల చేతివాటంతో ఉన్నతాధికారుల అయోమయం



ప్రజాభూమి, పులివెందుల

మాకు న్యాయం జరిగే న మేం పోగొట్టుకున్న బంగారు సొత్తు మాకు దక్కేనా,బాధితులకు అండగా నిలిచి వారి సమస్యలు తీర్చే చర్యల కన్నా అక్రమ ఆదాయాలే మిన్నగా అధికారులు పనిచేస్తున్నారని, వైద్యశాఖ, రెవెన్యూ శాఖ అదే విధంగా పోలీస్ శాఖలో కూడా లంచగొండి సిబ్బంది తయారు కావడం పట్ల ఉన్నతాధికారులు అయోమయంలో పడగా బాధిత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే బాధితుల కు అండగా నిలిచి పోలీస్ స్టేషన్ కు వచ్చేవారి నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార భావంతో పనిచేయాల్సిన పోలీసులు లంచాల మత్తులో బాధ్యతలను మరచి ముక్కు పిండి మరీ లంచాలు వసూలు చేస్తుండడం పట్ల బాధిత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైయస్సార్ జిల్లాలో అవినీతి పోలీసులను అవినీతి నిరోధక శాఖ పక్కా ప్రణాళిక ప్రకారం అదుపులోకి తీసుకోగా, సింహాద్రిపురం గ్రామ పరిధిలో బాధితురాలు రంగనాయకమ్మ మెడలో గొలుసు దొంగతనం కేసులో కేసును చేదించడం చేతకాక మరొకరిని కేసులో ఇరికిం చేందుకు భయపెట్టి లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఫిర్యాదు మేరకు పులివెందుల రూరల్ సర్కిల్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకట రమణ,సింహాద్రిన సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ బాధితుల నుంచి లక్షన్నర లంచం తీసుకుంటుండ గా కడప ఏసీబీ డీఎస్పీ సీతారామరావు బృందం అవినీతి అధికారులను అదుపులోనికి తీసుకుని విచారణ కొనసాగించారు దీనంతటికీ కారణం ఇటీవల కాలంలో పులివెందుల, సింహాద్రిపురం మండలాల్లో వరుస గొలుసు దొంగతనాలు చోటుచేసుకున్న క్రమంలో వివిధ పద్ధతులలో కేసుల ఇన్వెస్టిగేషన్లో భాగంగా నిందితులను పట్టుకునే అవకాశం ఉన్నప్పటికీ మధ్యవర్తులను తప్పించేందుకు అధిక మొత్తంలో లంచాలు ఆశించి అవినీతి అధికారులకు చిక్కడం పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆవేశం వ్యక్తం చేస్తున్నారు.

## వెటర్నరీ మెడిసిన్ యూనిట్, కేవీకేలను సందర్శించిన జెడ్.పి.హెచ్.యస్ 11వ బెటాలియన్ విద్యార్థులు




ప్రజాభూమి, సిద్దవటం:

జెడ్ పి హెచ్ యస్ 11వ బెటాలియన్ వి.యం శ్రీ పాఠశాల విద్యార్థులు శుక్రవారం ప్రీ-వొకేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా ఊటుకూరులోని పలు పరిశోధనా కేంద్రాలను సందర్శించారు. ఒకేషనల్ టీచర్లు, ఉపాధ్యాయుల నేతృత్వంలో విద్యార్థులు ముందుగా ఆక్షన్వెంట్ వెటర్నరీ మెడిసిన్ ప్రొడక్షన్ యూనిట్‌కు వెళ్లారు. అక్కడ జంతువులకు తయారు చేసే మందులు, స్టెరిలైజేషన్ ప్రక్రియపై అవగాహన పెంచుకున్నారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలోని ప్రయోగశాలను సందర్శించి భూసార పరీక్షలు, మట్టి నమూనాలు, వివిధ రకాల ఆహార పంటల వంగడాలను పరిశీలించారు. ఈ పర్యటన విద్యార్థులకు విజ్ఞానంతో పాటు వినోదాన్ని కూడా అందించిందని పాఠశాల వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో కడప జిల్లా జి.సి.డి.ఓ శ్రీమతి దార్ల రూత్ ఆరోగ్య మేరీ, జిల్లా కోఆర్డినేటర్ ఆర్. సునీల్ కుమార్, ప్రధానోపాధ్యాయులు పోతులూరయ్య, ఉపాధ్యాయులు జి. సమీర్ బాషా, కె. నరసింహులు, జి. సుమతి, ఎం. చంద్రశేఖర్, ఒకేషనల్ టీచర్లు జె.వి. హేమంత్, ఎస్. మోలాలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర ప్రసవాలపై అధికారులకు శిక్షణ -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు



ప్రజా భూమి, కడప సిటీ :

శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు హైరిస్క్ గర్భిణీల ట్రాకిం గ్,మేనేజ్మెంట్ పై మెడికల్ ఆ ఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరిగి నది. ఈ శిక్షణలో భాగంగా గ తంలో సిజరిన్ సెక్షన్ జరిగిన గర్భవతులు,గుండె వ్యాధులు ఉన్న గర్భిణీలు,క్షయ వ్యాధిఉ న్న గర్భిణీలు, హెచ్ఐవి ఉన్నగ ర్భిణీలు,భ్రూణ కదలికలు తగ్గి న గర్భిణీలు,క్షయ వ్యాధి ఉన్ గర్భిణీలు,హెపటైటిస్ బి పాజి టివ్ ఉన్న గర్భిణీలు, మూత్ర పిండ వ్యాధులు ఉన్న గర్భిణీ లు,కాటికో స్టెరాయిడ్స్ వాడ కానికి వ్యతిరేక సూచనలు, మాతృ మరణాలు జరగకుం డా చూడాలని ఈ అంశాలపై పీహెచ్సీ వైద్యాధికారులకు ప్రీ టెస్ట్ కండక్ట్ చేయడం, శిక్షణ అనంతరం పోస్ట్ టెస్ట్ కండక్ట్ చేయడం జరిగినది.ఈ ప్రోగ్రాం లో హైరిస్క్ గర్భిణీ క్షులకు బె టర్ సర్వీసెస్ అందించాలని ఆయన కోరడమైనది. ఈ కానిక్రమంలో జిల్లా ఇమ్యు నైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఉమా మ హేశ్వర కుమార్, ఆర్ బి ఎస్ కే.,ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ అరిఫుల్ల,క్ష్మ వ్యాధి నిపుణురా లు డాక్టర్ నీలిమ,హార్మోన్ స్పెషలిస్ట్ డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ శరణ్య రెడ్డి,ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య ధికారులు వైద్య సిబ్బంది పా ల్గొన్నారు.

## స్వచ్ఛతా పక్షోత్సవాలు



ప్రజాభూమి, పులివెందుల

స్వచ్ఛత పక్షోత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 27న యూ సి ఐ ఎల్ , తుమ్మలపల్లి చుట్టుపక్కల ఉన్న విద్యాలయాల్లో (ప్లాస్టిక్ వద్దు - పర్యావరణం ముద్దు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలను వివరించి, ప్రతి విద్యార్థికి స్టీల్ వాటర్ బాటిళ్లను పంచారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో స్వచ్ఛత - పరిశుభ్రత గురించి వివరిస్తూ, ప్రతి అంగన్వాడీ కేంద్రానికి, పాఠశాలకి స్వచ్ఛత కిట్లు పంపిణీ చేశారు.యుసిఐఎల్ జిఎం సుమన్ సర్కార్ అదేశాలతో రాజు.ఇ.చీఫ్ సూపరింటెం డెంట్ (మెకానికల్), మునీర్ అహ్మద్ - సూపరింటెం డెంట్ (ఎలక్ట్రికల్),ఎన్. వి. రాజేష్ - సూపరింటెం డెంట్ (మెకానికల్), గణేష్ శంకర్ - అడిషనల్ సూపరింటెండెంట్ (ఎలక్ట్రికల్), బి. తారకేశ్వర రావు - డిప్యూటీ మేనేజర్ (పర్సనల్), ఓ. వాసు దేవా రెడ్డి జి ఎఫ్ ఎమ్ (మైన్స్), జి. కిషోర్ - హెల్పేర్-బి, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యు సి ఐ ఎల్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాధవరంలో మహిళలకు స్కూల్ బ్యాగుల తయారీలో ఉచిత శిక్షణ ప్రారంభం



ప్రజాభూమి, సిద్ధవటం:

మండలంలోని మాధవరం-1 పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళల ఆర్థిక స్వయంశక్తి కోసం కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు 14 రోజుల పాటు ఉచితంగా స్కూల్ బ్యాగుల తయారీ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి పొంది, తమ కాళ్లపై తాము నిలబడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మొత్తం 26 మంది మహిళలను ఒక బ్యాచ్‌గా ఎంపిక చేసి, వారికి స్కూల్ బ్యాగుల తయారీలో మెళకువలు నేర్పించనున్నట్లు తెలిపారు. మార్చి 12వ తేదీ వరకు జరిగే ఈ శిబిరంలో పాల్గొనే అభ్యర్థులకు మధ్యాహ్నం భోజన సౌకర్యాన్ని కూడా కల్పించామన్నారు. మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం పెంపొందించుకోవాలని, తద్వారా సొంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టైలరింగ్ శిక్షకురాలు సుమలత మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కడప మానసా దేవి అమ్మవారికి 2 లక్షల విలువైన వెండి తొడుగులు సమర్పణ



ప్రజాభూమి, సిద్దవటం:

కడప-చెన్నై జాతీయ రహదారిలోని భాకరాపేట సమీపంలో కొలువై ఉన్న శ్రీ మానసా దేవి అమ్మవారికి కడప నగరానికి చెందిన భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో వెండి తొడుగులను సమర్పించారు. శుక్రవారం నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో శ్రీ సాయి లక్ష్మి లేడీస్ కార్నర్ అధినేత నారాయణ రవికుమార్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య మాట్లాడుతూ.. అమ్మవారి ప్రతిష్టా దినోత్సవం సందర్భంగా నారాయణ రవికుమార్ కుటుంబ సభ్యులు తమ మొక్కు తీర్చుకున్నారని తెలిపారు. సుమారు 2 లక్షల రూపాయల విలువైన వెండి తొడుగులను అమ్మవారికి అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.నిభక్తుడు నారాయణ రవికుమార్ మాట్లాడుతూ.. గతంలో అమ్మవారిని దర్శించుకున్న సమయంలో కలిగిన సంకల్పం మేరకు, నేడు కుటుంబ సమేతంగా అమ్మవారికి వెండి తొడుగులు సమర్పించే భాగ్యం కలిగిందన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించి, విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. మానసా దేవిని దర్శించుకుని పూజలు చేస్తే వ్యాపార, ఉద్యోగ మరియు కుటుంబ సమస్యలు తొలగిపోయి శుభం కలుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వీరయ్యతో పాటు పెద్ద సంఖ్యలో అమ్మవారి భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వం కార్యకర్తలకు భరోసా



ప్రజాభూమి,సిద్ధవటం:

దేశంలో ఏ పార్టీ ఇవ్వని విధంగా జనసేన పార్టీ తన క్రియాశీలక సభ్యులకు భారీ బీమా భరోసా కల్పిస్తోందని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య పేర్కొన్నారు. శుక్రవారం సిద్ధవటం మండలం ఉప్పరపల్లిలో ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదవశాత్తు సభ్యులు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 5 లక్షలు, గాయపడితే తక్షణ సాయంగా రూ. 50 వేలు అందుతాయని వివరించారు. సామాజిక న్యాయం, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు యువత, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పరీక్షల ముందు ప్రోత్సాహం: పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్ల పంపిణీ

### - మెరుగైన ఫలితాలకు నగదు బహుమతి ప్రకట!

ప్రజా భూమి తొండూరు :

తొండూరు మండలంలోని మల్లెల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న 16 మంది విద్యార్థులకు పరీక్షల సన్నాహకంగా పెన్నులు మరియు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి బావమరిది శంకర్ రెడ్డి హాజరయ్యారు.నిఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు బొజ్జ మైసూరా రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, హెడ్మాస్టర్ కోనేటి సుధాకర్, తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రాఘవ పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందిస్తూ వారు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.నివిద్యార్థులకు “ఆల్ ది బెస్ట్” తెలియజేస్తూ, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
శనివారం 28 ఫిబ్రవరి 2025

# స్విమ్స్ కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## ● రిలే నిరాహారదీక్షలలో ప్రారంభంలో సీఐటీయూ నేతల డిమాండ్ ● టీటీడీ ఈఓ జోక్యం చేసుకుని న్యాయం చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి



తిరుపతిలోని స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం ముందు నేడు స్విమ్స్ కార్మికులు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి పూలమాల వేసి ప్రారంభించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. స్విమ్స్‌లో పనిచేస్తున్న సుమారు 800 మంది కార్మికుల న్యాయమైన సమస్యలను సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచడం సరికాదని, అధికారులిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీటీడీ ఈఓ ముద్దాడ రవిచంద్ర న్యాయం చేయాలని కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ



పరిష్కారం చూపలేదన్నారు. గత సంవత్సరం జూన్ నెలలో ఆందోళనలు నిర్వహించిన సందర్భంలో మూడు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చి తొమ్మిది నెలలు పూర్తయినా అమలు చేయలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే కార్మికులు మరోమారు రిలే నిరాహార దీక్షలకు దిగాల్సి వచ్చిందన్నారు. కందారపు మురళి మాట్లాడుతూ, "కార్మికులు ఏళ్ల తరబడి అధికారులను కలిసి చర్చలు జరిపినా ఫలితం లేకపోవడం బాధాకరం. మూడు నెలల గడువు కోరిన అధికారులు తొమ్మిది నెలలు గడిచినా హామీల అమలులో ముందడుగు వేయలేదన్నారు. పేద కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేయడానికి కార్యాలయ ప్రాంగణంలో అవకాశం లేకుండా భారీ వాహనాలు, అంబులెన్స్‌లు, బస్సులు, కార్లు నిలిపి నిర్బంధ వాతావరణం సృష్టించడం తగదన్నారు. కష్టపడి పనిచేసే కార్మికులు కూర్చొని తమ గళం వినిపించుకునే హక్కును హరించడం అన్యాయమని తెలిపారు.నినికార్మికులు చేయని తప్పులకు వార్డుబాయ్‌లుగా పనిచేస్తున్న వారిని శానిటేషన్ వర్కర్లుగా చూపించి వేతనాలు పెరగకుండా చేయడం, కార్పొరేషన్ ద్వారా అందాల్సిన సౌకర్యాలు నిరాకరించడం అన్యాయమని అన్నారు. నినియాజమాన్యం చేసిన తప్పులను సరిచేసుకుని టీటీడీ బోర్డు సమావేశంలో స్విమ్స్ కార్మికుల సమస్యలను సానుకూలంగా చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాట తీవ్రత మరింత విస్తరించే పరిస్థితి తలెత్తుతుందని స్పష్టం చేశారు.నినిరిలే నిరాహార దీక్షలో జి. రవి, ఎన్. వెంకటేష్, పి.వి. మునికృష్ణ, మారిముత్తు, జే. బాలకృష్ణ, పి. కోటయ్య, బి. రమేష్, రవీంద్రబాబు, ఎ. కుమార్, వి. సూరి పాల్గొన్నారు.నినిఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్ర, సిఐటియు నేతలు జి. బాలసుబ్రమణ్యం, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్, సిఐటియు నగర అధ్యక్షురాలు పి. బుజ్జి, స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. వేణుగోపాల్, ఆటో యూనియన్ నగర కార్యదర్శి జి. వాసు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఈ.ఎస్. కుమార్, ఎం. నరేంద్ర, స్విమ్స్ కార్మికులు గోపి, వెంకటేష్, మునేంద్ర, రాజా, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు గొప్పధైర్యవంతుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన

## జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వాళ్లతో అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి దేశంలో ఉన్నటువంటి యువత యొక్క గుండెల్లో ధైర్యాన్ని నింపి, ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా బ్రతకాలి అనే నినాదంతో అందరిని చైతన్యపరిచి మన భారతదేశ స్వాతంత్రం కోసం కేవలం 25 సంవత్సరాలకే ప్రాణదానం చేసి అందరిలోనూ ధైర్యాన్ని నింపిన చంద్రశేఖర్ ఆజాద్ ఒక గొప్ప చరిత్ర, ప్రతి ఒక్కరు కూడా ఆయనలో ఉన్నటువంటి ధైర్యాన్ని నింపుకోవాలని ఈ సందర్భంగా నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, గంధం శీను, లక్ష్మణ్, కల్లిపూడి వెంకటేష్, ప్రదీప్ కుమార్, మహేష్, నవీన్, నాదెండ్ల రాజేష్, భాను, రాజా నితదితరులు పాల్గొన్నారు.

# ఏ పీ సీడ్స్ కార్పొరేషన్ సమస్యల పరిష్కారానికి వ్యవసాయ శాఖ మాత్యులు కింజరపు అచ్చం నాయుడు కి

## టి యు సి సి (ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్)

## రాష్ట్ర కమిటీ వినతి పత్రం



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ఏ పీ సీడ్స్ కార్పొరేషన్ విజయవాడ, శ్రీకాళహస్తి హమాలీ ముఠా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వ్యవసాయ శాఖ మాత్యులు గింజరపు అచ్చం నాయుడు కి మెమోరాండము సమర్పిస్తున్న (టి యు సి సి)ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే,వీ నరసింహామూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యు, నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి దొడ్ల గౌరీ హమాలీ నాయకులు మునయ్య నంద్యాల గంగాధర్ విజయవాడ మంత్రి నివాసము నందు కలుసుకుని గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ లో ప్రధాన కేంద్రం విజయవాడ శ్రీకాళహస్తి తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న అన్ని బ్రాంచులు పూర్తిగా మూత పడిపోతున్న ఈ పరిస్థితులలో వేలాదిగా ఉన్న హమాలీ ముఠా కార్మికుల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని, విత్తన ప్రాసెసింగ్ యూనిట్లను వెంటనే తెరవాలని ఏపీ సీడ్స్ కార్పొరేషన్ కి సంబంధించిన అన్ని బ్రాంచీల లో పని విధానాన్ని మెరుగుపరచాలని మంత్రి కి టియుసిసి ప్రతినిధి బృందం వివరించడం జరిగింది, వ్యవసాయ శాఖ మాత్యులు స్పందిస్తూ ఏపీ సీడ్స్ ని మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ నాయకులు. హమాలీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నారాయణ పాఠశాలలో మెరిసిన చిన్నారులు

## ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలోని నారాయణ పాఠశాలలో క్లాస్ 1, 2 తరగతుల విద్యార్థుల కోసం "స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ



లక్షణాలు, వేదికపై మాట్లాడే నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రజెంటేషన్ నైపుణ్యాలు పెంపొందించేందుకు ఇటువంటి కాన్ఫరెన్స్‌లు ఎంతో ఉపయో గకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పెద్ద వేదికలపై ధైర్యంగా మాట్లాడే నాయకులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కాన్ఫరెన్స్‌లో క్లాస్ 1, 2 విద్యార్థులు వివిధ అంశాలపై ఇంగ్లీష్ మరియు తెలుగు భాషల్లో ప్రసంగాలు చేశారు. కొంతమంది విద్యార్థులు సైన్స్, పర్యావరణ పరిరక్షణ, నైతిక విలువలు వంటి అంశాలపై ఆకట్టుకునే విధంగా ప్రజెంటేషన్లు ఇవ్వగా, మరికొందరు దేశభక్తి గేయాలు, సూక్తులు చెప్పి ప్రేక్షకులను మెప్పించారు. చిన్నారుల స్పష్టమైన ఉచ్చారణ, వేదికపై ధైర్యంగా మాట్లాడిన తీరు తల్లిదండ్రులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. తమ పిల్లల్లో వచ్చిన మార్పు, ధైర్యం చూసి ఆనందం వ్యక్తం చేశారు. చివరగా పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# శివయ్య సేవలో టిడిపి తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన వాయు లింగేశ్వరుడు స్వామి అమ్మవార్ల



దర్శనానంత నిపనబాక లక్ష్మి, టీటీడీ బోర్డు మెంబర్ , మాజీ కేంద్ర మంత్రివర్యులు, తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షుల వారు ఈ రోజు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసి యున్నారు. ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గుర్రప్ప శెట్టి ,ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది. సదరు కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గుర్రప్ప శెట్టి, ప్రోటోకాల్ ఏపీ పి ఆర్ ఓ శ్రీనివాసులు కార్తీక్ నాయుడు మీడియా కోఆర్డినేటర్. తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫారం జాయింట్ సెక్రెటరీగా నియమితులైన కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొని నూతన పదవి బాధ్యత చేపట్టిన కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.



నినిఅనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, తిరుపతి శ్రీకాళహస్తి పార్లమెంటు పరిశీలకులు ఓడూరు గిరిధర్ రెడ్డి,కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు సూర్య ప్రకాశ్ రెడ్డి తదితరులు కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష,ఉత్తరాజీ సర్వణ కుమార్, శ్రీవారి సురేష్,తీగల చిన్న, మాతయ్య,మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యం రాయల్, పటాన్ ఫరీద్,శివ కుమార్ యాదవ్, చందర్ రాజు, పెరుమాళ్ చౌదరి, కామి వెంకటేశ్వర్లు, గఫూర్, దూదాకుల సంఘం అధ్యక్షుడు బాబు, జూమ్లేష, గుణ,జీవీకే రెడ్డి,కుమార్, సునీత సింగ్, హిమబిందు, సుధాకర్ రెడ్డి, పురుషోత్తం గౌడ్, యోగ, జయ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# అన్ని నియోజక వర్గాలు, జిల్లాకు సంబంధించిన ప్రాధాన్యత పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

## త్వరగా ప్రతిపాదనలు సిద్ధంగా చేసి పంపించాలి

## -: జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి కలెక్టరేట్

అన్ని నియోజక వర్గాలు, జిల్లాకు సంబంధించిన ప్రాధాన్యత పనులపై సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.నినిశుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీలాదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ అన్ని నియోజకవర్గాలు, జిల్లా కు సంబంధించిన ప్రాధాన్యత పనులపై జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, నగర పాలక సంస్థ కమీషనర్ మోర్య, ఆర్ డి ఓ లు, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.నినిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని నియోజక వర్గాలు, జిల్లాకు సంబంధించిన ప్రాధాన్యత పనులపై సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని తెలిపారు. ఆర్ అండ్ బి ,ఇరిగేషన్, తుడా, మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత గల పనులకు సంబంధించి రోడ్డు నిర్మాణ పనులు, ఇరిగేషన్ పెండింగ్ పనులు, పరిశ్రమలకు సంబంధించిన ప్రాజెక్ట్ ల భూసేకరణ, రైల్వే , జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులు, తదితర దీర్ఘకాలిక పెండింగ్ పనులు వివరాలు ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందని త్వరితగతిన సిద్ధం చేసి పంపేలే చూడాలని తెలిపారు.నినిఈ కార్యక్రమంలో టిడ్కో ఈ ఈ దేవిక, సి పి ఓ... కలెక్టరేట్ ఏవో ఎ ఓ, సెక్షన్ సూపర్నెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా విస్తృత "విజిబుల్ పోలీసింగ్ - పల్లె నిద్ర" కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



ప్రజల భద్రతే లక్ష్యం.. నేరాలకు కట్టడి, శాంతి భద్రతలకుభరోసానితిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్., ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో "విజిబుల్ పోలీసింగ్ – పల్లె నిద్ర" కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా, నిరంతరంగా అమలు చేస్తోంది. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టబడింది.నిఈ కార్యక్రమం ద్వారా నేరాలకు ముందస్తు నియంత్రణ సాధించడంతో



పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందిస్తూ, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటున్నారు. నేర నియంత్రణపై కఠిన చర్యలు. నిజిల్లా వ్యాప్తంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, నేరప్రవృత్తులు కలిగిన వ్యక్తులపై కఠిన నిఘా కొనసాగిస్తున్నారు.నిప్రత్యేక బృందాలతో రాత్రి పూట గస్తీలు, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు, సున్నిత ప్రాంతాలలో ఆకస్మిక దాడులు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# పీఠాధిపతికి సత్కారం

## సమాజంలో నైతిక ఆధ్యాత్మిక చింతన పెంపొందించండి

## -ఎస్ సి వి నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి శుక బ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానంద గిరి స్వామీజీని మాజీ శాసనసభ్యులు నాయుడు ఘనంగా సత్కరించారు. ఆశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానంద స్వామి పిలుపుమేరకు ఎస్ సి వి నాయుడు పీఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆశ్రమ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఏప్రిల్ లో నిర్వహించే ఆశ్రమ




వార్షికోత్సవాలు తదితర అంశాలపై చర్చించారు. సుఖ బ్రహ్మ ఆశ్రమం చేపట్టే ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తామని ఎస్ సి వి నాయుడు హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో నైతిక విలువలు పెంపొందించి, ఆధ్యాత్మిక చింతనతో సత్ప్రవర్తనతో ప్రతి వ్యక్తి నడుచుకునేలా చేసే గురుతర బాధ్యతలు ఆశ్రమ పీఠాధిపతులు తీసుకోవాలని, ధార్మిక ప్రచారాలు విస్తృతంగా నిర్వహించాలని ఎస్ సి వి నాయుడు కోరారు.

# వన్నె కుల, (అగ్నికుల) క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం

(ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.)

రేణిగుంట గంగమ్మగుడి ,ఆవరణలో వన్నెకులక్షత్రియ ,ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వన్నెయకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్స్ తేజోవతి,చిన్నారెడ్డి, బాలసుబ్రమణ్యం అయ్యంగార్, మునిరత్నం రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతు వన్నియకుల (అగ్నికుల) క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన అన్ని ఉప కులాలను అంటే వన్నె రెడ్డి, వన్నె కాపు, పల్లి రెడ్డి, పల్లి కాపు, పల్లి, నాయకర్, గౌండర్, పడయాచి ఒకే తాటిపైకి తీసుకువచ్చే ఉద్దేశంతో, ఈ నెల మార్చి 8, 2026 ఆదివారం రోజున తిరుపతిలోని తన్నపల్లి క్రాస్ వద్ద ఁఆత్మీయ సమ్మేళనంఁ నిర్వహిస్తున్నామని , ఈ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఐక్యత అని,మారుతున్న కాలంతో పాటు, మన కులం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే మనమందరం, కలిసికట్టుగా ఉండటం చాలా అవసరమని తెలిపారు . ఈ ఆత్మీయసమ్మేళనం కు,స్పష్టమైన ఆశయాలు ఉన్నాయని ని చదువుకోవాలనుకునే పేద విద్యార్థులకు, స్కాలర్‌షిప్‌లు అందించడం, గృహనిర్మాణం మరియు వ్యాపారాలకు ఆర్థిక సహాయం అందించే, దిశగా అడుగులు వేస్తున్నామని యువతకు స్వయం ఉపాధి, కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నామని ,సామాజిక వర్గంలోని కుటుంబాల మధ్య ,బంధాలను సులభతరం చేయడానికి ప్రత్యేకంగా, వధూవరుల పరిచయవేదికను కూడా, అదే రోజు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీరెడ్డి, వి ఆర్ రావనన్, సోలామల్లికార్జున్ రెడ్డి, రెడ్డి, రామయ్య,,ప్రేమ్ రెడ్డి,సదాశివరెడ్డి, పుష్ప నాదన్,కృష్ణారెడ్డి, కన్నరెడ్డి, కోధండం, దినేష్, ముని, పవన్, వెంకటేష్, మధాసూదనరెడ్డి, , సూరి, రామారావు, జయ వేలు, సుధాముని, పద్మనాభరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వేతనం కోసం పోరు.... సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి పిలుపు......

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ కి వినతి.......



ప్రజా భూమి ప్రతినిధి: తిరుపతి కలెక్టరేట్

అంగనవాడి లకు కనీస వేతనం పెంచాలని, పెండింగ్ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్స్ చేసి మెయిన్ సెంటర్ గా మార్చాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు) మరియు ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో తిరుపతిలో కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించడం జరిగింది ...... ధర్నా అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ ధర్నాకు అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు రేవతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి మాట్లాడుతూ......2019 నుండి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదన్నారు ఐ సి డి ఎస్ కి బడ్జెట్ అంగన్వాడీలకు వేతనం పెంచకపోవడం దారుణం అన్నారు.నిని రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంగన్వాడీలకు తీవ్రమైన అన్యాయం చేసింది క్మ శిశు సంక్షేమ శాఖకు కేవలం 4259లో కోట్లు కేటాయించారు ప్రస్తుతం అవసరాలకు ఈ బడ్జెట్ కేటాయింపు సక్రమంగా లేదన్నారు పౌష్టికమైనటువంటి ఆహారానికి కూడా ఈ బడ్జెట్ సరిపోతుంది. పెరుగుతున్న ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాలని 42 రోజులు చారిత్రాత్మకమైనటువంటి సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా 2024లో జూలైలో వేతనాలు పెంచుతామని రాతపూర్వకంగా మినిస్ట్రీ ఇచ్చిన ఈ బడ్జెట్లో పెంచకపోవడం దారుణం అన్నారు.....ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ జయచంద్ర, జి బాలసుబ్రహ్మణ్యం, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.సాయిలక్ష్మి, అంగన్వాడి యూనియన్ నాయకురాలు వాణిశ్రీ భారతి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్ లక్ష్మి మాట్లాడుతూ.....రాష్ట్రంలో ఇటీవల కొన్ని మినీ సెంటర్లు మెయిన్ సెంటర్ గా అప్డేట్ చేశారు ఇంకా కొంతమంది అర్హతకు ఉన్న మెనీ వర్కర్లకు 10వ తరగతి పాస్ మెయిన్ సెంటర్ కి అప్డేట్ చేయలేదు రాష్ట్రంలో మరో 1810 మినీ సెంటర్లో క్వాలిఫై లేదని మెయిన్ సెంటర్ గా మార్చకపోవడం దుర్మార్గమన్నారు.నిని మెనీ వర్కర్స్ కు పని హెల్పర్ గా పనిచేస్తుందన్నారు 2024 లో మార్చిలో అంగన్వాడీలకు గ్రాజిబిలి అమలు చేస్తామని జీవో నెంబర్ 8 ఇచ్చారు అయితే నేటికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గాజువిటీని చట్టాన్ని అమలు చేయడానికి గైడ్లెన్స్ మాత్రం రూపొందించకపోవడం దుర్మార్గమన్నారు 2025లో డిసెంబర్ తర్వాత కొంతమందిని కూడా రిటైర్మెంట్ అయ్యారు మరి కొంతమంది సర్వీస్ లో ఉండి చనిపోయారు వారికి ఎటువంటి బెనిఫిట్ రాలేదన్నారు రూరల్ లో ఉన్న అంగన్వాడీ వర్కర్లకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కాకపోవడం బాధాకరమన్నారు.. సంక్షేమ పథకాలు అన్నిటినీ అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది.నికావున ఈ సమస్యల పరిష్కారం కావాలని అన్ని ప్రాజెక్టుల దగ్గర రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తా ఉన్నాం,అదేవిధంగా కలెక్టరేట్ వద్ద గత మూడు రోజుల నుంచి ఆందోళన కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతున్నది.నిఈ సమస్య పరిష్కారం కాకపోతే మార్చి రెండో తేదీన విజయవాడలో జరిగే మహాధర్నాల జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పునుకుంటామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం....నినిఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాజేశ్వరి శ్యామల ముని కుమారి నాగభూషణమ్మ, శాంతి పాండురంగమ్మ,భాగ్య నాగరాజమ్మ, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు

# భారత ఎన్నికల సంఘం ఆదేశాలతో వేగవంతంగా క్లెయిమ్ల పరిష్కారం

## ఈ తేది నాటికి జిల్లాలో 15,77,743 మంది ఓటర్లు ఉన్నారు - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

ఈ రోజు వరకు జిల్లాలో 15,77,743 మంది ఓటర్లు ఉన్నారనినిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారునిశుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందుజిల్లాలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా బోగస్, మరణించిన వారిని జాబితా నుండి తొలగించి పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయుచున్నామని అందుకు రాజకీయ పార్టీ ప్రతినిధుల సూచనలను సలహాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారుని జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్ల పరిధిలో బిఎల్ఓలకు ఈ ప్రక్రియ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ బిఎల్ఏ ద్వారా పరిశీలించుకోవచ్చునని తెలిపారు. దీనితో పాటు రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ దృష్టికి వచ్చిన బోగస్, మరణించిన వారి వివరాలను బిఎల్ఓ లకు తెలిపి ఓటరు జాబితా నుండి తొలగించే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. సంబంధిత బిఎల్వోలు 85 మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారుఅన్ని రాజకీయ పార్టీలు, పోలింగ్ స్టేషన్ల వారీగా బూాలను వెంటనే నియమించడానికి కసరత్తు చేయాలని సూచించారుప్రస్తుతం మన జిల్లా 2002-2025 ఎన్నికల జాబితాతో మ్యాపింగ్లో 74.45 పురోగతిని సాధించడం జరిగిందని తెలిపారు. ఈ తేదీ నాటికి జిల్లాలో 7 నియోజకవర్గంలో కలిపి పుంగనూరు, నగరి, జీడి నెల్లూరు, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాలకు సంబంధించి 15,77,743 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పోలింగ్ స్టేషన్లో 1776 ఉన్నాయని తెలిపారు. 18 సం. ల వయసు పూర్తి చేసి నూతనంగా ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్నదని పేర్కొన్నారు. వెబ్సైట్లో రోజువారీ పురోగతిని ప్రకటించి చున్నామని తెలిపారునిమొత్తం క్లైములు 6571 పెండింగ్లో ఉన్నాయని తెలిపారు, పెండింగ్లో ఉన్నాయని పొలిటికల్ పార్టీ వారికి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, టిడిపి పార్టీ ప్రతినిధి సురేంద్ర కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పరదేశి, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, వైఎస్ఆర్ పార్టీ ప్రతినిధి ఎన్ ఉదయ్ కుమార్ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ కల్లూరి బాల సుబ్రమణ్యం, ఏవో వాసుదేవన్, ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో పన్నీర్ సెల్వం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాహన డీలర్లతో రిజిస్ట్రేషన్ సంబంధిత అవగాహన కార్యక్రమం

## జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ మోహన్





ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి

స్థానిక ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో రవాణా మరియు రవానేతర వాహన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన తాత్కాలిక మరియు శాశ్వత రిజిస్ట్రేషన్ సంబంధిత ఫీజులను అధికంగా నివసూలు చేస్తున్నారని వస్తున్నా పలు ఫిర్యాదులపై తక్షణమే స్పందించి తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ తాత్కాలిక మరియు శాశ్వత రిజిస్ట్రేషన్ సంబంధిత ఫీజుల పట్టి ప్రతి డీలరు వారి ప్రాంగణాల్లో ప్రదర్శించవలసిందిగా తెలియజేశారు. విచ్చేసిన వాహన కొనుగోలుదారుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని క్షుణ్ణంగా వివరించాలని అన్నారు. నివాహనాలకు సంబంధించి ఫ్యాన్సీ నెంబర్ల ప్రక్రియను కూడా వివరంగా తెలియజేయాలన్నారునిముఖ్యంగా ఆటో రి సంబంధిత డీలర్లు వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిపూర్తయిన వెంటనే వాహనానికి సంబంధిత పర్మిట్ కాల వ్యవధి ఐదు సంవత్సరాలు ఉంటుందని నిఆ పర్మిట్ విధిగా ఆటో రి యజమానులు తీసుకోవాలని తప్పనిసరిగా వారికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. శ్రీకాళహస్తి మోటార్ వాహనానితనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ డీలర్ వద్దే నికొనసాగుతున్నప్పటికిని ఇంకా వాహన సంబంధిత పత్రాలని వాహన్ వెబ్సైట్ లో తప్పుగా పొందుపరుస్తున్నారని తెలియజేశారు. పుత్తూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ నైపుణ్యం గల సిబ్బందిని నియమించుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పొరపాట్లు జరక్కుండా చూసుకోవాలని తెలిపారు.నిమోటార్ వాహనాలు తనిఖీ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహన చాసిస్ నంబర్ ఫోటోలను నివాహన కొనుగోలుదారితో ఉన్న ఫోటోలను తగు రీతిలో నివెబ్సైట్లో పొందుపరచాలని తెలియజేశారు. పరిపాలన అధికారి విజయకుమార్ మాట్లాడుతూ డీలర్ ఆథ రైజేషన్ లేకుండా వాహనాలకి టెంపరరీ రిజిస్ట్రేషన్ ఇవ్వరాద న్నారు. నిఈ కార్యక్రమంలో , స్వర్ణ లత, పరిపాలన అధికారి విజయ ప్రశాంతి మరియు జిల్లాలోని డీలర్లు పాల్గొన్నారు.

# ఔషధ రంగంలో ఏఐ టెక్నాలజీ ఉపయోగకరం -డాక్టర్ నిరంజన్ బాబు



ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం

సెవెన్ హిల్స్ కాలేజీ ఆఫ్ ఫార్మశీ రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని ఫార్మా జెస్ట్-2.ఖ26 వార్షిక ఉత్సవాలు గురు, శుక్ర వారాల్లో టెక్నో, కల్చరత మరియు స్పోర్ట్స్ విభాగాలుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదునాటన టెక్నాలజీని ఔషద రంగంలో విజయవంతంగా ఎలా ఉపయోగించాలి వివిధ ఫార్మశీ కాలేజీ కు చెందిన నిపుణులు సంభాషించారు. మరియు బాడ్మింటన్, వాలీవాల్,



కబడ్డీ, చెస్స్ మరియు కారవ్స్ మొదలగు క్రీడలలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులకు వారు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున వివిధ నాటకాలు, సంగీతాలు మరియు నృత్య కార్యాక్రమాలలో పోటీలు పడ్డారు. విజేతలందరు (మరియు) కాలేజీ యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ డా॥ నిరంజన బాబు అభినందనలు తెలియజేశారు.

# పాకాల సి.ఐ గా బాధ్యతలు చేపట్టిన టి.చిన్న గోవిందు..!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

పాకాల సి.ఐ గా టి.చిన్న గోవిందు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగాఎస్.ఐ తరుణ్,పోలీస్ సిబ్బంది సిఐకి పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సి.ఐ టి.చిన్న గోవిందు మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం ఎం.ఆర్.పల్లి పోలీస్ స్టేషన్ నుంచి బదిలీ పై పాకాల సి.ఐ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.చట్టం దృష్టిలో అందరూ సమానులేనని,నిఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నిమండలంలో ఎక్కడైనా కోడిపందాలు,పేకాట,అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అమ్మానాన్నపై ప్రేమతో తల్లిదండ్రుల విగ్రహ ప్రతిష్ట, నిత్య పూజలు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

జన్మనిచ్చిన అమ్మానాన్న పై ప్రేమతో చనిపోయిన తల్లిదండ్రులకు ఆలయం నిర్మించి తల్లిదండ్రుల విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు కుమారుడు. ముందుగా తండ్రి విగ్రహం ఏర్పాటు చేయగా



శుక్రవారం తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. నితిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం ఎన్ ఆర్ కమ్మపల్లిలో లలిత, వెంకటరత్నం ఆచార్యులు వీరికి ముగ్గురు పిల్లలు, ఇద్దరు అమ్మాయిలు ఒక కుమారుడు, తండ్రి 2008లో మరణించగా, తల్లి 2012 మరణించింది. గతంలో తండ్రి విగ్రహాన్ని ఏర్పాటు చేసే ప్రత్యేక పూజలు చేస్తున్నారు కుమారుడు హరి. తల్లికి కూడా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించాడు. నేడు శుక్రవారం ఉదయం 4:30కు శుభ ముహూర్తాన కుటుంబ సభ్యుల సమక్షంలో తండ్రి పక్కనే తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించి అభిషేకాల నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రులకు పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఇష్టమైన వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా కుమారుడు హరి మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరవకూడదని ఉద్దేశంతోనే వారి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజనం వంట సభ్యురాలుగా ఎన్నికైన మంజుల



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

మండల కేంద్రమైన నారాయణవనంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో శుక్రవారం డొక్కా సీతమ్మ పథకంలో భాగంగా మధ్యాహ్నం భోజనం వంట చేసేటువంటి త్రీ మెన్ కమిటీ ద్వారా డి మంజుల ను ఎన్నుకున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జనార్ధన్ రాజు హెచ్ఎం మనోహరి లు తెలిపారు. పాఠశాల కమిటీ 15 మంది సభ్యులలో 14 మంది హాజరైనారు. మధ్యాహ్న భోజన వంట కార్మికురాలుగా మంజుల, సుమతి పోటీలో నిలబడగా మంజుల కి 11 ఓట్లు సుమతికి మూడు ఓట్లు రావడంతో మంజుల 11 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. త్రీ మాన్ కమిటీ ద్వారా మంజులను ఎన్నుకోవడం పట్ల పాఠశాల చైర్మన్ కృష్ణమోహన్ అభినందనలు తెలిపారు.

# యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తుంటి సుధాయదవ్



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తుంటి సుధాయదవ్ ను నియమిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ నియామక పత్రంను తిరుపతి ప్రెస్ క్లబ్లో అందజేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో కుర్రా శ్రీనివాస యాదవ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడమే కాక నిరావాల్సిన పథకాలు బినామీ పేర్లతో పక్క దారి పట్టిస్తున్నారని, రాష్ట్ర బడ్జెట్ 2 లక్షల కోట్లు ఉంటే జనాభా దామాషా ప్రకారం 6 వేల కోట్లు యాదవులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం తుంటి సుధాయాదవ్ మాట్లాడుతూ తనను నమ్మి రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించిన కుర్రా శ్రీనివాస యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల సమస్యల పరిష్కార దిశగా తన అడుగులు ఉంటుందని సుధాయదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చిన్ని యాదవ్, సురేష్ యాదవ్, శీను యాదవ్, కృష్ణ యాదవ్, హరి యాదవ్, సునీల్ యాదవ్ ఇతర యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన తిరుపతి ఎస్వీ పాలిటెక్నిక్ విద్యార్థులు..



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా నిఉపాధ్యక్షులు రవీంద్ర టీం ఆధ్వర్యంలో లక్ష రూపాయలు వసూలు చేసి వారి కుటుంబంకు అందజేసిన విద్యార్థులు. పునర్విక చిన్నారి కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది అండగా నిలవడం స్ఫూర్తిగా తీసుకొని ఆ చిన్నారి ప్రాణాల కోసం అండగా నిలుద్దాం అంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర టీం ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల జూనియర్ విద్యార్థులు గత వారం నుంచి కళాశాలలో తిరుపతి నగరంలోని ప్రతి షాప్ టూ షాప్ తిరిగి దాదాపు ఒక లక్ష,150 రూపాయలు వసూలు చేసి శుక్రవారం రోజున పునర్విక కుటుంబాన్ని కలిసి తొందరగా కోలుకోవాలని ధైర్యం చెబుతూ వసూలు చేసినటువంటి డబ్బులను వారి కుటుంబానికి కర్నూలు జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకత్వం ఆధ్వర్యంలో అందజేసి మానవత్వం చాటుకోవడం గొప్ప విషయం అని తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవిత్ర అక్బర్ తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో మనిషికి మనిషిగా అండగా నిలవడం గొప్ప విషయమని, విద్యార్థులు మానవత్వం చాటడం గొప్ప విషయం అని ఇలాంటి విప్పత్తు సమయం లో సేవలో పాల్గొనడం ప్రధాన భాద్యత గా ఉండాలని వారు అన్నారు.

# పలు గ్రామాల్లో ఆర్వో వాటర్ ప్లాంట్ ని ప్రారంభించిన: బొజ్జల రిషిత రెడ్డి బొజ్జల బృందం



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తొట్టంబేడు మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు. నినిఎమ్మెల్యే సూచనల ప్రకారం ఈ కార్యక్రమానికి హాజరైన బొజ్జల బృందమ్మ రిషిత రెడ్డి ప్లాంట్లను అధికారికంగా ప్రారంభించారు.నిగ్రీన్ ప్యానెల్, ప్రభుత్వం మరియు గ్రామస్తుల సహకారంతో ఈ ఆర్ఓ వాటర్ ప్లాంట్లు నిర్మించబడ్డాయి. శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. ఈ కార్యక్రమం లో తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజు నాయుడు ఆధ్వర్యంలో జరిగింది.నిక్రింది ప్రాంతాల్లో ఆర్ఓ వాటర్ ప్లాంట్లు ప్రారంభించబడ్డాయి: దయనేడు గ్రామం,చిన్న సింగమల గ్రామం సంబయపాలెం,ఎల్ఐసి కాలనీ ల నందు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, గ్రీన్ ప్యానెల్ ఆధ్వర్యంలో గ్రామస్తుల భాగస్వామ్యంతో నిర్మించిన ఈ ప్లాంట్లు స్థానిక ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చొరవతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ ప్యానెల్ మణికంఠ ఎంపీడీవో సురేంద్రబాబు ఆఫీసర్ సౌమ్య నాగరాజ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీడీవోకి వినతి పత్రం సమర్పించిన గ్రామ ప్రజలు..



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతిజిల్లా.

చంద్రగిరి మండల అభివృద్ధి అధికారి (ఎండిఓ)కీ మరియు తొండవాడ గ్రామ పంచాయతీ సెక్రటరీకి డ్రైనేజ్ వాటర్ని పైపులైన్ల ద్వారా మా గ్రామానికి ఉత్తరంగా గల స్వర్ణముఖి వంక లో సుమారు రెండు సంవత్సరాల క్రితం వదిలినారు. సదరు డ్రైనేజీ నీళ్లు మా గ్రామానికి ఆనుకొని ఉన్న కారణంగా మేము ఇబ్బందులకు గురి అవుతున్నాము. తిరిగి ఇదే తరహాలో ప్రస్తుతం చంద్రగిరి డ్రైనేజీ వాటర్ ని పైప్ లైన్ ల ద్వారా మా గ్రామానికి దక్షిణం వైపుగల హైవే రహదారి ఆనుకుని ఉంటున్న బిర్లా శ్లోక పాఠశాల సమీపంలో వదలటానికి పనులు జరుగుతున్నాయి. సదరు బిర్లా శ్లోక పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇదివరకే మా గ్రామానికి ఉత్తర వైపు దిశగా చంద్రగిరి డ్రైనేజీ వాటర్ వదిలి తిరిగి మా గ్రామానికి దక్షిణం వైపు కూడా డ్రైనేజీ వాటర్ వదలటానికి పనులు చేస్తూ గ్రామస్తులైన మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ కారణంగా గ్రామస్తులైన మేము అనారోగ్యం పాలు కావడమే కాకుండా మా తాగునీరు కూడా కలుసితమై తరచూ రోగాల బారిన పడుతున్నాము. మా గ్రామానికి ఉత్తరం వైపు గల ఆగస్తేశ్వర స్వామి ఆలయం వద్దకు వచ్చే భక్తులు స్నానం ఆచరించడానికి కూడా స్వర్ణముఖి నదిలో నీరు కాలుష్యతమై దుర్గంధ భరితంగా ఉంటున్నాయి. దయ తలిచి చంద్రగిరి డ్రైనేజీ వాటర్ ను మా గ్రామానికి దూరంగా వదిలే ప్రయత్నాలు చేసి మాకు న్యాయం చేయవలసిందిగా కొరుకున్నారు.

# ప్రజాభూమి

**తిరుపతి,చిత్తూరు** 10

శనివారం 28 ఫిబ్రవరి 2025


# రేణిగుంటలో పాల కేంద్రాలపై ఆకస్మిక దాడులు

### విడిపాలు శాంపిల్స్ సేకరణ -కలుషితం తేలితే కఠిన చర్యలు తప్పవు: ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్

ప్రజాభూమి ప్రతినిధి :రేణిగుంట



రేణిగుంట పట్టణంలోని పాల డిపోలో శుక్రవారం ఆహార భద్రతా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వివిధ డెయిరీ పాల సేకరణ కేంద్రాల్లో పాలు, పాల ఉత్పత్తుల నమూనాలను (విడిపాలు శాంపిల్స్) సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్ తెలిపారు. రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ వీరపాండ్యన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులుగా పాల కేంద్రాలపై ప్రత్యేక దాడులు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. రాజమండ్రి ఘటనల వంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యల భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.కాళహస్తి--తిరుపతి--రేణిగుంటలో తనిఖీలు గత రెండు రోజులుగా శ్రీకాళహస్తి, తిరుపతి, రేణిగుంట ప్రాంతాల్లో డెయిరీ పాల కేంద్రాలు, చిల్లింగ్ సెంటర్లు, పంపిణీ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతుల నుంచి సేకరించే పాలలో కలుషితం ఉన్నదేమో తెలుసుకునేందుకు మొదట పంపిణీ కేంద్రాల వద్ద నమూనాలు సేకరిస్తున్నామని తెలిపారు. సేకరించిన నమూనాలను ప్రభుత్వ ల్యాబ్‌లతో పాటు ఎన్ఏబీ గుర్తింపు పొందిన ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపిస్తున్నామని, అక్కడి నుంచి 14 రోజుల్లో రిపోర్టులు అందుతాయని పేర్కొన్నారు. సూక్ష్మ స్థాయిలో ఉన్న కల్తీ పదార్థాలు కూడా ఈ పరీక్షల్లో గుర్తించబడతాయని చెప్పారు. కలుషితం తేలితే కఠిన చర్యలు పరీక్షల్లో కలుషితం తేలితే సంబంధిత కేంద్రాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాల ఉత్పత్తిదారులు పరిశుభ్రత ప్రమాణాలు పాటించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. పాలను నిల్వ ఉంచే విధానం, రవాణా, శీతలీకరణ వంటి అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సూచనలు ప్రజలు గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుంచి పాలు కొనవద్దని, తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచే పాలు, పాల ఉత్పత్తులు కొనుగోలు చేయాలని సూచించారు. ఎటువంటి అనుమానం ఉన్నా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన కామన్ హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని, వెంటనే అధికారులు స్పందిస్తారని తెలిపారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు మొదటి దశలో పంపిణీ కేంద్రాలపై తనిఖీలు పూర్తిచేసిన తర్వాత గ్రామాల స్థాయికి వెళ్లి రైతులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. పాలు సేకరణ, ప్రాసెసింగ్, ప్యాకింగ్ యూనిట్లలో పరిశుభ్రత ప్రమాణాలపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం ప్రధాన లక్ష్యం అన్నారు. పాలలో కల్తీకి ఎలాంటి అవకాశం లేకుండా కఠినంగా వ్యవహరిస్తాం అని ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్ స్పష్టం చేశారు.

# గ్రామాల్లో రాత్రి గస్తీ

### ఫ్రెండ్లీ పోలీసింగ్ దిశగా అడుగులు

### పోక్సో చట్టాలపై ప్రజలకు అవగాహన.



ప్రజాభూమి ప్రతినిధి:యర్రావారిపాలెం.

శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలలో భద్రతా భావన పెంపొందించేందుకు యర్రావారి పాలెం మండలంలోని యర్రావారిపాలెం గ్రామంలో రాత్రి వేళల్లో గస్తీ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ విశ్వనాథ్ లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచుతూ, ప్రజలు నిశ్చింతగా జీవించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. రాత్రి సమయంలో గ్రామంలోని ప్రధాన వీధులు, పల్లెలో గస్తీ నిర్వహిస్తూ ప్రజలతో మమేకమవుతున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ గురించి ప్రజలకు వివరించడం జరుగుతున్నదని తెలిపారు. పోలీసులకు భయపడకుండా సమస్యలు, అనుమానాస్పద ఘటనలు వెంటనే తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి, మత్తుపదార్థాలు వాడకంను పూర్తిగా నివారించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. పిల్లలపై లైంగిక దాడుల నిరోధక చట్టం అయిన పోక్సో చట్టం గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ చట్టం కింద ఉన్న నిబంధనలు, శిక్షలు, ఫిర్యాదు చేసే విధానంను వివరించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామంలో రాత్రి గస్తీ నిర్వహణతో పాటు చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాముశీడూరు జలపాతంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థి



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

శుక్రవారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో దిలీప్ (వయస్సు 19 సంవత్సరాలు), వినయ్, వేణు, ఆకాశ్, హరి అను ఐదుగురు యువకులు మంగళం, తిరుపతి నివాసులు, శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుచున్నారు. హరి పుట్టినరోజు సందర్భంగా మద్యం సేవించిన స్థితిలో మామండూరు జలపాతానికి ఈత కోసం వెళ్లినట్లు తెలిసింది.ఈ క్రమంలో మధ్యాహ్నం సుమారు 3:30 గంటల నుండి 4:00 గంటల మధ్య దిలీప్ అనే యువకుడు అనుకోకుండా నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుడు ఈత రాని వ్యక్తి అని సమాచారం. అతని స్నేహితులు మరియు అక్కడ ఉన్న స్థానిక ప్రజల సహకారంతో మృతదేహాన్ని వెలికితీయడం జరిగింది.ఈ ఘటనపై రేణిగుంట పోలీస్ స్టేషన్,పరిధిలో కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమైనది. సంఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నది.ప్రజలు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు, ముఖ్యంగా మద్యం సేవించిన స్థితిలో జలపాతాలు, చెరువులు వంటి ప్రాంతాలకు వెళ్లకూడదని రేణిగుంట పోలీస్ స్టేషన్ వారు సూచిస్తున్నారు.

# జడ్పీ నిధులతో పలు పంచాయతీల్లో బోరుబావులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని పలు పంచాయతీలలో జిల్లా పరిషత్ నిధులతో బోర్లు వేసి మోటార్లు బిగించారు. ఇందులో భాగంగా శుక్రవారం కొత్తమారికుప్పం చెల్లాతమ్మ దేవాలయానికి సమీపంలో స్థానిక జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి నూతన బోర్ బావికి సంబంధించి డ్రిల్లింగ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి విజయలక్ష్మి మండలంలో రేపల్లెవాడ,దాసుకుప్పం, ఏయం పురం, కొత్తమారికుప్పం గ్రామ వాసులకు తాగునీటి వసతిని మెరుగు పరచాలన్న ఉద్దేశంతో అదనపు బోర్లను వేయడం జరిగిందన్నారు.ఒక్కొక్క బోర్ బావి మోటారు బిగింపు కోసం జడ్పీ నిధులు మూడు లక్షల రూపాయలు చొప్పున నాలుగు పంచాయతీలకు 12 లక్షలు మంజూరు అయిందన్నారు. త్వరలోనే వేసిన బోరు బావులకు విద్యుత్ మోటార్ను బిగించి తాగునీటిని సరఫరా చేస్తామన్నారు.రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎక్కడా కూడా తాగునీటి ఎదురు లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలో భాగంగా బోర్ బావులకు నిధులు మంజూరు చేస్తున్నట్టు ఆమె గుర్తు చేశారు.ఒకవేళ నీటి ఎద్దడి తలెత్తునున్న గ్రామాలను సంబంధిత అధికారులు గుర్తిస్తే కొత్తగా బోర్ బావులు తవ్వడానికి నిధులను మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అమాస్ రెడ్డి, టిడిపి గ్రామ అధ్యక్షులు ప్రతాపరెడ్డి,రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందస్వామి,శ్యాం ప్రసాద్ రెడ్డి, దేవేంద్ర,ఎన్ ఆర్ అగ్రహారం నారాయణ,కాలమ నాయుడుపేట సుబ్రహ్మణ్యం, పేరడం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మిషన్లకు కరపత్రాలు విడుదల

ప్రజాభూమి, వేంపల్లె

2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం కరపత్రాలను సీఐ. నరసిం హులు, కళాశాల ప్రిన్సిపాల్ నాగాంజ నేయులు, పీజీటీ సిబ్బంది సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ. నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వ హైస్కూల్ ప్లస్‌లలో బాలికలు ఇంటర్ విద్యను ఉచితంగా పొందవచ్చని. అలాగే ప్రభుత్వం ఉచిత భోజనం, ఉచిత పరీక్ష పుస్తకాలు, ఉచిత యూనిఫాం, ఈఏఎంసెట్ తయారీ పదార్థాలు వంటి సదుపాయాలను అందిస్తున్నట్లు, ప్రతి తల్లికి 15,000 రూపాయల "తల్లికి వందనం" పథకం అమలులో ఉందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ నాగాంజనేయులు తెలిపారు, ఇంటర్ విద్యలో ప్రతి సంవత్సరం ఉత్తీర్ణత శాతం పెరుగుతోందని, విద్యార్థులు ప్రభుత్వం అందించే అన్ని ఉచిత సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. గత సంవత్సరం కళాశాల 86% ఫలితాలు సాధించిందని, ఈ ఏడాది ఆరు అదనపు తరగతి గదులు, ప్రయోగశాల గదులు కూడా మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల పీజీటీలు చెరుకూరు శ్రీనివాస్, ఆవుల వెంకట్, సురేష్ కుమార్ రెడ్డి, రమేష్, పద్మావతి పాల్గొన్నారు.



# మార్చి 16 నుండి ఏప్రిల్ 01 వరకు జరుగు పదవతరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి

- పది పబ్లిక్ పరీక్షలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలి
- విద్యార్థులను ఎలాంటి ఒత్తిడికి గురి చేయ కుండా వారిలో ఆత్మవిశ్వాసం పెంచాలి
- మాల్ ప్రాక్టీస్ ను ప్రోత్సహించరాదు, జరగరాదు: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్








ప్రజా భూమి ప్రతినిధి: తిరుపతి కలెక్టరేట్

మార్చి 16 నుండి ఏప్రిల్ 01 వరకు జరుగు పదవతరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి అని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. మార్చి 2026లో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్, ఓపెన్ స్కూల్ పదవ తరగతి ఓపెన్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సంసిద్ధతపై ఒక రోజు ఓరియం టేషన్ కార్యక్రమం శుక్రవారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు మరియు సంబంధిత సిబ్బంది ఎవరూ కూడా మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. "క్వాలిటీ రిజల్ట్ మాత్రమే మన లక్ష్యం" అని పేర్కొంటూ, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మార్చి 16 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, క్రమశిక్షణతో, సమర్థవంతంగా నిర్వహించాలని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఉత్తీర్ణత శాతం పెరగడమే లక్ష్యం కాదని, నైపుణ్యంతో కూడిన విద్యార్థులను తీర్చిదిద్దడం ద్వారా సమాజానికి ఉత్తమ పౌరులను అందించడం విద్యా వ్యవస్థ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల అంకితభావం, సమగ్ర మార్గదర్శకత్వం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్ మాట్లాడుతూ...ఈ విద్యాసంవత్సరంలో "100 డేస్ యాక్షన్ ప్లాన్"ను మరింత సమర్థవంతంగా అమలు చేసినట్లు తెలియజేస్తూ, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి హాస్టళ్లలో చేర్పించి ప్రత్యేక బోధన అందిస్తున్నామని తెలిపారు. ఈ చర్యల ఫలితంగా ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 10వ తరగతి విద్యార్థులకు ఓమర్ షీట్ నింపే విధానం, పరీక్ష రాయాల్సిన పద్ధతి, పాటించాల్సిన జాగ్రత్తలపై సమగ్ర శిక్షణ ఇచ్చి పరీక్షా కేంద్రాలకు పంపాలని స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.ఈ సంవత్సరం జిల్లాలో సుమారు 33,000 మంది విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారని, జిల్లా వ్యాప్తంగా 39 మండలాలలో 179 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం గణితం, ఫిజికల్ సైన్స్ విషయాలలో కొంత వెనుకబాటుతనం ఉన్నప్పటికీ, నాణ్యమైన ఫలితాల వలన రాష్ట్ర స్థాయిలో 19వ ర్యాంక్ సాధించినట్లు వెల్లడించారు. ర్యాంక్ కంటే నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ఈ ఏడాది మరింత మెరుగైన ఫలితాల సాధనకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, 10వ తరగతి పరీక్షల నిర్వహణతో పాటు డేటా నిర్ధారణ వంటి విద్యాసంబంధిత అంశాలపై ప్రధానోపాధ్యాయులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి కె విన్ కుమార్, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త గౌరీ శంకర్ రావు , తిరుపతి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య , జిల్లా బీసీ సంక్షేమ అధికారి భరత్ , ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సోము రాజు , డివిజనల్ విద్యాశాఖాధికారులు ఇందిరా , సనత్ కుమార్ , మహేశ్వరయ్య , జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ సుధ , మండల విద్యాశాఖాధికారులు బాలాజీ తదితర ఎంఈవో లు,ప్రధానోపాధ్యాయులు, పరీక్షల నిర్వహణకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# కొండంత కష్టాలకు మోక్షం ఎప్పుడో?

### ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుంటున్న వాహనదారులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి జిల్లా.

వరదయ్యపాలెం మండలంలో నలుమూల రహదారులు అభివృద్ధి చేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నారు. వరదయ్యపాలెం నుండి రాచ కండ్రిగ, బతలావరం,తడ వెళ్లే రహదారులు దెబ్బతిన్నాయి. ప్రయాణికులు రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారని పలువురు వాపోయారు. కొత్త రహదారులు నిర్మాణం చేపట్టకపోయినా కనీసం గుంటలు అయినా పూర్తిస్థాయిలో పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. రహదారులు పెద్ద గుంటలు వలన రాత్రిపూట ఎక్కువ ప్రమాదానికి గురవుతామని భయానికి గురి అవుతున్నట్లు ప్రయాణం కన్నా ప్రమాదం ఎక్కువ అని ప్రయాణికులు ఆవేదన





వ్యక్తం చేస్తున్నారు. వరదయ్యపాలెం నుండి కదూరు క్రాస్ రోడ్ వరకు ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేగాక వర్షాలు పడినప్పుడు గుంటలు నీరు చేరి గుంట లోతు కనబడకపోవడంతో దివ్య చక్రవాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. అలానే కల్కి భగవాన్ టెంపుల్ నుండి తడ వరకు ఇదే పరిస్థితి అని ప్రజలు శ్రీ సిటీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు యుద్ధ ప్రాతిపదకన గుంటలు అయినా పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లాల నామకరణంలో సామాజిక న్యాయం ఏది?.. ఆ జిల్లాలకు బహుజన మహనీయుల పేర్లు పెట్టాల్సిందే

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల నామకరణంలో సామాజిక న్యాయం పూర్తిస్థాయిలో లోపించిందని, పాలకులు తమ కుటుంబ, రాజకీయ నాయకుల పేర్లను పెట్టుకున్నప్పుడు, ఈ నేల కోసం, బడుగుల కోసం జీవితాలను త్యాగం చేసిన బహుజన మహనీయుల పేర్లను విస్మరించడం బహుజన జాతిని అవమానించడమేనని భారతచైతన్య యువజన (బిసివై) పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ చారిత్రక తప్పిదాన్ని సరిదిద్ది, బహుజన వీరుల పేర్లను తక్షణమే జిల్లాలకు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శుక్రవారం ఒక బహిరంగ లేఖ రాశారు.ఈ సందర్భంగా బోడె రామచంద్రయాదవ్ ఆ లేఖలో కొన్ని ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు. ఎన్టీఆర్, వైఎస్సార్ వంటి నాయకుల పేర్లతో జిల్లాలు ఏర్పాటు చేయడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, కానీ, అదే గౌరవాన్ని శతాబ్దాలుగా ఈ నేల కోసం పోరాడిన బహుజన మహనీయుల విషయంలో ఎందుకు చూపించడం లేదని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. కేవలం కొందరికే పెద్దపీట వేయడం కాకుండా, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా, తమ పార్టీ తరపున కొన్ని ప్రతిపాదనలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# సాంకేతిక లోపాలు,నిర్లక్ష్యం వల్లే అధికంగా అగ్ని ప్రమాదాలు..

### విద్యార్థుల అవగాహన సదస్సులో అగ్నిమాపక స్టేషన్ అధికారి రాజయ్య



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి జిల్లా.

సాంకేతిక లోపాలు,నిర్లక్ష్యం వల్లే అధికంగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని తిరుపతి జిల్లా సత్యవేడు అగ్నిమాపక స్టేషన్ ప్రధాన అధికారి రాజయ్య చెప్పారు. శుక్రవారం దాసు డిగ్రీ కళాశాలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సుతో పాటు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాద స్టేషనరీ రాజయ్య మాట్లాడుతూ ముఖ్యంగా షార్ట్ సర్క్యూట్లు, నిప్పుతో పడేసిన సిగరెట్లు,గ్యాస్ లీకేజీలు వంటివి అగ్ని ప్రమాదాలు సంభవించడానికి కారణమన్నారు. అగ్ని ప్రమాదాలను దీటుగా ఎదుర్కోవాలంటే అగ్నిమాపక నిరోధ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దీంతోపాటు విద్యుత్తు పరికరాలను కూడా జాగ్రత్తగా వాడడం అవసరమన్నారు. అగ్నిప్రమాదం సంభవించినపుడు గాలి దిశను గమనించాలన్నారు.పైగా అగ్నిని అదుపు చేయగలిగే నీరు,కార్బన్ డై ఆక్సిడ్ వంటి వాటిని అగ్నిమశీటలపై చల్లడం వలన అదుపులోకి తెచ్చుకోవచ్చునన్నారు. అగ్ని ప్రమాదాల చోటు చేసుకున్నప్పుడు ధైర్యంగా,సమయస్ఫూర్తితో ప్రవర్తించాలని ఆయన కోరారు.తదనంతరం విద్యార్థులతో కొన్ని అగ్ని ప్రమాదనివారణ కృత్యాలను ప్రయోగాత్మకంగా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పరందాం, అధ్యాపకులు భాస్కర్,పళని,ఈశ్వరన్,ఆయులు భారతి,అపర్ణ,భానుప్రియ,సూర్య,ప్రియాంక,శ్రీనిత్య, తేజ,అగ్నిమాపక సిబ్బంది మోహన్ జయకుమార్, కృష్ణయ్య,మునిప్రతాప్,నరేంద్ర, శ్రీనివాసులు, అమర్నాథ్లతో పాటు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీకి పన్నులు చెల్లించండి అభివృద్ధికి సహకరించండి:ఈవో..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి గ్రామపంచాయతీకి చెల్లించవలసినపన్నులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ ఈవో చంద్రశేఖర్ రెడ్డితెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూపన్నులకు సంబంధించి వివరాలను వెల్లడించారు.షాపులకు సంబంధించి ప్రతి ఒక్కరు ఫిబ్రవరి28వ తేదీఆఖరి తేదీగా గుర్తించుకొనిలైసెన్స్ ఫీజులు చెల్లించాలని కోరారు.అదేవిధంగా ఇంటి పన్నులు మార్చి 5వ తేదీ లోపల చెల్లించాలని తెలిపారు. ఈ మేరకుగడువు లోపల చెల్లించని పక్షములోఅపరాధ రుసుముతో చెల్లించవలసి ఉంటుందని అన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలలో విస్తృత అవగాహన కార్యక్రమం

### - శక్తి యాప్, బాల్యవివాహాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన

### - సీఐ.టి.నరసింహులు





ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సీఐ టి.నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ. నరసింహులు మాట్లాడుతూ శక్తి యాప్, బాల్యవివాహాల నివారణ, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. బాలికలు తమ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇబ్బందులు ఎదురైతే డయల్ 112 లేదా శక్తి యాప్ ద్వారా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిని తమ మొబైల్‌లో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు భవిష్యత్తును దెబ్బతీస్తాయని, అలాంటి ఘటనలు తెలిసిన వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈవ్‌టీజింగ్ ఘటనలను సహించకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, సైబర్ నేరాల విషయంలో అనుమానాస్పద లింకులు, కాల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ప్రాణరక్షణకు అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం అడుగులు

### పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ - పంపిణీ చేసిన భూమిరెడ్డి ఉమాదేవి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందులనియోజకవర్గంలోని 52 ప్రభుత్వ పాఠశాలల్లో 2,378 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రిని శుక్రవారంశాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి ఉమాదేవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సంస్కరణల స్ఫూర్తితో ముందుకు పోవడం జరుగుతుందన్నారు.విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు పులివెందుల నియోజకవర్గంలో ఒక విశిష్ట కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పులివెందుల నియోజకవర్గంలోవేముల ,తొండూరు పులివెందుల మున్సిపాలిటీ, పులివెందుల మండలంలోనీ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని (ప్యాడ్లు, పెన్నులు) అందజేయడం జరిగిందన్నారు.రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చారని ఆమె కొనియాడారు. ముఖ్యంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించడమే కాకుండా, సెంట్రల్ కిచెన్స్ వంటి ఆధునిక వసతులతో పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నారని తెలిపారు. ప్రతి నిరుపేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలన్నదే లోకేష్ అంతిమ లక్ష్యమని ఆమె తెలిపారు.

ప్రోత్సాహక బహుమతుల ప్రకటన: విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచేందుకు ఆమె ఒక కీలక ప్రకటన చేశారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో నియోజకవర్గంలోని 52 పాఠశాలల నుంచి ఉత్తమ ఫలితాలు సాధించి, మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 10,000 రూపాయలునగదు బహుమతిని అందజేస్తామని ప్రకటించారు.విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అని ఆమె తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని పులివెందుల పేరును నిలబెట్టాలిఅని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూర రెడ్డి , అమ్మ శివశంకర్, తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి, సుధీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముదునూరు- గోరంట్ల నేషనల్ హైవే 716జి నిర్మాణాలపై తూతూ మంత్రంగా సమావేశం -716 జి నేషనల్ హైవే రోడ్డు బాధితుల ఆగ్రహం

ప్రజాభూమి, పులివెందుల



ముద్దనూరు -గోరంట్ల వరకు వయా పులివెందుల మీద నిర్మిస్తున్న 716జి నేషనల్ హైవే రోడ్డు నిర్మాణాలకు సంబంధించి భూసేకరణ నిమిత్తమై ఆ భూములు కోల్పోతున్న ప్రజలతో పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ వస్తారని తొలుత ప్రకటించారు. కానీ జాయిన్ కలెక్టర్ హాజరు కాలేదు. అలాగే ఈ రోడ్డు నిర్మాణాల సందర్భంగా భూములు కోల్పోతున్న చాలామందికి సమాచారమే ఇవ్వలేదు. అయితే కొంతమంది సమాచారం తెలుసుకొని సమావేశానికి హాజరయ్యారు. పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, తాసిల్దార్ లు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి కీలకమైన మున్సిపల్ కమిషనర్ కూడా హాజరు కాలేదు. ఈ సమావేశానికి సంబంధిత హైవే అధికారులు కానీ ఆర్ అండ్ బి అధికా రులు కానీ హాజరు కాలేదని బాధితులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా వారు ఏదో సమావేశాన్ని నిర్వహించామని వెల్లడించేసి చకచక కొన్ని వివరాలు పేపర్ ద్వారా చదివి మమ అనిపించి వెళ్లిపోయారని బాధితులు ఆగ్రహిస్తున్నారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే 716జి నిర్మాణాల కారణంగా తమ ఇల్లు స్థలాలు, భూములు కోల్పోతున్న బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు సమావేశ వివరాలు ఉద్దేశాలు వివరించకుండానే అధికారులు తూతూ మంత్రంగా ఈ సమావేశాన్ని నిర్వహించారని వారు ఆగ్రహించా రు. తాము తిని తినక డబ్బులు పోగు చేసుకుని ఇల్లు, స్థలాలు, భూములు కొనుగోలు చేస్తే ఇలా పూరి మధ్యలో హైవే నిర్మాణాలు చేపట్టి తమ కడుపు కొడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ఈ నిర్మాణాలకు సంబంధించి ప్రారంభం నుంచి ఎలాంటి సమాచారాన్ని అధికా రులు కానీ నేషనల్ హైవే అధికారులు కానీ ఇవ్వడం లేదని వారు వాపోయారు. ఈ నేషనల్ హైవే నిర్మాణాన్ని తుమ్మలపల్లి నుంచి వయా జగనన్న కాలనీ మీదుగా వెళ్తే ఎవరికీ నష్టం ఉండదని అంతేకాక పులివెందుల పట్టణం కూడా అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. అయితే అధికారులు మాత్రం రాయలాపురం నుంచి పులివెందుల పట్టణంలోని మార్కెట్ యార్డు, రాజీవ్ కాలనీ, శ్రీ రంగనాథ స్వామి ఆలయం మీదుగా ఈ నిర్మాణాలు చేపడతామని ప్రకటించడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో ఆల్రెడీ ఈ ప్రాంతంలో ఫోర్ రైన్ రోడ్డు ఉన్నదని తిరిగి నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం చేయవలసిన అవసరం లేదని, అదీ కాక పట్టణంలో 26 మీటర్ల వరకే రోడ్డు నిర్మాణాలు చేపట్టవలసి ఉండగా అధికారులు 32 మీటర్ల వరకు భూసేకరణ చేస్తున్నారని వారు వాపోయా రు. సాధారణంగా నేషనల్ హైవే నిర్మాణాలకు సంబంధించి ఊరు వెలుపల 32 మీటర్ల రోడ్డును, ఊరిలో 26 మీటర్ల రోడ్డును నిర్మాణం చేయాలని నిబంధనలు ఉన్నాయని వాటిని అధికారులు తుంగలో తొక్కుతున్నా రని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తాము హైకోర్టును ఆశ్రయించే దుకు సిద్ధంగా ఉన్నట్లు వారు వెల్లడించారు. ఇదిలా ఉంటే కీలకమైన ఈ సమావేశానికి ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు ఎవరికి కానీ సమాచారం ఇవ్వకపోవడం కొసమెరుపు. సమావేశానికి జాయింట్ కలెక్టర్ వస్తే వినతిపత్రం అందజేస్తామని సిద్ధం చేసుకున్న బాధితులు జాయింట్ కలెక్టర్ రాకపోవడంతో జిల్లా కలెక్టర్ ను కలిసి త్వరలో తమ సమస్యను తెలపనున్నట్లు వారు వెల్లడించారు. అంతేకాక కేంద్రం మంత్రికి, రాష్ట్ర రెవిన్యూ శాఖ , ఆర్ అండ్ బి శాఖ మంత్రులకు, ముఖ్యమంత్రి తదితరులు కూడా వినతి పత్రాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వారు వెల్లడించారు.

# వివేకా హత్య కేసులో రెండేళ్ల తర్వాత మరోసారి సీబీఐ విచారణ

### మహేంద్ర యాదవ్, కిరణ్ యాదవ్ లను విచారించిన సిబిఐ అధికారులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందులలో రెండేళ్ల తర్వాత శుక్రవారం సిబిఐ పులివెందుల చేరుకొని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు. సిబిఐ బృందం శుక్రవారం మధ్యాహ్నం పులివెందుల పోలీస్ స్టేషన్కు చేరుకొని సునీల్‌యాదవ్ సోదరుడు కిరణ్‌కుమార్ యాదవ్‌కు, భరత్‌కుమార్ సోదరు డు మహేంద్ర యాదవ్‌కు సిబిఐ అధికారులు నోటీసులు అందజేశారు. వివేకా హత్య కేసును సిబిఐ అధికారులు రెండేళ్ల తర్వాత విచారణ చేపట్టడంతో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. సుప్రీంకోర్టు సూచన మేరకు వివేకానంద రెడ్డి హత్య అనంతరం కిరణ్ యాదవ్, అర్జున్ రెడ్డి కి పంపించిన వాట్సాప్ కాల్ పైనే సిబిఐ బృందం విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. విచారణ అనంతరం సాయంత్రం కిరణ్ కుమార్ యాదవ్ మహేంద్ర యాదవులను సిబిఐ అధికారులు పంపించేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసు సంబంధించి సునీల్ కుమార్ యాదవ్ సోదరుడు కిరణ్ యాదవ్ ను, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మేనల్లుడు అర్జున్ రెడ్డి లను ఈనెల 20న హైదరాబాదులో సిబిఐ బృందం సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం.

**తనకు వివేకా కేసుతో సంబంధం లేదన్న మహేంద్ర యాదవ్**



తనకు వివేకా హత్య కేసులో ఎటువంటి సంబంధం లేదని మహేంద్ర యాదవ్ అన్నారు. సిబిఐ విచారణ అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కిరణ్ యాదవ్ ఫోన్ సంభాషణాలపై సిబిఐ అధికారి రోహిత్ యాదవ్ తనను ప్రశ్నించా ర న్నారు. తనకు వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎటువంటి సంబంధం లేదని,కిరణ్ యాదవ్ తనకు బంధువు కావడంతో తరచూ పోన్ లో మాట్లాడే వారమని సిబిఐ అధికారులకు తెలిపానని ఆయన అన్నారు.

**వివేకా హత్య కేసు ముందుకు పోవాలంటే తాము బ్రతికి ఉండాలి**

సిబిఐ అధికారుల విచారణకు తాను సహకరించా నని, తమను కొంతమంది చంపాలని చూస్తున్నారని వివేక హత్య కేసు ముందుకు పోవాలంటే తాము బ్రతికి ఉండాలని సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్ యాదవ్ అన్నారు. సిబిఐ విచారణ అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ సునీత రెడ్డి విచారించాలని కోర్టులో పిటీషన్ వేయడంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇవి అధికారులు విచారించడం జరిగిందన్నారు. అర్జున్‌రెడ్డి తనతో మాట్లాడిన కాల్ డేటా పై సిబిఐ అధికా రులు ప్రశ్నించారన్నారు. అధికారులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చానని,మమ్మల్ని హత్య చేయాలని కొందరు చూస్తున్నారని, ఆ అభిప్రాయా న్ని మానుకోవాలని ఏదైనా ఉంటే న్యాయస్థానం ముందుకు వచ్చి చెప్పాలన్నారు.అర్జున్ రెడ్డితో ఉన్న సంబంధాలపై ఇక నేను ఏమీ చెప్పలేనని ఆయన తెలిపారు.

# పులివెందుల శ్రీ రంగనాథ ఆలయానికి తోట పనిముట్లు అందజేసిన ఇండిపెండెంట్ సైంటిస్ట్ డాక్టర్ ఆర్ఎస్ఎస్

ప్రజాభూమి, పులివెందుల టౌన్



పులివెందులలో పురాతనమైన శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయానికి డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్, ఇండిపెండెంట్ సైంటిస్ట్ డాక్టర్ రామిశెట్టి శివశంకర్, సరస్వతీ దంపతులు దాదాపు 15 వేల రూపాయల విలువగల తోట పనిముట్లను ఆదివారం ఆలయానికి అందజేశారు. శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం నిర్వహించిన ఒక కార్యక్రమంలో వీటిని ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కె.వి.రమణ లకు ఆయన అందజేశారు. గతంలో కూడా ఆయన ఆలయానికి సంబంధించి పరిశుభ్రత కార్యక్రమాల్లో దాదాపుగా అవసరమైన పురుగుమందులను పరిశుభ్రం చేసేందుకు అవసరమైన నిధులను సమకూర్చారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ దంపతులకు ఆలయ చైర్మన్ ,ఈవోలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. ఈ సందర్భంగా ఇండిపెండెంట్ సైంటిస్ట్ డాక్టర్ ఆర్ఎస్ఎస్ మాట్లాడుతూ పులివెందులలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి తాను ఒక భక్తుడిగా, సభ్యుడిగా నిరంతరం అభివృద్ధికి సహకరిస్తూ ఉంటామని పేర్కొన్నారు. ఈ ఆలయ సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో శ్రీ రంగనాథ స్వామి ఆలయం శాశ్వత ఉభయదారుల ప్రతినిధులు, గుప్తా మెడికల్ స్టోర్ యజమాని మేడం దినేష్ కుమార్, శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్, ట్రస్ట్ సభ్యులు ఆలమూరు రమేష్, శ్రీ సాయి చైతన్య గ్రూప్ ఆఫ్ కాలేజెస్ కరస్పాండెంట్ అరవీటి నారాయణరెడ్డి, ఆలయ సిబ్బంది ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణరాజ్ శర్మ, పురుషోత్తం, డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రణీత రాయలు, నిఖిల్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన ఈత సరదా - తల్లిదండ్రులకు కడుపు కోత

ప్రజాభూమి,పులివెందుల



ప్రాణం తీసిన ఈత సరదా తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చింది.స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి అంబకపల్లె రోడ్డు,రాణితోపు సమీపం లో ఉన్న కాలువలో ఈతకు వెళ్లి మహేంద్ర (16) అనే బాలుడు మృతి చెందిన సంఘటన పులివెం దులలో చోటు చేసుకుంది. పులివెందుల మున్సిపా లిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామానికి చెందిన నాగరాజు కుమారుడు మహేంద్ర తన ఇద్దరు స్నేహితుల తో కలిసి స్థానిక అంబకపల్లె రోడ్డు సమీపంలో ఉన్న కాలువలో ఈతలాడేందుకు వెళ్లారు. అయితే కాలువలో లోతు ఎక్కువ ఉండడంతో అ ముగ్గురు కాలువలో మునిగిపోతున్నడంతో వాళ్ల అరుపులు గమనించిన సమీపంలో ఉన్న వ్యక్తులు వారిని ఇద్దరు బాలురల ను నీటి కాలువలోంచి బయటకు తీశారు.మహేంద్ర నీటిలో మునిగిపోయాడని తెలియడంతో ఆ బాలురు సంఘటన స్థలం నుంచి పరారయ్యారు. బాలురులను కాపాడిన వ్యక్తులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక ఇంచార్జ్ ఫైర్ అధికారి రవీంద్రారెడ్డి సిబ్బందితో కలిసి హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టి మహేంద్ర మృతదేహాన్ని వెలికి తీశారు. మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సిద్ధార్థ్ తెలిపారు.

# ట్రాఫిక్ సమస్యల నివారణకు చర్యలు

### - సీఐ.టి.నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె



ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా దుకాణాదారులు వ్యాపారం చేసుకోవాలని సీఐ టి.నరసింహులు తెలిపారు. స్థానిక పట్టణంలోని పులివెందుల రోడ్ నుంచి కడప రోడ్ వరకు రోడ్డు వెడల్పు కారణంగా రోడ్డు పనులు జరుగుతున్నందున వాహనదారులు, పాదచారులు



ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శుక్రవారం సీఐ. నరసింహులు తన సిబ్బందితో కలిసి నాలుగు రోడ్ల కూడలి వద్ద ట్రాఫిక్‌సమస్యను పర్యవేక్షించారు. దుకాణాదారులు, తోపుడు బండ్ల వ్యాపారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వ్యాపారం నిర్వహించాలని సూచించారు. రోడ్డుపై ఎక్కడ తోపుడుబండ్లు ఉంచితే అక్కడే ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్య లేని చోటే తోపుడు బండ్లు ఉంచి వ్యాపారం చేయాలని, దుకాణాల ముందు ఖాళీ స్థలాలు ఉంచి వాహనాలు సులభంగా వెళ్లేలా చూడాలని సూచించారు.వాహనదారులు కూడా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఓర్పుతో ప్రయాణించాలని సీఐ నరసింహులు కోరారు. రోడ్డు పనులు పూర్తయ్యేవరకు ప్రజల సహకారంతో మాత్రమే ట్రాఫిక్ సమస్యను సమర్థవంతంగా నియంత్రించవచ్చని, పట్టణంలో రాకపోకలు సాఫీగా సాగేందుకు పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటుందని సీఐ. నరసింహులు స్పష్టం చేశారు.

# జిల్లా బీజేపీ మీడియా కన్వీనర్‌గా భవ్య దొండ్లవాగు

### జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి నియామకం



ప్రజాభూమి,పులివెందుల

భారతీయ జనతా పార్టీ కడప జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి పార్టీ బలోపేతానికి కీలక నిర్ణయం తీసుకున్నారు.పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న భవ్య దొండ్లవాగు ను జిల్లా మీడియా డిపార్ట్‌మెంట్ , మీడియా రిలేషన్స్ కన్వీనర్‌గా నియమిస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు.భవ్య దొండ్లవాగులో ఉన్న సేవా భావం, నాయకత్వ లక్షణాలను పరిగణనలోకి తీసుకుని జిల్లా అధ్యక్షులు ఈ బాధ్యతను అప్పగించారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాల ను సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లడం, నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను మరింత శక్తివంతం చేయడం ఈ నియామకం ఉద్దేశం అని ఆమెకు తెలిపారు. నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని, భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేయాలని అధ్యక్షులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుల ఆమెకు నియామక పత్రాన్ని భవ్య దొండ్లవాగుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టినందుకు పార్టీకి అంకితభావంతో పని చేస్తా అన్నారు. ఈ పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన

ప్రజాభూమి, పులివెందుల టౌన్



పులివెందుల మండలం పరిధిలోని నల్లపరెడ్డి పల్లె పిహెచ్సి ఎర్రబెల్లి గ్రామంలో శుక్రవారం హెల్త్ ఎడ్యుకేటర్, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రవణమ్మ, మిషన్ వాత్సల్య ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ ఆర్ ప్రసన్నలత లు బాల్యవివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల అనేక అనర్థాలు ఎదు రవుతున్నారు. బాల్య వివాహాలపై ఫోక్స్ చట్టం 2012లో అమలు చేయడం జరిగిందన్నారు. ఈ చట్టం చిన్నారుల లైంగిక వేధింపులు, అత్యాచారా లు నుండి పిల్లలను రక్షణ కల్పిస్తుందన్నారు. చిన్నపిల్లలపై జరిగే అఘాయిత్యాలకు కఠినమైన జైలు శిక్ష జరిమానా విధించడం జరుగుతుందన్నా రు. మహిళల కోసం ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకురావడం జరిగిందన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన పిల్లలు అంగవైకల్యంగా పుట్టడం జరుగుతుందన్నారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత అబ్బాయిలకు 21 సంవత్సరం నిండిన తర్వాత వివాహాలు చేసుకో వాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు చూసేటప్పుడు అనవసరమైన వాటిని చూడకూడదని వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపరెడ్డి పల్లె ఆరోగ్య సిబ్బంది ,ఆశా సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్ కృష్ణవేణి పాల్గొన్నారు

## తిరుచానూరులో శ్రీ విజయ గణపతి స్వామి ఆలయం కుంబాభిషేక మహోత్సవానికి ప్రత్యేక ఏర్పాట్లు



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి రూరల్ మండలంలోని తిరుచానూరు నేతాజీ నగర్‌లో ప్రకృతి రమణీయ, ప్రశాంత వాతావరణంలో అత్యంత విలువైన తెల్లటి పాలరాతితో నిర్మితమైన అరుదైన దేవాలయం శ్రీ విజయ గణపతి స్వామి ఆలయం కుంబాభిషేక మహోత్సవం మార్చి 4 మరియు 5 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎం.ఆర్.ఆర్ ట్రస్టు చైర్మన్ మునిరామ్ రెడ్డి, ఆలయ ధర్మకర్త పుష్పరెడ్డి మాట్లాడుతూ సృష్టి యావత్తు గణాలను శాసించే మహాశక్తివంతుడు, విఘ్నాధిపతి, ఏ కార్యం ప్రారంభించాలన్నా అగ్రపూజలు అందుకునే మహాగణపతి స్వామి కృపతో ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జ్ఞానం, విజయాన్ని ప్రసాదించే వినాయకుని ఆశీస్సులతో ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరుగుతుందని పేర్కొన్నారు.ముని రామి రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కుంబాభిషేక మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతూ అభివృద్ధి పనులు, ప్రత్యేక పూజా కార్యక్రమాల ఏర్పాట్లు కొనసాగుతున్నాయని వివరించారు.తమకు సమయం లేకపోవడంతో వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోతున్నామని, అందువల్ల మీడియా మరియు సోషల్ మీడియా ద్వారా భక్తులకు ప్రత్యేక ఆహ్వానం అందిస్తున్నామని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ విజయ గణపతి స్వామి వారి కృపాకటాక్షాలు పొందాలని వారు ఆకాంక్షించారు.





## దేవాలయాలలో ధార్మిక కార్యక్రమాలను చేపట్టాలి

### మహిళలతో భజన కార్యక్రమాలు చేపట్టాలి

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్, ఆధ్యాత్మిక ప్రచారకర్తలు, తురగా ప్రసాద్, జొన్నలగడ్డ మాధవి లు శుక్రవారం బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ కార్యాలయంలో స్టేట్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెంపుల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ కు డైరెక్టర్ గా ఎన్ ముక్తేశ్వరరావు ను నియమిస్తూ జీవో నెంబర్ 304 విడుదల చేసిన సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశం వివరాలు. కూటమి ప్రభుత్వం ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు ఎంతో కృషి చేస్తుందని ఇందులో భాగంగా ఎస్ ఐ టి ఏ డైరెక్టర్ గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఎన్ ముక్తేశ్వరరావు నియమించడం ముధవాహంఅన్నారు. దేవాలయాలు ధార్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ముక్తేశ్వరరావు కృషి చేయాలని అన్నారు.యువత, విద్యార్థులు, మహిళలలో ధర్మం, సదాచారాలు ఆధ్యాత్మిక భావనలు పెంపొందించేందుకు ధర్మ పదం, శుభప్రదం వంటి కార్యక్రమాలను దేవాలయాలలో ప్రారంభించాలి అని కోరారు. దేవాలయాలలో విద్యార్థులకు స్తోత్రాల పోటీలు, భగవద్గీత పోటీలు, నీతి కథలు పోటీలు నిర్వహించాలి అన్నారు. ఎస్సీ కాలనీలలోని దేవాలయాలలో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సహాయ సహకారాలు తీసుకోవాలి అన్నారు. జిల్లాస్థాయి, మండల స్థాయి ధార్మిక మండల కమిటీలు ఏర్పాటు చేయాలి అన్నారు. ఆధ్యాత్మికవేత్తలు వేద పండితులు, ఉపన్యాసకులు, భగవద్గీత పారాయణులు, అర్చకులు ధార్మిక కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలి అన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దేవాలయాలలో యువతకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారని, మరలా ఇప్పుడు అదే విధంగా దేవాలయాల్లో విద్యార్థులకు పోటీలు, యోగా కార్యక్రమాలు, సూర్య నమస్కారాలు చేపట్టాలి అన్నారు. గతంలో ఉయ్యూరు విశ్వభారతి స్కూల్లో వారం రోజులపాటు విద్యార్థులకు, రెసిడెన్షియల్ పద్ధతిలో ధార్మిక అంశాలను, భాగవత, భారత , రామాయణం, భగవద్గీత లోని కథలపై శిక్షణ ఇచ్చారు అన్నారు. అదేవిధంగా మళ్లీ అలాంటి కార్యక్రమాలు ప్రారంభించేందుకు ముక్తేశ్వరరావు ముందుకు రావాలి అని కోరారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు బడుగు, బలహీన వర్గాల వారిని ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో తీసుకుని వెళ్లాలని కోరారు. తిరుమల, సింహాచలం, అన్నవరం, విజయవాడ అమ్మవారి దేవస్థానం లలో బడుగు బలహీన వర్గాల వారికి ఉచిత దివ్య దర్శనం కలిగేలా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. దీనికోసం నూతనంగా ఎన్నికైన ముక్తేశ్వరరావు వివిధ జిల్లాలు పర్యటించి ధార్మిక వేత్తల సలహాలు సూచనలు తీసుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నడుం బిగించి హిందూ ధర్మ విశిష్టతను మరింత ప్రచారం చేసే విధంగా ముందుకు వెళ్లాలి అన్నారు.

## ఇంద్రకీలాద్రిపై కూచిపూడి నృత్య విద్యార్థుల కళా నీరాజనం



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ధర్మపథం' సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రముఖ కూచిపూడి కళాకారిణి కోట సరిత నేతృత్వంలో వారి శిష్య బృందం అమ్మవారి సన్నిధిలో అద్భుతమైన ప్రదర్శనను ఇచ్చారు.

కార్యక్రమ విశేషాలు: సాయంత్రం 6 నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థులు కూచిపూడి సంప్రదాయానికి అద్దం పట్టేలా మొత్తం 10 అంశాలను ప్రదర్శించారు.

ప్రారంభం: 'అంభా పరాకు' మరియు 'వినాయక కౌత్వం'తో విద్యార్థులు సభను ఆధ్యాత్మికంగా ప్రారంభించారు.

భక్తి భావం: 'నమః శివాయతే', 'నర్తన గణపతిం', 'శివ స్తుతి' అంశాల్లో విద్యార్థులు చూపిన ముద్రలు, అభినయం ప్రేక్షకులను అలరించాయి.

సంకీర్తనలు: రామదాసు కీర్తన, 'లలిత హరళి' మరియు 'ప్రభు శివాష్టకం' వంటి ప్రసిద్ధ కీర్తనలకు విద్యార్థులు లయబద్ధంగా నర్తించారు.

ప్రత్యేక ఆకర్షణ: కూచిపూడి నృత్యంలో అత్యంత కష్టతరమైన 'తరంగం' ప్రదర్శనను విద్యార్థులు ఎంతో చాకచక్యంగా ప్రదర్శించి భక్తుల మెప్పు పొందారు. చివరగా 'జయ జయ దుర్గే' నృత్యంతో కార్యక్రమం మంగళప్రదంగా ముగిసింది.నృత్య విద్యార్థులు కనబరిచిన ప్రతిభను, వారి క్రమశిక్షణను భక్తులు మనసారా అభినందించారు. భారతీయ సనాతన ధర్మాన్ని, శాస్త్రీయ కళలను భావితరాలకు అందించే లక్ష్యంతో సాగుతున్న ఈ తరహా కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోంది.



## గొర్రెలు మేపుతున్న యువకుడు పై రైతు దాడి



ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం:

గూడూరు పెట్రోల్ బంక్ వెనుక ప్రాంతంలో శుక్రవారం జీవనోపాధి కోసం గొర్రెలు మేపుకుంటున్న వ్యక్తులపై స్థానిక రైతు దాడికి పాల్పడ్డాడు.గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన తలారి రాజేష్, మచిలీపట్నం మండలం మంగినపూడి గ్రామం కు చెందిన ప్రసాదు ,రాజేష్, భోగేశ్వరరావు అనే వ్యక్తులు కాళీ పొలాలలో గొర్రెలను మేపుతుండగా అక్కడే ఉన్న స్థానికులు నలుగురు వ్యక్తులతో ఘర్షణకు దిగాడు. రైతు గూడూరు గ్రామం స్థానికుడు కావడంతో నాకే ఎదురు చెప్తావా అని కోపంతో నలుగురు వ్యక్తులపై కర్రతో దాడి చేశాడు.

దీనిలో తలారి రాజేష్ అనే యువకుడు తలపై బలంగా మొదడంతో తలకు బలమైన గాయమైంది.రాజేష్ ను స్థానికులు చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స చేసి గాయానికి ఆరు కుట్లు వేశారు.



## ముస్సిపల్ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పదవ తరగతి విద్యా బోధన

### మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్

### పదవ తరగతి విద్యార్థులకు డివిఆర్ ప్రేరణ తరగతులు

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

మునిసిపల్ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పదవ తరగతి విద్యార్థులకు విద్యాబోధన జరుగుతోందని మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కాలేఖాన్ పేట మున్సిపల్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ సలహాదారుడు దిట్టకవి వెంకటేశ్వరరావు ప్రేరణ తరగతులు నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు అంటే భయం లేకుండా ఉండాలన్నారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలన్నారు. పరీక్షల్లో ముందుగా బాగా తెలిసిన ప్రశ్నలకు జవాబులు రాయాలన్నారు. పరీక్షల సమయంలో వేళకు నిద్ర పోవాలన్నారు. సాత్విక ఆహారాన్ని భుజించాలన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ హసీం బేగ్ మాట్లాడుతూ, కాలేఖాన్ పేటలో 560 మార్కులు సాధించిన మైనారిటీ విద్యార్థిని ఒకరికి ఇంటర్ లో ఫీజు తానే చెల్లిస్తానని వాగ్దానం చేశారు. జిల్లా కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 175 మానవతా శాఖల్లో 60 వేలమంది పదవ తరగతి విద్యార్థులకు విజయీభవ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయుడు నారాయణ రావు, మాజీ కౌన్సిలర్ బొడ్డు శ్రీను, యోగ మాస్టర్ బత్తిన నాగ సుభాషిణి పాల్గొన్నారు ఈ సందర్భంగా దిట్టకవి వెంకటేశ్వరరావు నాగ సుభాషిణిని ఘనంగా సత్కరించారు.

## డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానంతో విత్తనాలు విత్తడం ఎంతో సులువు




### జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

డ్రోన్ ల సాంకేతిక పరిజ్ఞానంతో పొలాల్లో విత్తనాలు విత్తడం ఎంతో సులువు, ప్రయోజనకరం అని, ఆ దిశగా రైతులు అవకాశాలను అందిపుచ్చుకొని లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి కోరారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయం, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ మండల వ్యవసాయ అధికారులు, రైతు సాధికార సంస్థ సిబ్బంది, రైతులకు డ్రోన్ల వినియోగంపై నిర్వహించిన కార్యశాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రుతుపవన వర్షాలకు ముందు (ప్రీ మాన్‌సూన్ డ్రై సీడింగ్ – పీఎండీఎస్) పొడి నేలలో 30 నుంచి 32 రకాల మిశ్రమ విత్తనాలను పొలంలో చల్లేందుకు డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపకరిస్తుందని, దీనివల్ల సమయం ఆదాతో పాటు కూలీల కొరతను అధిగమించవచ్చన్నారు. జిల్లాలో ఇప్పటికే గన్నవరం మండలం, వీరప్పనేని గూడెంలో ప్రయోగాత్మకంగా చేపట్టామని వివరిస్తూ దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పొలంలో మొలిచిన మొక్కలను కొంత కాలానికి భూమిలో కలియ దున్నడం ద్వారా నేల సారవంతంగా మారి, ఎరువుల వినియోగం తగ్గుతుందన్నారు. రైతు సేవ కేంద్రాల వారీగా ఆసక్తిగల రైతులను గుర్తించి విస్తీర్ణం ఆధారంగా అవసరమైన విత్తన నిల్వలను ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా రీజినల్ అగ్రికల్చర్ రిసర్చ్ స్టేషన్ వ్యవసాయ శాస్త్రవేత్త సాంబయ్య డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు ఎన్ పద్మావతి, జె జ్యోతి, ప్రకృతి వ్యవసాయం డిపిఎం పార్థసారథి, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డి సుధారాణి, ఏడి మణిధర్, మండల వ్యవసాయ అధికారులు, రైతు సాధికార సంస్థ సిబ్బంది, రైతులు, డ్రోన్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

మచిలీపట్నంలో మరో ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూలు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గన్నవరం విమానాశ్రయంలోనీ సమావేశ మందిరంలో క్రీడల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా కొత్తగా మచిలీపట్నం నగరంలోని గో సంఘం టిడ్ కో గృహాల సమీపంలో నూతనం గా 17 కోట్ల రూపాయల వ్యయంతో బహుళ ప్రయోజనాల ఇండోర్ స్టేడియం, 9:30 కోట్ల రూపాయల వ్యయంతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి స్థలం కేటాయించామన్నారు. , వాటిని నిర్మించేందుకు అవసరమైన తాజా ప్రతిపాదనలతో కూడిన ప్రాజెక్టు నివేదిక రూపొందించి వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర శాప్ ఏడి వేణు , క్రీడల అధికారి సురేంద్రబాబు, కన్సల్టెంట్ మోహన్, ఆర్ అండ్ బి డి ఈఈ సంగీత, ఏపీఎంఐడిసి డి ఈ ప్రవీణ్, టెక్నికల్ అసిస్టెంట్ చల్లా రాము తదితర అధికారులు పాల్గొన్నారు.




## స్వచ్ఛ సర్వేక్షన్-స్వచ్ఛోత్సవ్ 2026

### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు ఆధ్వర్యంలో, నగరాన్ని శుభ్రంగా , ఆరోగ్యకరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో స్వచ్ఛ సర్వేక్షన్ 'స్వచ్ఛోత్సవ్ 2026' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక పాండురంగ మున్సిపల్ హై స్కూల్ నందు చెత్త విభజన పరిశుభ్రతపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను గుర్తు చేశారు. కేవలం పరిసరాల పరిశుభ్రత మాత్రమే కాకుండా, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంత ముఖ్యమో వివరించడం జరిగినది. ముఖ్యంగా చేతులు కడుక్కోవడం, ఆరోగ్యకరమైన అలవాట్లను దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు కీలక మెలకువలు నేర్పించారు.

మచిలీపట్నం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ గోపాల్ రావు , స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు శివ ప్రసాద్ , మహేష్ , హెల్త్ అసిస్టెంట్లు, శానిటేషన్ & ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ టీమ్ సభ్యులు శ్రీకాంత్ నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొని చెత్త నిర్వహణపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. తడి, పొడి, హానికరమైన వ్యర్థాలు ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్) చెత్తను ఇంటి వద్దే వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వారు వివరించారు. ఏ రకమైన వ్యర్థాలను ఏ రంగు డబ్బాలో వేయాలో విద్యార్థులకు ప్రాక్టికల్‌గా చూపించి అవగాహన కల్పించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం నిషేధంపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. తదనంతరం విద్యార్థులకు స్వచ్ఛత పోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుకరించారు.

## గుండెపోటుతో టీడీపీ సీనియర్ నేత మృతి

### ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

ప్రజాభూమి ఇబ్రహీంపట్నం

కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎండ్లూరి సుబ్బానాయుడు గారు గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం కొండపల్లికి విచ్చేసి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన భౌతికకాయంపై టీడీపీ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కొండపల్లి గ్రామ శాఖ పార్టీ మాజీ అధ్యక్షునిగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడంలో సుబ్బానాయుడు ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన మధ్య భౌతికంగా లేకపోవడం చాలా బాధాకరమన్నారు. సుబ్బానాయుడు గారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

## పార్టీ సభ్యత్వాల నమోదుతో జనసైనికులు లో హుషార్



ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

పార్టీ అధిష్టానం పిలుపుతోను కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే టి.వి. రామారావు ఆదేశాలతో జనసేన పార్టీ సభ్యత్వాలు నమోదుకు శ్రీకారం చుట్టారు. ఈ సభ్యత్వాలు నమోదు తో జనసేన పార్టీని బలోపేతం చేయాలని పిలువు నిచ్చారు. ఈ మేరకు తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు కొలుకుల పెద్దబ్బులు గృహం వద్ద జరిగిన తాళ్లపూడి మండల జనసైనికుల సమావేశం లో ఉద్యమి సభ్యత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండలం లోని పలు గ్రామాల నుండి గ్రామ కమిటీ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు అభిమానులు పాల్గొన్నారు. అన్ని గ్రామాల నుండి అందరు సమిష్టిగా కృషి చేసి మండలం తరపున అధికంగా సభ్యత్వలు చేయాలని పిలుపు నిచ్చారు. కొలుకుల పెద్ద బ్బులు, ఆటపాకాల శేఖర్, సిద్దా రామకృష్ణ, కల్లూరి సుబ్రహ్మణ్యం, రాగు వీర్రాజు, తైలం పోసరావు, ఏసులంక తాతరావు, విత్తం నాని, చెవ్వూరి రాము, కాకర్ల సురేష్, సంగిడి రాము, పూలపల్లి బాలకృష్ణ, గోలి కుమార స్వామి, గెడ్డం భాస్కర్ రావు, సిద్ధంశెట్టి స్వామి, సాయిన సుబ్బారావు, యండపల్లి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ



ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం 2.30 సమయంలో జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ఎంపీ దాదాపు 45 నిమిషాలు అన్ని విభాగాలను కలియ తిరిగి పలువురు రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సరైన వైద్యం అందకపోయినా, ఆసుపత్రిలో ఏదైనా ఇబ్బందులు ఎదురైనా తనకు నేరుగా కాల్ చేసి చెప్పాలని రోగులకు, వారి సహాయకులకు ఎంపీ సూచించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబీ కమల ఐసీయూ, డయాలసిస్, అత్యవసర విభాగాలలో అందుతున్న సేవలను ఎంపీకి వివరించారు.

## కోనసీమ తెలుగు మహాసభలకు ప్రముఖులు రాక



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

ఫిబ్రవరి 27 28, మార్చి ఒకటో తేదీ శని ఆదివారాలలో రెండు రోజుల పాటు 3 వ ప్రపంచ తెలుగు మహాస భలు స్థానిక కిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్ర వారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రోటోకాల్ ఏర్పాట్లపై సమీక్షించి మాట్లాడుతూ ముగ్గురు గవర్నర్లు రాష్ట్ర మంత్రులు శాసనసభ స్పీకర్లు ,తెలంగాణ న్యాయ మూర్తులు ఈ రెండు రోజులు మహా సభల్లో పాల్గొంటార న్నారు. ఇప్పటికే తెలుగు భాషా యజ్ఞానికి కిమ్స్ ప్రాంగణం రూపుదిద్దు కొందన్నారు. మాతృభాష మధురిమలను చాటిచెప్పేందుకు తెలుగు జాతి గర్వించ దగ్గ రీతిలో 3 వ ప్రపంచ తెలుగు మహాసభలు కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైందన్నారు, గోదావరి యూనివర్సిటీ చాన్స్ లర్, కిమ్స్, విద్యా సంస్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) ఈ భారీ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. గతంలో గుంటూరు. వేదికగా జరిగిన ప్రపంచ తెలుగు మహా సభలు తెలుగు భాషా పరిరక్షణలో కొత్త చరిత్రను లిఖించాయన్నారు. ఆ సభల్లో తెలుగు భాషకు హోదా సాధన కోసం జరిగిన పోరాటం, విదేశీ ప్రతినిధులభాగస్వామ్యం తెలుగు జాతికి కొత్త ఉత్తేజాన్ని ఇచ్చాయన్నారు. పద్మశ్రీ ఎన్టీఆర్ ప్రాంగణశీతో పాటుగా ఈ మహాసభల కోసం కిమ్స్ ప్రాంగణంలో 16 ప్రత్యేక వేదిక లకు సిద్ధం చేశారన్నారు. ఈనెల 28 వ తేదీ మొదటి రోజు ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు, భార్య జయశ్రీ, కింజరపు రామ్మోహన్ నాయుడు, శాసనసభ స్పీకర్ చింత కాయల అయ్యన్న పాత్రుడు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు హాజరవుతారని రెండవ రోజు ఏపీ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవి వర్మ, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, సుప్రీంకోర్టు మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణతో పాటు తెలంగాణ నుండి జస్టిస్ గౌస్ మొహిద్దిన్ జస్టిస్ సుదాల చలపతి రావు జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి, జస్టిస్ గాది ప్రవీణ్ కుమార్ వంటి సుమారు 20 మంది హైకోర్టు న్యాయ మూర్తులు హాజరవుతారన్నారు. హెలిప్యాడ్ పంచాయ తీరాజ్ రహదారులు భవనాల శాఖ గ్రీన్ రూమ్ బారికేడింగు హెలిప్యాడ్ చదును ఏర్పాట్లు పటిష్టంగావించాలన్నారు. ఈ భాషా య జ్ఞాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్ తెలుగు భాషా అభిమానులకు సూచించాయి.ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీన, కిమ్స్ ఏవో మోహన్ రాజు, డి.ఎస్.పి ప్రసాద్, డి ఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర, రహదారులు భవనాల శాఖ పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు, బి రాము, పులి రామకృష్ణారెడ్డి, డీఎస్ఓ ఏ ఉదయ భాస్కర్ జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు,

## చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభం

- జిల్లాలో రోడ్లు, స్మశాన వాటికలకు నిధులు
- మద్ది ఆంజనేయస్వామి క్షేత్రాన్ని దర్శించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

చింతలపూడి లెఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని ఆ పనులు దిగ్విజయంగా సాగాలని మద్ది ఆంజనేయ స్వామిని ప్రార్థించినట్లు ఎంపీ వెల్లడించారు. ఎన్జీటీ కేసులు సహా అన్ని అవరోధాలను అధిగమించి ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకు వెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా కృషి చేస్తున్నారని, దీనిపై ఇటీవలే ముఖ్యమంత్రి ప్రకటన కూడా చేశారని ఎంపీ గుర్తు చేశారు. నూజివీడు, చింతలపూడి నియోజకవర్గానికి ఎంతో ఉపయోగకరమైన ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అదేవిధంగా చింతలపూడి - ఏలూరు రోడ్డు పనులు కూడా దాదాపు పూర్తికావచ్చాయని, మిగిలి ఉన్న నాలుగు కిలోమీటర్ల పనులు కూడా కొద్ది రోజుల్లో పూర్తి అవుతాయని ఎంపీ చెప్పారు. కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తున్నామని, దీనిపై ఎంపవర్మెంట్ కమిటీ (సీసీ) తో కూడా తాను మాట్లాడినట్టు ఎంపీ చెప్పారు. ఏలూరు జిల్లాలో రోడ్లు, స్మశాన వాటికల పనులకు నిధులు మంజూరు చేశామని, కొన్నిచోట్ల కల్వర్టులు, రోడ్డు బ్రిడ్జిలు పనులు కూడా చేయాల్సిందని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. కోకో హబ్ ఏర్పాటు చేయటం ద్వారా కోకో రైతుల సమస్యలు కూడా తీరిపోతాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. తన దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానన్నారు. అంతకుముందు 12 గంటల సమయంలో జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెంలో వెలసిన మద్ది ఆంజనేయస్వామి క్షేత్రానికి వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఆలయ ఏసి చందన, అర్చకులు ఆలయ మర్యాదల ప్రకారం పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయ స్వామికి ఎంపీ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పండితులు ఎంపీకి వేద ఆశీర్వాదం అందించి, స్వామి వారి శేష వస్త్రాలు, జ్ఞాపిక, ప్రసాదాలను అందజేశారు. కామవరపుకోట మండలం లోని కె.ఎస్.రావువరులు ఇటీవల వివాహం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈయన వెంట టెలిఫోన్ డైరెక్టర్ పొన్నుబోయిన సురేష్, కోట టిడిపి నాయకులు ఎంపీ పర్యటనలో జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శేషు, పార్టీ నాయకులు కోనేటి చంటి, కుక్కల మాధవరావు ఇతర నేతలు పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ అమలు చేయలేకే కూటం ప్రభుత్వ లడ్డు నాటకం



ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట

కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన దగ్గర నుండి సూపర్ సిక్స్ హామీలేమి నెరవేర్చకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, డైవర్సన్ పాలిటిక్స్ చేస్తూ టీటీడీ లడ్డు కల్తీ జరిగిందంటూ చేస్తున్న విష ప్రచారాలను కండించిన చింతలపూడి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు. విష ప్రచారం పక్కనపెట్టి పాలనపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ప్రజలెక్కడ హామీలు గురించి అడుగుతారేమోనని చంద్రబాబు భయంతో ఇలాంటి మోసపూరిత ఆలోచనలు కలిగి డైవర్సన్ పాలిటిక్స్లను మరియు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగడుతూ, ప్రజలకు అర్థం అయ్యేలా మీడియా సమూకంగా వివరిస్తూ, ఇప్పటికైనా ప్రజా పరిపాలనపై దృష్టి పెట్టి ప్రజలకు మంచి చేయాలని, ఎన్నికల్లో చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని హితవు పలికారు. రానున్న ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెబుతారని విజయ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి వివిధ క్యాడర్లోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మురళి



ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట

ఇటీవల విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన కామవరపుకోట గ్రామపంచాయతీ నాయకుల పేటకు చెందిన బింగి రామకృష్ణ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ ఘంటా మాధవరావు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలశీ ఈదర గ్రామంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 28 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.14 లక్షల విలువైన చెక్కులను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బాంధవంగా నిలుస్తోందన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేశారు

**సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య**



ప్రజాభూమి - కుకునూరు

పోలవరం ప్రాజెక్టులో ఉన్న గిరిజన గ్రామాల్లో అభివృద్ధిని అటు పాలకులు ఇటు అధికారులు గాలికి వదిలేసారని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ధ్వజమెత్తారు. మండలంలోని గుండుగూడెంలో పి వెంకట్ అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. తొలత పార్టీ జెండాను కృష్ణ చైతన్య ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ముంపు సాకుతో గిరిజన గ్రామాల ప్రజల సమస్యలను ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు .గ్రామాల అభివృద్ధి జరగకుండా అడ్డుకట్ట వేశారని అన్నారు. సమస్యలతో గిరిజన గ్రామాల్లో గిరిజనులు నాన్న అవస్థలు పడుతున్నారని వ్యక్తం చేశారు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. వేసవి రాకముందే గ్రామాల్లో త్రాగునీరు సమస్య నెలకొందని సమీప చెరువులో బావులు వాగుల్లో ఏర్పాటు చేసిన చెలమల ద్వారా వచ్చే నీళ్లతోనే గిరిజనుల అవసరాలు తీర్చుకుంటున్నారని పేర్కొన్నారు దీంతో గిరిజనుల అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని వాపోయారు. గిరిజనులకు రహదారులు విద్య వైద్యం అందించడంలో ప్రభుత్వాలకు ఏమాత్రం పట్టింపు లేదని విమర్శించారు. ప్రధానంగా గుండుగూడెంలో సాగునీటి సరఫరా చేసే ట్యాంకులకు విద్యుత్ సరఫరా లైన్లో లేకపోవడంతో అక్కడ గిరిజనులు పడుతున్న బాధలు వర్ణనాతీతం అని అన్నారు. గిరిజన గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేరుకపోయిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని కోరారు. లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతానని కృష్ణ చైతన్య హెచ్చరించారు .ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ కారం ధారయ, కుకునూరు మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య, ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా .శ్యామల సహాయ కార్యదర్శి కూరాకుల బాబురావు ,పాపారావు, ఎస్ నాగేష్ ,ఎస్ దేవయ్య ,ఎం నవీన్ ,రమేష్ లక్ష్మయ్య, రాంబాబు, ఎర్రయ్య ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ టీ పొడి షాపులపై ఆకస్మిక దాడులు



ప్రజాభూమి - ఏలూరు

నగరం లో నకిలీ టి పొడి షాపు పై విజిలెన్స్ అండ్ లీగల్ మెట్రాలజీ ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేస్తున్నారు,ఈ దాడులలో రకరకాల నకిలీ టి పొడు లున్నాయని అధికారులు టి పొడి ప్యాకింగ్ లన్ని పరిశీలించి తనిఖీలు చేస్తున్నారు.ఇక్కడ గ్రీన్ టీ,డార్జిలింగ్,నీలగిరి, అస్సాం,సూర్య టి పొడి,వంటి బ్రాశీడ్ లు ఉన్నట్టు అధికారులు గుర్తించారు,వీటిలో కొన్ని గుర్తించి అధికారులు సీజ్ చేశారు,తనికీలు ఇంకా కొనసాగుతున్నాయి.ఈ రక రకాల పేక్ టీ పొడి కంపినీల పేర్లు సృష్టించి లోకల్ గానే టి పొడులు తయారు చేసి జిల్లాలో హోటల్స్ తో బాటు పట్టణ గ్రామీణ ప్రాంతాలకు ప్యాకింగ్ లలోను ,లూజు గాను హోల్ సేల్ అండ్ రిటైల్ గా విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా మహావీర్ అనే షల్ కంపిని ని సృష్టించి అమాయక ప్రజల ప్రాణాలతో చేలాగాటమాడుతున్నారని ఏలూరు అసిస్టెంట్ ఫుడ్ కమీషనర్ కె వెంకట రత్నం మీడియాకు వివరించారు.ఇటువంటి నకిలీ టి పొడుల తయారీ లో సింథటిక్ కలర్స్ కలపడం ద్వారా ఈ టి పొడి వాడిన ప్రజలు ఎక్కువ శాతం క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని ఫుడ్ అసిస్టెంట్ కమీషనర్ కె వెంకట రత్నం తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ సి ఐ డి గంగాభవాని,లీగల్ మెట్రాలజీ సిబ్బందిపాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వం ప్రతి వ్యక్తికి గుర్తింపు భద్రతకు భరోసా : పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

జనసేన పార్టీ సభ్యత్వం ప్రతి వ్యక్తికి గుర్తింపుతో పాటు భద్రతను కూడా కల్పిస్తుందని, కొత్త తరం నాయకులను తీర్చిదిద్దే సంకల్పంతో పార్టీ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేవలం 100 మంది సభ్యులతో ప్రారంభమైన జనసేన పార్టీ గత ఎన్నికల నాటికి ఆరు లక్షల సభ్యత్వాన్ని సాధించిందని, ఎన్నికల అనంతరం 12.5 లక్షల సభ్యులతో శక్తివంతమైన రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు. ఈ ఏడాది మరింత ఉత్సాహంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈసారి సభ్యత్వ రుసుమును రూ.100 తగ్గించి రూ.400గా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ప్రజలకు విశేష సేవలందిస్తున్న పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున ప్రజలు జనసేన సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. అలాగే జనసేన సభ్యులకు భద్రత కల్పించాలనే లక్ష్యంతో పార్టీ ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ పథకం ద్వారా వందలాది జనసైనికుల కుటుంబాలకు భరోసా కల్పించామని చెప్పారు. సభ్యత్వం ద్వారా వ్యక్తిగత గుర్తింపు, సామాజిక గౌరవం, అవసరమైన సమయంలో భద్రత లభిస్తుందని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలను కూడా ఎమ్మెల్యే ప్రకటించారు. నియోజకవర్గంలో 500 సభ్యత్వాలు నమోదు చేసిన వారికి రూ.50,000 మరియు 1000 సభ్యత్వాలు నమోదు చేసిన వారికి రూ.1,00,000 నగదు ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, తోట రవి, మెట్ట బుచ్చిరాజు, అడప నాగరాజు, గుణపర్తి చిన్ని, మునిశెట్టి యుగంధర్, ఆదినారాయణ, మంత్రి గోపాలకృష్ణ, చల్లా కోటి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ రాధాకృష్ణతో పాటు ఏడు మండలాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాభూమి



శనివారం 28, ఫిబ్రవరి 2026

## నేషనల్ సైన్స్ డేకు కె ఆర్ ఆర్ బ్రైట్ మైండ్స్ స్కూల్ సర్వం సిద్ధం

-డైరెక్టర్ కొర్రపాటి సుధాకర్





ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

ప్రపంచ సైన్స్ రోజు సందర్భంగా తడికలపూడి లోని కె ఆర్ ఆర్ మైండ్ స్కూల్ నందు సర్వ సిద్ధం చేసినట్లు డైరెక్టర్ సుధాకర్, ప్రిన్సిపాల్ మూర్తి చెప్పారు. ప్రపంచంలోని నలుమూలలా గల వివిధ కరెన్సీలతో పాటు 1818 సంవత్సరంలోని తానీషా భద్రాచల రాముడికి చేయించిన పంచలోహ నాణెములు కూడా భద్రపరిచినట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ పోస్టల్ స్టాంపులు, వివిధ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి 500 నుండి వెయ్యి మంది వరకు పరిశీలన చేయడానికి ఏర్పాటు చేశామని చెప్పారు. సైన్స్ ఎగ్జిబిషన్కు జిల్లా నలుమూల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ఈ విధమైన సైన్స్ ఎగ్జిబిషన్ వల్ల విద్యార్థిని విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కుదురుద్దని చెప్పారు. కామవరపుకోట మండలంలోని వివిధ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

2027 పుష్కరాల అభివృద్ధి పనులకు, నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరిన ఎమ్మెల్యే.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సీఎం పేషీలో శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కల్సుకున్నారు. 2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని దేవాదాయశాఖ నుంచి దేవాలయాల అభివృద్ధికి, పుష్కరఘాట్ల అభివృద్ధికి, ఆర్అండ్ బి శాఖ నుంచి రహదారుల అభివృద్ధికి, పంచాయతీరాజ్ శాఖ నుంచి గ్రామీణ రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. జలవనరులశాఖ నుంచి పుష్కర ఘాట్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని విన్నవించారు. అలాగే కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని కోరారు. సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే బండారు తెలిపారు.

## శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోనసీమ తిరుమల వాడపల్లి దేవస్థానంలో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. శ్రీ విశ్వావాసు నామ సంవత్సరం పాల్గుణ శుద్ధ ఏకాదశి సందర్భంగా పాంచాహ్నిక దీక్షతో మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో శ్రీ విఘ్నేశ్వర పూజ, పుణ్య వాచనం, పంచగవ్య ఆరాధన కార్యక్రమాలతో పాటు అస్త్ర అగ్నిముఖం, ఆవరణ, మూర్తి, మూల యంత్ర హోమములు వైదిక పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం అంతా భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం ధ్వజారోహణం, బలిహరణం కార్యక్రమాలు నిర్వహించిన తరువాత స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరి పారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్ర సాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సు లు పొందారు. ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యుల పర్యవేక్షణలో మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో సజావుగా కొనసాగాయి.

## జాతీయ సైన్స్ దినోత్సవం..



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు భారతదేశం గర్వించదగ్గ గొప్ప భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ ఈయన 1928 ఫిబ్రవరి 28వ తేదీన రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా భారత ప్రభుత్వం 1986 సంవత్సరం నుండి ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహిస్తుందని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ విద్యార్థులకు తెలిపారు. విజ్ఞాన శాస్త్రం అనేది నేటి ఆధునిక సమాజానికి వెన్నుముక వంటిది. విజ్ఞాన శాస్త్రం లేని మనిషి జీవితం చాలా భయంకరంగా ఉంటుందని. మానవుని జీవితంలో ఒక గొప్పదైన పాత్రను పోషించేది విజ్ఞాన శాస్త్రవేనని. విద్యార్థులు ప్రతి విషయాన్ని పరిశీలించటం. ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలి. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులన్ని పరిశీలించి వారికి బహుమతులు ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు. టి.మధుసూదన్ రెడ్డి. రోజా. కోటిపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి అధికారుల మెడపై పన్నుల వసూళ్ల కత్తి

- డెడ్లైన్ ఫిబ్రవరి 28, టార్గెట్ కాకపోతే చర్యలు
- ఉన్నతాధికారులు హెచ్చరిక
- మార్చి దాకా ససేమిరా అంటున్న ప్రజలు
- గగ్గోలు పెడుతున్న పంచాయతీ అభివృద్ధి అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పంచాయతీ అభివృద్ధి అధికారుల మెడ పై ఉన్నతాధికారులు ఇళ్ల పన్నుల వసూలు కత్తి పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 13, 326 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీ అభివృద్ధి అధికారులు (గతంలో గ్రామ కార్యదర్శిలు) దాదాపు నియమించారు. వీరందరికీ ఇప్పుడు ఇళ్ల పన్నుల వసూలు భయం పట్టుకుంది. ఇళ్ల పన్ను లను ఫిబ్రవరి 28వ తేదీలోగా నూటికి నూరు శాతం వసూలు చేయకపోతే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు వీడియో, ఆడియో కాన్ఫరెన్స్లో హెచ్చరించడంతో రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ అభివృద్ధి అధికారులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఒకవైపు పిజిఆర్ఎస్ సమస్యలు, కోర్టు సమస్యలతో పాటు నిత్యం గ్రామంలోని విద్యుత్తు, మంచినీరు, పారిశుధ్యం వంటి సమస్యలతోను, సరిహద్దు తగాదాలు వంటి సమస్యలతో సతమతమవుతున్న గ్రామ అభివృద్ధి అధికారులకు ఇల్ల పన్ను ల వసూళ్లు బాధ్యతలు గోరుచుట్టుపై రోకటి పోటు చందంగా మారింది. ప్రతి రోజు పన్నుల వసూలు టార్గెట్లకు ఎంత వరకు లక్ష్యాలు చేరుకున్నారు, ఫిబ్రవరి నెలలోపు అనుకున్న లక్ష్యాలు పూర్తి చేయకపోతే చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారి నుంచి హెచ్చరికలు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో గ్రామ అభివృద్ధి అధికారులు తీవ్ర వత్తిడి కి గురవుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సమ




స్యల వల్ల ఎంతో మంది గ్రామ అభివృద్ధి అధికారులు ఒత్తిడి తట్టుకోలేక గుండె జబ్బులు బారిన పడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో మొగల్తూరు గ్రామ కార్యదర్శి, ముచ్చర్ల నాగేశ్వరరావు చిన్న కూడా ఇదే విధంగా ఒత్తిడి తట్టుకోలేక చనిపోయారని కొందరు వ్యాఖ్యానించడం గ్రామ కార్యదర్శులపై ఉన్న ఒత్తిడిని అర్థం చేసుకోవచ్చు అని అంటున్నారు. చిన్న పంచాయతీ పన్నుల వసూళ్ల లక్ష్యాలతో పెద్దమేజర్ పంచాయతీలో పన్నులు వసూళ్ల లక్ష్యాలతో పోల్చడం సరికాదని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నట్లు తెలుస్తోంది.

### మార్చి దాకా చెల్లించబోమని ససేమిరా అంటున్న ప్రజలు

పన్నుల చెల్లింపులు ఆర్థిక సంవత్సరం మార్చి 31వరకు గడువు ఉండడంతో ప్రజలు అప్పటి వరకు చెల్లించబోమని కొందరు తెగేసి చెప్తున్నారు. దీంతో ప్రజలు అధికారుల మధ్య ఏమి చెప్పాలో తెలియక గ్రామ అభివృద్ధి అధికారులు తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది. పంచాయతీ అభివృద్ధి అధికారులపై వస్తున్న ఒత్తిడిని దృష్టిలో పెట్టుకుని మరింతమంది అనారోగ్యం గురవకుండా, మరణించే పరిస్థితి రాకుండా చూడాలని పలు వురు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. కావున గతంలో మాదిరిగా ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీనే కొలమానంగా తీసుకుని పంచాయతీ అభివృద్ధి అధికారులకు వెసులుబాట్లు కల్పించాలని కోరుతున్నట్లు తెలుస్తోంది.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మంజూరు చేయండి

### ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు దృష్టికి మండల వైద్య సమస్యలు

ప్రజా భూమి ప్రతినిధి-కుకునూరు



మండలంలో మెరుగైన వైద్యం కోసం కుక్కునూరు వేలేరుపాడు మండలాలు కు కలిపి కుక్కునూరు కేంద్రంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని శుక్రవారం నాడు జనసేన మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు .ఈ సందర్భంగా గోపాలకృష్ణ ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు తో మాట్లాడుతూ మండలంలో కనీస వైద్య పరీక్షలు లేవని రోగులకు మౌలిక సదుపాయాలు కూడా లేవని అలానే వైద్యులు కానీ ఇతర వైద్య సిబ్బంది కానీ ఎవరూ లేరని ఏదైనా అత్యవసరమైతే తెలంగాణ ప్రాంతమైన భద్రాచలానికి సుమారు 50 కిలోమీటర్ల మేర వెళాల్సిన పరిస్థితి ఏర్పడిందని ,అలానే ఇటు జంగారెడ్డిగూడెం రావాలి అంటే 70 కిలోమీటర్లు ఉందని దీంతో రోగాల అవస్థలు పడుతున్నారని మాకు రవాణా సౌకర్యం కూడా అంతంత మాత్రమే అని అందుకు అనుగుణంగా మాకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే చిర్రీ బాలరాజును కోరారు. దానికి అనుగుణంగా ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు స్పందిస్తూ మీ సమస్యల పట్ల నాకు అవగాహన ఉందని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తో మాట్లాడి కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ ,నాయకులు చల్లా కోటేశ్వరరావు, వార్డు మెంబర్ గాడిద వెంకటేశ్వర్లు ఎస్టీ సెల్ తురసం నరసింహారావు పాల్గొన్నారు.

## ఆటోలకు ప్రత్యేక పార్కింగ్ స్థలం వెంటనే ఏర్పాటు చేయాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్వీఎస్ నారాయణ




ప్రజా భూమి ప్రతినిధి-కుక్కునూరు

ఆటో కార్మికుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రవాణా రంగానికి ప్రత్యేక వెల్ఫర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్వీఎస్ నారాయణ అన్నారు. గురువారం నాడు స్థానిక సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో పోచారపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్ వి ఎస్ నారాయణ పాల్గొని మాట్లాడుతూ కుక్కునూరు ప్రధాన కేంద్రంలో ఆటో కార్మికులకు సరైన పార్కింగ్ స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నారని తెలిపారు ఆటోలను ఎక్కడైనా షాపుల ముందు నిలిపితే వ్యాపారులు అవమానకరంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఆటో కార్మికులు ప్రమాదాల సమయంలో భీమా రక్షణ లేకుండా వృద్ధప్యంలో పెన్షన్ లేకుండా అనారోగ్య సమయంలో వైద్య సహాయం లేకుండా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కుటుంబ భద్రత పిల్లల విద్య జీవన భరోసా వంటి అంశాల్లో ప్రభుత్వ రక్షణ లేకపోవడం ఆటో కార్మికుల జీవన అస్థిరత్వాన్ని దెబ్బతీస్తుందన్నారు. కుక్కునూరు ప్రాంతంలో వ్యాపార వ్యవస్థ మొత్తం రవాణా పైనే ఆధారపడి ఉన్నప్పటికీ ఆటో కార్మికులను చులకనగా చూడటం అన్యాయమన్నారు .మార్చి రెండవ తేదీలోపు ఈ సమస్యలను పరిష్కరించకపోతే అదే రోజు తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆటో యూనియన్ నాయకులు పోచారం వెంకటేశ్వర్లు, డి కృష్ణ ,రాంప్రసాద్, శ్రీను ,రమేష్, వీరబాబు ,సాగర్ తదితరులు పాల్గొన్నారు

## రూ. 9.31 కోట్ల పనులకు మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం

### లోటు బడ్జెట్లోనూ అభివృద్ధికి వేగం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం కొత్త ఈదర గ్రామంలో రూ.9.31 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం శ్రీకారం చుట్టారు. మల్లిబోయినపల్లికొత్త ఈదర బీటి రహదారి ప్రారంభోత్సవంతో పాటు సీసీ, బీటి రహదారులు, రావిచెర్లకొత్త ఈదర ఆర్ అండ్ బి రహదారి పనులు, ఆయుష్మాన్ హెల్త్ వెల్నెస్ సెంటర్ నిర్మాణాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. గ్రామాలకు పట్టణాలకు సమానంగా మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర, ఇన్పుట్ సబ్సిడీ పెంపు, బకాయిల చెల్లింపుల ద్వారా వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం అందుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఉద్యమ్ రిజిస్ట్రేషన్పై విస్తృత చైతన్య సదస్సులు

### ఎన్టీఆర్ జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ



జిల్లా పరిశ్రమల కేంద్రం (డీఐసీ) ఆధ్వర్యంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వారి మార్గనిర్దేశనంతో ఉద్యమ్ రిజిస్ట్రేషన్పై విస్తృతంగా అవగాహన సదస్సులు జరుగుతున్నాయని ఎన్టీఆర్ జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు తెలిపారు. శుక్రవారం సూరంపల్లిలోని సీఐపీఈటీలో జరిగిన అవగాహన కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి మధు మాట్లాడుతూ శుక్రవారం తిరువూరు, ఎ.కొండూరులో కూడా వర్క్షాప్లు నిర్వహించినట్లు వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని సాకారం చేసే దిశగా సమష్టి కృషి అవసరమన్నారు. ఎంఎస్ఎంఈల స్థాపన, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సొంతగా యూనిట్లు స్థాపించి పది మందికి ఉపాధి కల్పించగల స్థాయికి యువత ఎదగాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ పరిశ్రమలు స్థాపించాలని పరిశ్రమల అధికారి ఎం.మధు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ఏడీ ఎస్.బాలసుబ్రహ్మణ్యం, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్లు పి.మనీషా, ఆర్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో... కార్మిక వర్గ సేవలు కీలకం

- కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు
- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

సమాజ అభివృద్ధిలో కార్మిక వర్గ సేవలు అత్యంత కీలకమైనవని ప్రజారోగ్యంలో కీలక పాత్ర వహిస్తున్న కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు విమర్శించారు. శుక్రవారం పశ్చిమగోదావరి పాలకొల్లు పట్టణ పరిధిలోని రెల్లి పేటలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి పశ్చిమగోదావరి జిల్లా ప్రథమ మహాసభను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు నెక్కంటి సుబ్బారావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మున్సిపల్ కార్మికుల సేవలు అత్యంత కీలకంగా ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టు సైతం శాశ్వత పని ఉన్నచోట కార్మికులను ఉద్యోగ సిబ్బందిని ఒప్పంద కార్మికులుగా ఉంచకూడదని చెప్పిందని.. అయితే ప్రభుత్వాలు మాత్రం కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తుండడం దారుణమన్నారు. ఉద్యోగ సిబ్బందిని ఒప్పంద కార్మికులుగా ఉంచితే వారి శ్రమను అవమానించినట్లేనని. కోర్టు పేర్కొందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. సకాలంలో పిఆర్సి వేతనాలు పెంచుతామని, ఒప్పంద సిబ్బందిని రెగ్యులర్ చేస్తామని, పెండింగ్ బకాయిలు రెగ్యులర్ ఉద్యోగులకు చెల్లిస్తామని, మరణించిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు తిరిగి పనులు రూపకల్పన చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మరణించిన కార్మికుల స్థానంలో ఖాళీల భర్తీని 18 నెలలుగా చేయడం లేదని, అవుట్సోర్సింగ్ సిబ్బందికి సంక్షేమ పథకాలను ఎటువంటి కోత లేకుండా అందివ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి మనసు ఎందుకు రావడం లేదో అర్థం కావడం లేదని అన్నారు. అధికారంలోకి వచ్చాక మున్సిపల్ కార్మికులను విస్మరించిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ సఫాయి కర్మచారి కమిషన్ పారిశుద్ధ్య కార్మికులకు ఎటువంటి రుసుములు వసూలు చేయకుండా ఇల్లు ఇళ్ల స్థలాలు మున్సిపల్ కాలనీలో ఏర్పాటు చేసి ఇవ్వాలనే ఉత్తర్వులను జారీచేసినా ఫలితం లేకపోయిందన్నారు. 12 సంవత్సరాలగా ఏ ఒక్క మున్సిపల్ పారిశుధ్య కార్మికుడికి అడుగు జాగాలు కూడా ప్రభుత్వం కేటాయించలేదని విమర్శించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కె మల్లేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాడికొండ వాసు, జిల్లా నాయకులు ధనాల నాగేశ్వర రావు, తదితరులు సమస్యలపై మాట్లాడారు. ఉద్యమ కార్యాచరణతో సమస్యలపై సమిష్టిగా ఉద్యమించాలని అలుపెరుగని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆకుల అప్పారావు, ధనాల శ్రీను, ఆకుల వేంకట రమణ, గుమ్మడి శ్రీను అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 21 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా నెక్కంటి సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ గా మందుల ముత్తయ్య (నరసాపురం), మరొక వైస్ ప్రెసిడెంట్ గా గుమ్మిడి శ్రీనివాస్ (నరసాపురం), ప్రధాన కార్యదర్శిగా తాడికొండ శ్రీనివాస్ (తాడేపల్లిగూడెం), కార్యదర్శిగా ధనాల శ్రీను (పాలకొల్లు), కోశాధికారిగా నీలాపు శ్రీను (భీమవరం) తో పాటుగా మొత్తం కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

